తెలుగు మాసపత్రిక

# కమలవాణి
# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52

సంపుటి:26 సంచిక:5 మే 2025

## ● ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటా


ప్రధాని

నరేంద్రమోడీ హామీ



## వైభవంగా రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం




LOK SABHA
BULLETIN-PART II
Committee Branch
Members of Committee on the Empowerment of Women
Lok Sabha
Dr. D. Purandeswari
- Chairperson
పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ చైర్‌పర్సన్‌గా
నియమితులైన బిజెపి రాజమండ్రి ఎంపీ,
బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారికి
బిజెపి ఆంధ్రప్రదేశ్ హార్దిక శుభాకాంక్షలు
తెలియజేస్తోంది
apbjp.org
I BJP4Andhra

తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 26 సంచిక : 5 మే 2025

## లోపలి పేజీల్లో


- అమరావతి ఒక అధునాతన శక్తి 4
- మూడేళ్లలో రాజధానిని పూర్తిచేస్తాం 7
- అమరావతి అవకాశాల రాజధాని 8
- తరలివచ్చిన అశేష ప్రజానీకం 11
- దక్షిణంలోనూ అధికారంలోకి వస్తాం 14
- బీజేపీ శ్రేణులు భాగస్వాములవ్వాలి 15
- ఉగ్రవాదులకు ధీటైన సమాధానం 16
- అంబేద్కర్ ఆలోచనలను ఆచరిస్తున్న ప్రధాని మోడీ 17
- పేద ముస్లింలకు మేలు చేసే వక్ఫ్ సవరణ చట్టం 18
- అంబేద్కర్ సిద్ధాంతాలు శిరోధార్యం 20
- రాజ్యసభ సభ్యులుగా పాకా సత్యనారాయణ 23
- పర్యాటకులపై పాక్ ప్రేరిత ఉగ్రవాదుల దాడి 24
- ఉగ్రవాదుల అంతు తేలుస్తాం 27
- ఆపరేషన్ సింధూర్ 29
- పేద ముస్లింల అభివృద్ధి కోసమే వక్ఫ్ చట్ట సవరణ 30
- జన్‌ధన్‌తో ఆర్థిక సమ్మిళితత్వం 32
- వక్ఫ్ ఆస్తుల భద్రతకే చట్ట సవరణ బిల్లు 34
- బ్యాంకాక్‌లో బిమ్స్‌స్టెక్ సదస్సు 36
- మోడీ థాయ్‌లాండ్ పర్యటన 38
- ప్రధాని మోడీ శ్రీలంక పర్యటన 39
- అంబేద్కర్ ఆశయాలకు ప్రాధాన్యమిస్తున్న బిజెపి 40
- సమైక్య భావనలకు మూలం 44
- ఉగ్రవాదంపై పోరుకు ప్రజల నుంచి సంఘీభావం 46
- ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 48


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్ Kamalavani 2017@ gmail.com

Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUN-TUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor, Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

### యుద్ధాయ కృతనిశ్చయః

పెహల్గావ్ సంఘటన తర్వాత పాకిస్థాన్.. భారత్ పట్ల తీవ్రంగా భయపడు తోంది. భారత్ ఎప్పుడు ఏ రకంగా తమపై దాడిచేస్తుందోనని ఆందోళన చెందుతోంది. భారత్ తమపై దాడిచేస్తుందని తమకు తెలిసిందని, తాము యుద్ధం చేస్తామని, అణుబాంబులు వేస్తామని భారత్‌ను పదేపదే హెచ్చరి స్తోంది. సింధునదీ జలాలు ఆపడం, పాక్ నుంచి దిగుమతుల రద్దు, ఉగ్ర వాద దేశంగా పాకిస్థాన్‌ను ప్రపంచం ముందు భారత్ నిలబెట్టడంతో పాక్ అన్ని రకాలుగా ఇరుక్కుపోయింది. పైగా యుద్ధం గురించి ఆలోచనలతో కొందరు సైనికాధికారులు రాజీనామాలు చేస్తున్నట్లు కూడా ప్రచారం జరగడంతో భారత్ పట్ల పాకిస్థాన్ భయపడినట్లు కనిపిస్తుంది.

జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తరువాత, శాంతి భద్రతలు మెరుగుపడి, పర్యాటక రంగం అభివృద్ధిచెంది, స్థానికుల జీవన ప్రమాణాలు పెరగడం సహించలేని పాకిస్తాన్ ఉగ్రవాదులను పురికొల్పి ఈ ఘాతుకానికి పాల్పడి తన పతనానికి తానే పునాదులు వేసుకుంటోంది. భారతీయులంతా పెహల్గావ్ సంఘటనపై ప్రతీకార చర్యలు తీసుకోవాలని, పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరుతున్నా ప్రభుత్వం మాత్రం చాలా సంయమనం తో వ్యవహరిస్తోంది. యుద్ధం అంటూ వస్తే మనం రెండున్నర యుద్ధాలు చేయవలసి వస్తుందని గతంలో మాజీ ఫీల్డ్ మార్షల్ కీ.శే. బిపిన్ రావత్ చెప్పారు. మారిన పరిస్థితులలో అది మూడున్నర అయింది. ఒకటి పాకిస్తా నుతో, మరొకటి చైనాతో, మూడవది బంగ్లాదేశ్ తో, మిగతా సగం దేశం లో ఉన్న అంతర్గత శత్రువులతో (పాకిస్తాన్ అనుకూలురు, దేశ వ్యతిరేకు లు, అర్బన్ నక్సలైట్లు, వెన్నుపోటు దారులు).

యుద్ధం అంటూవస్తే గెలిచినవారు కూడా కొంత నష్టపోతారు. ఈవిషయాన్ని మనకు రష్యా – ఉక్రెయిన్ యుద్ధం గుర్తుచేస్తోంది. న్యూయా ర్క్ ఉగ్రదాడుల అనంతరం ప్రతీకార చర్యగా ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసు కుని, తరువాత తోక ముడిచిన అమెరికాను మనం గుర్తుచేసుకోవాలి. కడు పు రగిలిన భారతీయులు పాకిస్తానుతో యుద్ధం కోరుకుంటారు. అందునా అణు ఆయుధాలున్న పాకిస్తానుతో పిచ్చివాడిచేతిలో రాయిలాగ మరీ ప్రమా దం. ఆలాఅని చేతులు ముడుచుకొని కూర్చునే పరిస్థితికాదు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుం టుందనే నమ్మకం భారత ప్రజలకు ఉంది. ప్రపంచ దేశాలలో పాకిస్తాన్‌ను ఏకాకి చేయడంలో భారత్ సఫలీకృతమైంది. అంతర్జాతీయ వేదికగా పాక్‌ను ఏకాకి చేసేందుకు భారత్ చేపట్టిన చర్యలు ఫలిస్తున్నాయి. ఉగ్రవాదులకు ఫండింగ్ చేస్తున్నారంటూ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాక్‌ను 'గ్రే లిస్ట్' లోకి చేర్చేందుకు చర్యలు మొదలుపెట్టింది. దీంతో పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి కూడా ఆర్థిక ప్యాకేజీలను కోల్పోయే అవకాశముంది. త్వర లో సైనిక దాడులు కూడా జరగవచ్చు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్ తిరిగి స్వాధీనం చేసుకొనే రోజులు దగ్గరపడ్డాయి. ఇప్పటికే 1947లో శ్రీ జవహర్లాల్ నెహ్రూ, 1971 లో శ్రీమతి ఇందిరాగాంధీ (సిమ్లా ఒప్పందం) ద్వారా వచ్చిన సువర్ణావకా శాలను పాక్ చేజేతులా జార విడుచుకుంది. తన తెలివి తక్కువ తనంతో తూర్పుపాకిస్తాన్(బంగ్లాదేశ్) కోల్పోయింది. విభజనవాదులతో పోరాడలేక బలూచిస్తాన్, సింధ్, పఖ్తూనిస్తాన్‌లను వదులుకునే పరిస్థితుల్లో పాకిస్థాన్ ఉంది. ఇదంతా పాకిస్థాన్ స్వయంకృపారాధమే.

# అమరావతి ఒక అధునాతన శక్తి

## రూ.58 వేల కోట్లతో అమరావతిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ప్రధాని మోడీ వెల్లడి



ఆంధ్రప్రదేశ్ కేవలం ఒక నగరం కాదు. అధునాతన శక్తిగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ అభివర్ణించారు. దేశప్రగతిలో ఆంధ్రప్రదేశ్ ఒక చోదకశక్తిగా నిలవనుందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని, వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపి ఒక గ్రోత్ ఇంజిన్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చాక అభివృద్ధి, సంక్షేమ పథకాల జోరు పెరిగిందని, అందుకు అవసరమైన మేరకు కేంద్రం నుండి నిధులు ఇస్తున్నామని మోడీ చెప్పారు. ఏపి రాజధాని అమరావతిని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం పూర్తిసహాయ, సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోడీ మే 2న శంకుస్థాపన చేశారు. రాజధాని సహా రాష్ట్రంలో రూ.58 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా శ్రీమోడీ మాట్లాడుతూ "దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగాఉంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడిఉన్నా. ఒక స్వప్నం సాకరం కాబోతుంది. దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశాను. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులు" అని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి భుజం కలిని నడుస్తానని భరోసా ఇచ్చారు. ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు... ఆయన మాటల్లోనే!

### భవిష్యత్ నగరం...

ఆంధ్రప్రదేశ్ ప్రజలారా...అమరావతి ఇంద్రలోకపు రాజధాని. ఇప్పుడు... అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని. ఇది యాదృచ్ఛికం కాదు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి శుభ సంకేతం. అమరావతి పుణ్యభూమిపై నిలబడిన ఈ క్షణం నాకు






భవిష్యత్ నగరం కనిపిస్తోంది. ఒక కల నెరవేరుతున్న క్షణాలు కనిపిస్తున్నాయి. ఒక కొత్త అమరావతి, ఒక కొత్త ఆంధ్రప్రదేశ్ కనిపిస్తున్నాయి. ఒకవైపు బౌద్ధవారసత్వ శాంతి... మరోవైపు వికసిత్ భారత్‌ను నిర్మించుకునే శక్తి అమరావతిలో ఉన్నాయి. ఇప్పుడు దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇవి కేవలం కాంక్రీట్ నిర్మాణాలు కావు. ఏపీ ప్రజల ఆకాంక్షలు, వికసిత్ భారత్ ఆశలకు బలమైన పునాదులు. భగవాన్ వీరభద్రస్వామి, అమర లింగేశ్వరుడు, తిరుపతి బాలాజీ పాదాలకు ప్రణమిల్లుతూ... ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా.

## మనమే చేయాలి...

2015లో ప్రజా రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం అమరావతికి మద్దతు ఇచ్చింది. నాడు ఎన్టీఆర్ వికసిత ఆంధ్రప్రదేశ్ గురించి కలగన్నారు. ఇప్పుడు దానిని సాకారం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌ను, అమరావతిని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌లా మార్చాలి. చంద్రబాబు గారు, బ్రదర్ పవన్ కల్యాణ్ ఇది మనం చేయాలి. ఇది మనమే చేయాలి!

## మౌలికంతో వికాసం..

గత పదేళ్లలో భారత దేశంలో భౌతిక, సాంకేతిక, సామాజిక మౌలిక సదుపాయాలు ఎంతగానో పెరిగాయి. దాని ఫలాలు ఆంధ్రప్రదేశ్‌కూ లభిస్తున్నాయి. నేడు రాష్ట్రానికి వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి ప్రాజెక్టులు లభించాయి. జిల్లాల మధ్య, పొరుగు రాష్ట్రాలమధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించవచ్చు. ఉద్యోగులకు, కార్మికులకు రవాణా మెరుగుపడుతుంది. పర్యాటకం మెరుగవుతుంది. ఉదాహరణకు... రేణిగుంట – నాయుడుపేట హైవే పూర్తికావడంవల్ల తిరుపతికి ప్రయాణం సులువు అవుతుంది. బాలాజీ దర్శనం వేగంగా జరుగుతుంది. మౌలిక సదుపాయాల కల్పన పనులతో సిమెంటు, స్టీల్, రవాణా వంటి ఇతర రంగాలూ ఊపందుకుంటాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇప్పుడు చేపట్టిన ప్రాజెక్టుల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో వేలాదిమంది యువతకు ఉపాధి లభిస్తుంది.

## పది రెట్లు పెరిగిన 'రైల్వే నిధులు'

ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం రికార్డుస్థాయిలో నిధులు కేటాయించాం. 2009–14లో తెలంగాణతో కలిసిఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే ప్రాజెక్టులకు కేవలం రూ.900





కోట్లు ఇచ్చారు. ఇప్పుడు... నవ్యాంధ్రకు మాత్రమే రైల్వే బడ్జెట్ 9వేల కోట్లు దాటింది. అంటే... పది రెట్లు ఎక్కువ. కేంద్రం ఇచ్చిన నిధులతో ఏపీలో రైల్వే వందశాతం విద్యుదీకరణ జరిగిపోయింది. రాష్ట్రానికి 8 వందేభారత్ రైళ్లు వచ్చాయి. 'అమృత్ భారత్' రైలు కూడా వస్తుంది. రాష్ట్రంలో 750కి పైగా ఆర్వోబీలు, అండర్ పాస్‌లు నిర్మించాం. 70కిపైగా రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నాం.

## రైతులకు అండగా ఎన్డీయే

'వికసిత్ భారత్'కు పేదలు, రైతులు, యువకులు, మహిళలు... నాలుగు స్తంభాలని ఎర్రకోట పై నుంచి ఉద్ఘాటించాను. రైతులకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. పదేళ్లలో ఎరువుల కోసం రూ.12 లక్షల కోట్ల భారం భరించాం. పంటల బీమా కింద ఏపీ రైతులకే రూ.5500 కోట్లు పరిహారం చెల్లించాం. పీఎం కిసాన్ నిధి సమ్మాన్ ద్వారా రాష్ట్ర రైతుల ఖాతాల్లో 17,500 కోట్లు జమ చేశాం. ప్రతి ఎకరాకూ నీరు అందాలన్నదే మా లక్ష్యం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగం పుంజుకుంది. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తయ్యేలా మద్దతిస్తాం.

## అంతరిక్షం నుంచి రక్షణ దాకా

దేశాన్ని అంతరిక్ష శక్తిగా మార్చడంలో దశాబ్దాలుగా ఏపీ కీలక పాత్ర పోషిస్తోంది. శ్రీహరికోట నుంచి నింగికెగిసే ప్రతి రాకెట్ కోట్లాదిమంది భారతీయులను గర్వపడేలా చేస్తుంది. ఇప్పుడు... దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే కొత్త సంస్థ ఏపీలో ఏర్పాటవుతోంది. అదే... నాగాయలంక మిసైల్ టెస్టింగ్ రేంజ్! 'నవదుర్గా మిస్సైల్ టెస్టింగ్ రేంజ్'... దుర్గామాతలాగా దేశ రక్షణకు కొత్త శక్తినిస్తుంది.

## విశాఖలో ఏకతా మాల్

ఇప్పుడు భారతదేశ శక్తి... ఆయుధాల్లో మాత్రమే లేదు. మన ఐక్యతలో కూడా ఉంది. ఇదే భావనతోనే... దేశవ్యాప్తంగా 'ఏకతా మాల్స్' ఏర్పాటు చేస్తున్నాం. అందులో... విశాఖలో ఒకటి నిర్మిస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న హస్తకళాకారుల ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులోకి వస్తాయి. భారత దేశంలోని వైవిధ్యత ఒకేచోట కనిపిస్తుంది. స్థానిక కళాకారులకూ మేలు జరుగుతుంది. 'ఏక్‌భారత్, శ్రేష్ట భారత్' భావన బలపడుతుంది.

## ప్రపంచం ఏపీ వైపు చూసేలా

'జూన్ 21'ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించి ఈ ఏడాదికి పదేళ్లు అవుతోంది. ఈ అంశాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ ఏడాది ప్రధాన కార్యక్రమాన్ని ఏపీలో నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆ రోజు నేను విశాఖపట్నం వస్తాను. మీ అందరితో కలిసి యోగా చేస్తాను. దీనికి ఇంకా 50 రోజుల సమయం ఉంది. ప్రతి గ్రామానికీ, ఇంటికీ 'యోగా'ను తీసుకెళ్లండి. ప్రాచుర్యం కల్పించండి. ఈసారి జూన్ 21వ తేదీన ప్రపంచమంతా ఏపీవైపు చూస్తుంది. మొత్తం ప్రపంచం ఆశ్చర్యపోయేలా రికార్డు సృష్టిద్దాం. చంద్రబాబు ఆ పని చేస్తారని నాకు నమ్మకముంది.



# మూడేళ్లలో రాజధానిని పూర్తిచేస్తాం చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తామని ముఖ్యమంత్రి శ్రీచంద్రబాబు నాయుడు అన్నారు. మోడీ నాయకత్వంలో బలమైన భారత్ ఆవిష్కృతమై ప్రపంచ ఆర్థికశక్తిగా ఎదుగుతోందని అన్నారు. పహల్గాం దాడి ఘటనతో మోడీలో ఆవేదన చూశానని, దేశం కోసం ప్రధాని తీసుకునే అన్ని నిర్ణయాలకు మద్దతుగా ఉంటామని అమరావతి పునఃప్రారంభ సభలో సీఎం చంద్రబాబు నాయుడు మద్దతును ప్రకటించారు. హమ్ ఆప్ కే సాత్ హై అంటూ...జాతీయ జెండాల ప్రదర్శన మధ్య వందేమాతరం నినాదాలతో మోడీకి మద్దతు పలికారు. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబుతో ప్రధాని మోడీ గొంతు కలిపారు. గతంలో ఎప్పుడు మోడీని కలిసినా చాలా ఆహ్లాదకరంగా భేటీ జరిగేదని... కానీ మొన్నటి ఢిల్లీ భేటీ చాలా గంభీరంగా సాగిందని అన్నారు. దీనికి కారణం పహల్గాం దాడి ఘటన అని తొలిసారి ఆయనలో అంత బాధ చూశానని చెప్పారు. ఉగ్రవాదుల దాడిలో నా దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు అనే ఆవేదన మోడీలో చూసినట్లు తెలిపారు. అందుకే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల తరుపున చెపుతున్నాను... ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతుగా ఉంటామని అన్నారు. మోడీ జీ హమ్ ఆప్ కే సాత్ హై! ఆంధ్రప్రదేశ్ కే పాంచ్ కరోర్ లోగ్ ఆప్ కే సాత్ హై..! పూరా దేశ్ ఆప్ కే సాత్ హై! అంటూ మద్దతు తెలిపారు.

### 5 కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్....

అమరావతి ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వానికి, ఆశలకు, ఆకాంక్షలకు ప్రతి రూపమని చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలో ఎన్నడూ లేని విధంగా 29 వేల మంది అన్నదాతలు, 34 వేల ఎకరాలు రాజధానికిచ్చారని అన్నారు. అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే... తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసిందని అన్నారు. నాటి ప్రభుత్వ దమనకాండపై రైతులు, రైతు కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారని అన్నారు. ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయని అన్నారు. 2024 ఎన్నికల్లో ఏక పక్షంగాఇచ్చిన ప్రజా తీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుందని అన్నా రు. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోడీజీ ఆశీస్సులతో



అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించామన్నారు. ఒకే రోజు రూ. 49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేశామన్నారు. వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామన్నారు. అలాగే రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,9 62 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

### వరల్డ్ క్లాస్ క్యాపిటల్గా అమరావతి....

బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, వెల్ ప్లాన్డ్ సిటీగా, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుందని తెలిపారు.

రాజధాని మాత్రమే కాదు...26 జిల్లాల్లో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం..... రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 2014-19 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు. నాలెడ్జ్, ఫైనాన్షియల్ క్యాపిటల్గా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామన్నారు. సీమలో డిఫెన్స్ సంస్థలు, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రధాని సాయం కోరుతున్నట్లు తెలిపారు. లేపాక్షి – ఓర్వకల్ కారిడార్లో ఏరోస్పేస్, ఆటో మొబైల్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు తీసుకువస్తామన్నారు. రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ వస్తుందని, తిరుపతిని అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తరిస్తుందని అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్లకు ఇప్పటికే కేంద్రం నిధులు కేటాయించిందన్నారు. విశాఖలోకి ఈ ప్రాజెక్టుకు మీరు శంకుస్థాపన చేశారు. నేడు అమరావతి పనులను ప్రారంభించారు. త్వరలో రాయలసీమలో వచ్చే ప్రాజెక్టులను కూడా ప్రధాని మోడీ చేతుల మీదుగా మొదలుపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# అమరావతి అవకాశాల రాజధాని! పవన్ కల్యాణ్



"రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోడీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది"... అని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు. ముఖ్యాంశాలు..

## నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం

అప్పట్లో దివిసీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్ల నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోడీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించింది. మూడు రాజధానుల పేరుతో అమరావతిని అగౌరవపరిచింది. మగవాళ్లు పోరాటం ఆపివేస్తే మహిళలు ఆంధ్రుల పౌరుషం చూపించారు. మీ సాహసం, సహనం అందరికీ ప్రేరణగా నిలుస్తాయి. మీరు ఎదుర్కొన్న అవమానాలు, మీకు అయిన గాయాలు అన్నీ గుర్తున్నాయి. మరీ ముఖ్యంగా... మహిళా రైతుల పాత్ర మరిచిపోలేం. జవాబుదారీగా ఉంటాం. అప్పుడు చెప్పినట్లుగానే... ఇప్పుడు ప్రధాని చేతుల మీదుగా అమరావతి పనుల పునఃప్రారంభం జరుగుతోంది. అది కూడా... ఆదిశంకరాచార్యుడి జయంతి సందర్భంగా జరుగుతుండటం ఎంతో ఆనందం కలిగిస్తోంది. ధర్మం కోసం మనం నిలబడితే... ధర్మం మన పక్షాన నిలబడుతుంది. కేంద్రంలో, రాష్ట్రంలో స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వం ఉంది. అభివృద్ధి వేగంగా సాగుతోంది. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కేంద్రం నుంచి వచ్చే వేల కోట్లు నష్టపోయాం. ఇప్పుడు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సమాఖ్య స్ఫూర్తితో పని చేస్తున్నాయి. నేడు అమరావతి పనులతోపాటు రహదారులు, రైల్వే, పారిశ్రామిక, రక్షణకు సంబంధించిన అనేక ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేస్తున్నారు. నేను ఎన్నికల సమయంలో అవనిగడ్డలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మిస్సైల్ టెస్ట్ రేంజ్‌కు శంకుస్థాప న జరుగుతుండటం ఆనందంగా ఉంది.

## ప్రధానికి దుర్గమ్మ శక్తినివ్వాలి...

కశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో... క్లిష్ట సమయం లోనూ..దేశమంతా యుద్ధంవైపు వెళ్తున్న సమయం లోనూ ప్రధాని ఇక్కడికి వచ్చారు. లోపల ఎంతో వేదన ఉన్నప్పటికీ... అమరావతి రైతులు చేసిన త్యాగాలు మరచిపోకూడదనే ఆయన ఇక్కడికి వచ్చారు. రాష్ట్రం పట్ల ఆయన నిబద్ధతకు ఇది నిదర్శనం. పహల్గాం దాడి జరిగినరోజు...చీకటి రోజు. కశ్మీర్‌లో చిందిన నెత్తురు... దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఉగ్రవాదులపై కఠిన చర్యలు ఉంటాయని మోడీ దేశ ప్రజలకు మాట ఇచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని నడిపిస్తున్న ప్రధానికి... కనక దుర్గమ్మ, భవానీ మాత ఆశీస్సులు, శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. జై భవానీ, జై భారత్, జైహింద్.



# ఎన్డీఏ రాకతో అభివృద్ధికి నిధులు

అటు కేంద్రం.. ఇటురాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ చెప్పారు. పదేళ్ల కిందట ప్రారంభమైన రాజధాని అభివృద్ధి పనులు ఐదేళ్ల కిందట అర్థాంతరంగా నిలిచిపోవడంతో రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ మిగిలిందన్నారు. ఈక్రమంలోనే అధికారం చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వాలు అభివృద్ధికి పెద్ద ఎత్తున బాటలు వేస్తున్నట్లు తెలిపారు. అమరావతి పునః నిర్మాణ సభలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అనర్గళంగా ప్రసంగించారు. గత జనవరి 8న విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా రూ. 2 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. తిరిగి ఇప్పుడు అమరావతి రాజధాని పునః నిర్మాణానికి రూ. 58 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాబోయే సమీపభవిష్యత్తులో మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలయికతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించబోతున్నామ న్నారు. మరోవైపు రాజధాని నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు రాష్ట్ర రైల్వేరంగానికి రూ. 74 వేల కోట్ల నిధులు కేటాయించడం, రాజధాని అమరావతికి ప్రధాన నగరాలకు అనుసంధానం చేసే విధంగా నూతన రైల్వేలైన్ల నిర్మాణం కోసం రూ. 2,240 కోట్ల కేటాయింపు, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు వంటివి ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు సంకల్పంతోనే జరిగాయన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు, ఆంధ్రుల సెంటిమెంటైన విశాఖ స్టీల్ ప్లాంట్ రూ. 11,500 కోట్లు, రూ. లక్ష 80 వేల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం ఏర్పాటు, కృష్ణపట్నం రూ. 4500 కోట్లతో పారిశ్రామిక సిటీగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నరసాపురం పార్లమెంట్ పరిధిలోని రెండు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భీమవరం బైపాస్ నిర్మాణం కోసం రూ. 2,400 కోట్ల నిధులు మంజూరు, జాతీయ రహదారుల అభివృద్ధికి సీఆర్ఎఫ్ పథకంలో భాగంగా రూ. వేలకోట్లు మంజూరు చేయటంతో పాటు లోసరీ నుండి



పిప్పర వరకు రహదారి నిర్మాణానికి రూ. 100 కోట్ల మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఐఐటీ, ఎయిమ్స్, ఐఐఎం, ఎన్ఐటీ, పెట్రోలియం యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీతో పాటు కొత్త మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి మంజూరు చేసినందుకు ప్రధాని మోడీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతికి ప్రధాని మద్దతు చారిత్రకం



రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలు, స్వప్నాల నేపథ్యంలో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి సభ సంపూర్ణ విజయాన్ని అందించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రజల కలల్లో అంతర్భాగమైన భవ్య అమరావతి నిర్మాణానికి ప్రధాని మోడీ సంపూర్ణ మద్దతును ప్రకటించడం చారిత్రాత్మకం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు మూడేళ్లలో అమరావతి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడంలో కేంద్రంలోని కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలతో భుజం కలిపి అండగా ఉంటుందని ప్రధాని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఇది రాష్ట్ర ప్రజల సుస్పష్ట విజయంగా మంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్, వికసిత్ భారత్ నిర్మాణంలో అమరావతి వికాసం కీలకమైన అంతర్భాగమని, దేశ విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రధాని మోడీ రాష్ట్ర ప్రజల అంచనాల మేరకు భరోసా ఇచ్చారని సత్యకుమార్ చెప్పారు. అమరావతి కేవలం ఒకనగరం కాదని, రాష్ట్ర, దేశ ప్రగతికి దోహదపడే ఒక శక్తి అని వివరించడం సంతోషదాయకమన్నారు. నూతన అమరావతి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల విస్తృత ప్రయోజనాలు అన్ని వర్గాల ప్రజలకు ఏ విధంగా మేలు చేస్తాయో ప్రధాని మోడీ స్పష్టంగా వివరించారన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికత, పరిపాలనా సామర్థ్యాలను వివరించడం ద్వారా అటువంటి నేతతో కలిసి అమరావతి పునర్నిర్మాణం కోసం పని చేయడంతో ఒనగూరే ప్రయోజనాలను ప్రధాని మోడీ అంతగా సూచించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి పూర్తి భాగస్వామ్యంతో సంపూర్ణ మద్దతును ప్రకటించిన ప్రధానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాని మోడీకి ఘనస్వాగతం, వీడ్కోలు



అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి విజయవాడ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. కేరళలోని తిరువునంతపురం నుంచి గన్నవరం విమానాశ్రయానికి మధ్యాహ్నం 2.49 గంటలకు 'ఇండియా వన్' ప్రత్యేక విమానంలో మోడీ వచ్చారు. విమానం నుంచి దిగుతూనే మోడీ అభివాదం చేశారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ లు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్(చిన్ని), సీఎం రమేష్, తెన్నేటి కృష్ణప్రసాద్, పాక వెంకట సత్య నారాయణ, చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, యార్లగడ్డ వెంకట్రావు, సోము వీర్రాజు, కొణిదెల నాగబాబు, యలమంచిలి సుజనాచౌదరి, కామినేని శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, ఆదినారాయణ రెడ్డి ప్రధాని మోడీకి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం నుంచి వాయుసేన హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరి వెళ్లారు. రాజధానిలోని వెలగపూడిలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు.

## ఘన వీడ్కోలు

అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు, రైల్వే, ఎన్‌హెచ్ ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం వాయుసేన హెలికాప్టర్‌లో ప్రధాని విజయవాడ విమానాశ్రయానికి బయలుదేరారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీతో హెలికాప్టర్‌లో విజయవాడ విమానాశ్రయానికి సాయంత్రం 6.07 గంటలకు చేరుకున్నారు. కూటమి నాయకులు, అధికారులతో మోడీ కొద్దిసేపు ముచ్చటించి ప్రత్యేక విమానంలో 6.44 గంటలకు ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# వందేమాతరం నినాదాలు

అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభ సభలో.. అడుగడుగునా దేశభక్తి ఉప్పొంగింది. ప్రధాని మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా కార్యక్రమానికి హాజరైన వారంతా 'వందేమాతరం' అంటూ పెద్దపెట్టున నినదించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. సభలో ఒకింత గంభీర వాతావరణం నెలకొంది. సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో ఉగ్రదాడిని ఖండించారు. ఆంధ్రప్రదేశ్ తోపాటు దేశం యావత్తు మోడీ వెంట ఉంటుందన్నారు. ఎప్పుడూ ఉల్లాసంగా కనిపించే మోడీ ఇటీవల రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి ఆహ్వానించేందుకు వెళ్లినప్పుడు గంభీరంగా ఉన్నారని, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పో యారనే ఆవేదన ఆయనలో కనిపించిందని పేర్కొన్నారు. పర్యాటకులపై ఉగ్రదాడి



ఘటనతో గుండె బరువెక్కి ఆవేదనలో ఉన్నా, అమరావతి రైతుల త్యాగాలను మోడీ గుర్తుంచుకున్నారని, వారి కోసమే సభకు వచ్చారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. వంద పాకిస్థాన్లకు సమాధానం చెప్పే మిసైల్ నరేంద్ర మోడీ అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## మువ్వన్నెల జెండాల పంపిణీ

సభకు హాజరైన ప్రతిఒక్కరి చేతిలోనూ మువ్వన్నెల జెండాలు కనిపించాయి. ప్రధాని వేదిక మీదకు రాగానే.. సభలోని వారంతా వాటిని ఊపుతూ మోడీకి, దేశానికి సంఘీభావం తెలియజేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి అందరికీ జెండాలు అందేలా చూసింది. ప్రధాని తన ప్రసంగం చివరిలో 'భారత్ మాతాకి జై' అనడంతో పాటు 'వందేమాతరం' అని ఎంతో ఉద్వేగంతో నినదించారు. ఆయన 'వందే.. వందే..' అంటూ తీవ్ర ఉద్వేగంతో నినాదాలు చేయగా.. సభలోని వారంతా నిలబడి 'మాతరం' అంటూ పెద్దపెట్టున ఆయనతో గొంతు కలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, సత్యకుమార్, శ్రీనివాసవర్మ సహా రాష్ట్రమంత్రులంతా కూడా తమ స్థానాల్లోంచి లేచి వందేమాతరం అని నినదించారు.

# తరలివచ్చిన అశేష ప్రజానీకం



నవ్యాంధ్ర రాజధాని అమరావతి పనులు పునః ప్రారంభోత్సవ సభకు లక్షల మంది ప్రజలు తరలివచ్చారు. సభా ప్రాంగణం, షెడ్లు జనాలతో నిండిపోయాయి. రోడ్లు, పార్కింగ్ ప్రాంతాలు ఎటుచూసినా జనమే కనిపించారు. మండుటెండనూ లెక్క చేయకుండా వివిధ జిల్లాల ప్రజలు ఉత్సాహంగా సభలో పాల్గొన్నారు. ప్రధాన వేదిక ఎదుట వేసిన 3 షెడ్లు మధ్యాహ్నానికే నిండిపోవడంతో సభకు ఎదురుగా షెడ్లు వేసి భారీ ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. చివరికి పార్కింగ్ ప్రాంతంలో వేసిన షెడ్ల కింద ప్రజలు సేదతీరారు. ప్రధాని మోడీ వచ్చే సమయానికి వాతావరణం చల్లబడడంతో చాలా మంది సభ పరిసరాల్లో రోడ్లపై నిలబడి తెరలపై కార్యక్రమాలు తిలకించారు. ఉదయం 10 గంటలకే ప్రజలు ప్రాంగణానికి చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు వచ్చినవారు ప్రాంగణంలోకి వెళ్లి కుర్చీల్లో ఆసీనులయ్యారు. గ్యాలరీలు నిండాక పోలీసులు జనాన్ని నియంత్రిస్తూ, ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకున్నారు. సాయంత్రం 4. గంటల సమయంలోనూ దూరప్రాంతాల నుంచి జనం రావడం కనిపించింది. సభ ముగిసి నేతలు వెళ్లాక.. ప్రజలను ప్రధాన వేదిక, పైలాన్ వద్దకు అనుమతించారు. దీంతో వేదికపై, అమరావతి పైలాన్‌వద్ద ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు.



### అమరావతిలో ప్రధానికి జేజేలు:

అమరావతిలో ‘మోడీ.... మోడీ.’, ‘జై అమరావతి.. జైజై అమరావతి’ అనే నినాదాలు మార్మోగాయి. ప్రధాని వాహనశ్రేణి వెళ్తుండగా ఎండనూ లెక్కచేయకుండా దారికి రెండు వైపులా నిల్చొని చేతులు ఊపుతూ ఘనస్వాగతం పలికారు. ప్రధాని శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్టర్లో వెలగపూడిలో దిగారు. అక్కడి నుంచి నేరుగా 1.2 కి. మీ. దూరంలోని సభా ప్రాంగణానికి కారులో వెళ్లారు.



### వాహన శ్రేణి నుంచే ప్రధాని అభివాదం

సచివాలయం ఎదురుగా ఉన్న ఉద్యానంలోని హెలిప్యాడ్ నుంచి వేదిక వరకు ప్రధాని కాన్వాయ్ సాగే మార్గం రెండు వైపులా జాతీయ పతాకాలను ఉంచారు. ప్రధానికి స్వాగతం పలికేందుకు ప్రజలు ఉదయం 10 గంటలకే ఆ మార్గానికి చేరుకున్నారు. మోడీ వచ్చే వరకు వేచి ఉండి మరీ స్వాగతం పలికారు. వారి అభిమానానికి ముగ్ధుడైన ప్రధాని మోడీ... వాహన శ్రేణి నుంచే అందరికీ అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు.

### పునఃప్రారంభం’లోగో

అందరూ ‘అమరావతి పునఃప్రారంభం’లోగో ఉన్న తెల్లని టోపీలు ధరించారు. రోడ్ షో రద్దు కావడంతో ప్రజల నుంచి జేజేలు స్వీకరించేందుకు ప్రధాని మోడీ కాన్వాయ్ నెమ్మదిగా సాగింది.

# ప్రధాని మోడీతో భాజపా ఎమ్మెల్యేలు










# ప్రధాని మోడీతో భాజపా ఎంపీలు, ఎమ్మెల్సీలు


















# దక్షిణంలోనూ అధికారంలోకి వస్తాం- కిషన్ రెడ్డి




దక్షిణ భారత దేశంలో భాజపా అధికారం చేపట్టబోతోందని కేంద్ర గనులశాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో భాజపా ప్రభుత్వాలు ఏర్పడతాయన్నారు. వచ్చేఏడాది జరిగే తమిళనాడు ఎన్నికల్లోను, ఆ తర్వాత జరిగే తెలంగాణ ఎన్నికల్లోనూ అధికారం ఖాయమన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలో నిర్వహించిన మేధో సదస్సులో ముఖ్య అతిథిగా కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు దక్షిణాది రాష్ట్రాల ముఖ చిత్రాన్నే మారుస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని చెప్పారు. వివిధ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలకు పెద్దఎత్తున నిధులను ప్రధాని మోడీ కేటాయిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్‌ను ఏనాడు గౌవరించని కాంగ్రెస్ రాజ్యాంగం పేరిట రాజకీయం చేస్తోందని ఆరోపించారు. తద్వారా రాజ్యాంగ సంక్షోభం సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఖచ్చితంగా అడ్డుకుంటారని ఆయన పేర్కొన్నారు.

భాజపా అనేక ఏళ్లుగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఒక్క ఏప్రిల్ 14నే కార్యక్రమంచేసి చేతులు దులుపుకోవడం కాకుండా పది రోజులపాటు దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను భాజపా నిర్వహిస్తోందన్నారు. అట్టడుగు దళిత సామాజిక వర్గంలో జన్మించిన అంబేద్కర్ విద్యార్థి దశ నుంచే అనేక అవమానాలు ఎదుర్కొన్నారని ఆయనతెలిపారు. ఒక మేధావిగా ఎదిగిన ఆయన బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపేందుకు అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. దేశభక్తి కలిగిన అంబేద్కర్ కమ్యూనిస్టు సిద్ధాంతాలను కాదనడంతో అనేక అవమానాలకు గురిచేయడంతో పాటు ఓడించేందుకు ప్రయత్నించారన్నారు. ఇదే సమయంలో అప్పటి ప్రధాని నెహ్రూ, అంబేద్కర్‌ను పార్లమెంటుకు రాకుండా అడ్డుకునేందు వ్యతిరేక ప్రచారం చేసినప్పటికీ మేధావులు తిప్పి కొట్టి పార్లమెంటుకు పంపారన్నారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్



# బీజేపీ శ్రేణులు భాగస్వాములవ్వాలి



ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేసేందుకు సన్నాహాలు మొదలు పెట్టాలని కేంద్రమంత్రి శ్రీకిషన్ రెడ్డి, రాష్ట్రమంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. భాజపా కార్యాలయంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లను వీరు సమీక్షించారు. వచ్చే నెల 2న రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వస్తున్న నేపథ్యంలో భాజపా శ్రేణులు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. కాశ్మీర్ ఉగ్రదాడి అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు విపక్ష పార్టీల విమర్శలను పార్టీ శ్రేణులు బలంగా తిప్పికొట్టాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీమధుకర్ జీతో పాటు పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తనకు తాను రాజీనామా చేసేలా అడుగడుగునా అవమానించిందని తెలిపారు. అధికారం నిలుపుకునేందుకు అంబేద్కర్ రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు మార్పులు చేయడం ద్వారా అవమానించిందని కిషన్ రెడ్డి చెప్పారు. తొలి సారి ప్రధానిగా మోడీ ఎన్నికైనప్పుడు అంబేద్కర్ కు నివాళులర్పించి పార్లమెంటులో అడుగు పెట్టిన విషయాన్ని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగానికి గౌరవం ఇనుమడింప చేసేలా మోడీ పాలన చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కరు అంతిమ సంస్కారం చేసిన స్థలం, నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థ పేరిట అభివృద్ధి చేయడంతోపాటు పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని మోడీ హయాం




లోనే పెట్టినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు అనేక విగ్రహాలను పార్లమెంటులో పెట్టిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్కు మాత్రం ఆ గౌరవం ఇవ్వలేదన్నారు. పైగా భారతరత్న ఇవ్వకుండా అవమానించిందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కరు స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలు, మహిళల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీ, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, ఎన్టీఆర్‌జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, భాజపా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర అధికారప్రతినిధి ఆర్జీ విల్సన్, బొడ్డు నాగలక్ష్మి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భాజపా నేతలతో కలిసి ప్రధాని మోడీ మనకీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ధీటైన సమాధానం



పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ధీటైన సమాధానం చెప్పబోతున్నట్లు కేంద్ర మంత్రి శ్రీకిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే సైనిక, రక్షణ దళాలు ఆదిశగా దృష్టిసారించినట్లు చెపుతూ దేశంలోనే ఉంటూ ప్రత్యక్షంగా, పరోక్షంగా సైనికులు, రక్షణ దళాలపై విమర్శలు చేస్తున్న వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కిషన్ రెడ్డి పిలుపిచ్చారు. వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాసాల సంపుటి రెండో సంకలనం సత్యకాలమ్ -2ను విజయవాడలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న పెహల్గామ్ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాది అత్యంత ఘోరమన్నారు. తల్లిదండ్రుల ఎదుట పిల్లలను, భార్య ఎదుట భర్తను కిరాతకంగా కాల్చి చంపారన్నారు. గతంలో ఈ తరహా చర్యలకు భారత్ తగిన సమాధానం చెప్పిన విషయాలను గుర్తుచేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఒంటరైన పాక్ ఇలాంటి వాటికి పాల్పడుతోందన్నారు. వీరికి రక్షణ దళాలు తగిన సమాధానం చెపుతాయన్నారు. అయితే కొందరు ఇక్కడే ఉంటూ మన రక్షణ దళాల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా చేస్తున్న వ్యాఖ్యలకు ప్రతి ఒక్కరూ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

### మార్గదర్శకంగా నిలుస్తుంది..

భవిష్యత్‌లో జాతీయవాద రాజకీయాలకు, రాజకీయాల్లో నిజాయితీగా పని చేయాలనే నేతలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ రచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. 2014 నుంచి ప్రధాని మోడీ నేతృత్వంలో ఆవిష్కృతమవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరేళ్ల పాటు ప్రతివారం వ్యాసాలు రాయడం విశేషమన్నారు. ఏబీవీపీ నుంచి జాతీయవాద భావంతో అంచెలంచెలుగా ఎదిగిన సత్యకుమార్ నేడు మంత్రి అయ్యారని చెపుతూ వెంకయ్య నాయుడు వద్ద విధుల నిర్వహణ క్లిష్టమైనదని పేర్కొంటూ అక్కడ కూడా సత్యకుమార్ తన ప్రతిభతో రాణించారన్నారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ తదితర అంశాలపై సత్యకుమార్ రాసిన వ్యాసాలను కిషన్ రెడ్డి ఉటంకించారు.

### చీకటి నుంచి వెలుగు వైపు...

ఆంధ్రప్రదేశ్ 2019-24 మధ్య అన్ని రంగాల్లో అథఃపాతంలోకి వెళ్లిందని, ఇప్పుడు దీనిని ప్రగతి వైపు తీసుకెళ్లడం కూటమి బాధ్యత అంటూ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్పష్టమైన లక్ష్యాలు, పారదర్శక విధానాలు, సమర్థవంతమైన పాలనకు ప్రధాని మోడీ ప్రతీక అని చెపుతూ భాజపా నేతలు ఎంతో నిబద్ధతతో జీవిస్తారనడానికి కిషన్ రెడ్డి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత సత్యకుమార్‌ను మంత్రి మనోహర్ అభినందించారు.

### ప్రజల ఆశల సాకారానికి ప్రతీక..

అమరావతి కలను సాకారం చేసేందుకు మే 2న ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు శ్రీపల్లా శ్రీనివాస్ చెప్పారు. ఆరోజు ప్రజల ఆకాంక్షల మేరకు రూ.వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం నుంచి సమర్థ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బయటపడేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

### అది నాబాధ్యత..

మోడీ పాలన విశిష్టతను ప్రజలకు వివరించడం ఆ పార్టీ కార్యకర్తగా తన బాధ్యత అని మంత్రి శ్రీసత్యకుమార్ చెప్పారు. దేశ సమగ్ర ప్రగతి కోసం, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి మోడీ ప్రభుత్వం చేపట్టిన పలు చర్యల్ని ఆయన సోదాహరణంగా తెలిపారు. 12 కోట్ల మరుగు దొడ్ల నిర్మాణం, పేదలకు 4 కోట్ల ఇళ్ల నిర్మాణం, అతి తక్కువ కాలంలో 12 కోట్ల ఇళ్లకు రక్షిత మంచినీటి కుళాయిల ఏర్పాటు, స్వయం ఉపాధికి రూ.33 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాల మంజూరు చేయడం ఆయన సంకల్పానికి నిదర్శనమన్నారు.

# ఆంబేద్కర్ ఆలోచనలను ఆచరిస్తున్న ప్రధాని మోడీ




అంబేద్కర్ ఆశయాలను, ప్రధాని మోడీ ఆచరణను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని లోక్‌సభ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి డీకే అరుణ పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ కార్యశాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆమె ఇలా మాట్లాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలు 13 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు నిర్వహించాలి. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ భాజపాపై అనేక ఆరోపణలుచేసింది. భాజపా అధికారంలోకివస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని అబద్దపు ప్రచారాలు చేసిన వాటిని ప్రజలు తిప్పి కొట్టారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ఎన్నో సార్లు అవమానపరిచారు.అంబేద్కర్ ఆశయాలకి తూట్లు పొడిచిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ అని ప్రజలందరు గమనించారు. ప్రజా హితం, దేశ హితం కోసం బీజేపీ రాజ్యాంగ సవరణలు జరిగాయి. కాంగ్రెస్ చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారు. లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ పోటీచేస్తే కాంగ్రెస్ పార్టీ ఓడించింది. అలాగే నెహ్రూ సైతం అంబేద్కర్‌ని ఓడించాలని పిలుపు నిచ్చారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తి లక్ష్యంతో బీజేపీ పనిచేస్తుంది. అంబేద్కర్ ఆశయాలని, స్ఫూర్తిని ప్రతి గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నాము. ప్రజల్లోకి వాస్తవాలని బీజేపీ తీసుకెళ్తుంది.

### అంబేద్కర్‌కు జాతి యావత్తూ రుణపడింది

భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగువర్గాల అభ్యున్నతికి కృషిచేసిన అంబేద్కర్‌కు జాతి యావత్తూ రుణపడి ఉందన్నారు. ఆయన నుంచి మరింత మంది స్ఫూర్తిపొందేలా ఈనెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించాలని కోరారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని భాజపా ప్రజల కోసం పని చేస్తుందన్నారు. 2014 లో భాజపాపై విష ప్రచారం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని దుష్ప్రచారం చేశారు. నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నతస్థానం కల్పించింది భాజపానే. ఆయన్ను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసినచరిత్ర ఎవరిదో అందరికీ తెలుసు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటులో చిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్‌గా, ఆయన నివాసాన్ని భాజపా అభివృద్ధి చేసింది.

### ఎక్కువసార్లు సవరణలు

కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువసార్లు సవరణలు జరిగాయి. వారి ఓటు బ్యాంకు దృష్టిలో ఉంచుకుని స్వార్థంతో చేశారు. భాజపా 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవే. సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను మోడీ తీసుకున్నారు. భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ,ఆర్ డివిల్సన్ , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పేద ముస్లింలకు మేలు చేసే వక్ఫ్ సవరణ చట్టం



ట్రిపుల్ తలాక్ రద్దు చట్టం తరహాలోనే వక్ఫ్ సవరణ (ఉమ్మీద్) చట్టం పేద ముస్లింలకు గణనీయమైన మేలుచేస్తుందని భాజపా జాతీయ కార్యదర్శి శ్రీ అరవింద్ మీనన్ ఆశాభావం వ్యక్తం చేశారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో వక్ఫ్ సంస్కరణల ప్రజా అవగాహన అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వక్ఫ్ పేరుతో ఇన్నాళ్లు కొనసాగుతున్న అక్రమాలకు చెక్‌పెడుతూ వక్ఫ్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ సరికొత్త చట్టం వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమర్ధ తను తీసుకొస్తాయని చెప్పారు. ముస్లిమేతరులకూ, ఇన్నాళ్లూ విస్మరణకు గురైనా కొన్ని వెనకబడిన ముస్లిం వర్గాలకు, మహిళలకూ వక్ఫ్ బోర్డులో స్థానం కల్పించి సామాజిక న్యాయానికి బాటలు వేసిందని చెప్పారు. నీచ ఓటుబ్యాంకు రాజకీయాలకు పరాకాష్ట అయిన కాంగ్రెస్, ఆ పార్టీ ఉపగ్రహాలుగా తయారైన ఇతర కుటుంబ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన ఇండీ కూటమి పక్షాల అర్ధరహిత వైఖరేంటో ఈ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం సందర్భంలో బయట పడింది. పార్లమెంటు ఉభయ సభలు ఈ ఉమ్మీ ద్ బిల్లును చర్చించి, ఆమోదిస్తున్న సమయంలో దేశవ్యాప్తంగా పేద ముస్లింలు ప్రధాని మోడీ, అమిత్ షా ఫోటోలు పట్టుకొని వక్ఫ్ బోర్డును తీవ్రంగా విమర్శిస్తూ వక్ఫ్ సవరణ చట్టానికి మద్దతుగా నినాదాలిచ్చిన సంఘటనలు కోకొల్లలు. వక్ఫ్ బోర్డు దారుణాలను, ఓవైసీ లాంటి మతోన్మాదుల కబ్జాలను, అక్రమాలను సాధారణ పౌరులతో పాటు వక్ఫ్ బోర్డు చైర్మన్‌లుగా పని చేసిన వాళ్లు కూడా వెల్లడించారు. విదేశాల్లో వక్ఫ్ చట్టాలు, అమలుతీరు అనే అంశంపై సోదాహరణంగా వివరించారు. వక్ఫ్ బోర్డు సవరణలు అనేది హిందూ ముస్లిం గొడవకాదు భాజపా పార్టీ మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. భాజపా ఈచట్టం ద్వారా పాదర్శకతనే కోరుకుంటుందని, మూడు శాతం మంది డాకూ లాగా దోచుకుంటున్నారు. మిగిలిన 97 శాతం మంది ముస్లింలు పేదవారు మహిళలు వితంతువుల పిల్లలు ఉన్నారు వారి యొక్క సంపదను మొత్తం ఈ మూడు శాతం మంది పెద్దలు దోచుకుంటున్నారని వివరించారు.

### ఆ కేసుతో సంబంధం ఏమిటి?

సోనియా, రాహుల్‌లు నేషనల్ హెరాల్డ్ కేసులో నిందితులని, దీనికి భాజపాకు సంబంధం ఏమిటని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబటి పురందేశ్వరి ప్రశ్నించారు. భాజపా కేంద్రంలో అధికారంలో లేనప్పుడు సోనియా, రాహుల్‌లపై కేసు నమోదైందని, ఇప్పుడు వారు ఇదే కేసులో బెయిల్‌పై ఉన్నారని ఈ కేసుపై బిజెపిపై బురద చల్లడం ఏమిటని తీవ్ర స్వరంతో కాంగ్రెస్ పార్టీని పురందేశ్వరి ప్రశ్నించారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌లో 5వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు పెట్టుబడి పెట్టారు. 1057 మంది మాత్రమే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌లో మిగిలారు. కాంగ్రెస్ వడ్డీ లేని 90 కోట్ల రుణాన్ని అసో సియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కు ఇచ్చింది. యంగ్ ఇండియా అనే కంపెనీని 5 లక్షల పెట్టుబడితో పెట్టారు.. ఇందులో 76% వాటా సోనియా, రాహుల్ లదే...అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అప్పులు తీర్చేస్తామని చెప్పి కంపెనీ సహా ఆస్తులను సైతం యంగ్ ఇండియా తీసుకుంది. 2012 లో సుబ్రహ్మణ్యస్వామి





కాంగ్రెస్ పార్టీ అప్పు ఇవ్వడం, వాటాదారులు 1050 మందికి చెప్పకుండా ఎలాచేస్తారో అనే అంశంపైన కోర్టుకు వెళ్ళారు. భాజపా ప్రమేయ మే లేని అంశం ఇది.. సుబ్రహ్మణ్య స్వామి కేసు వేసే నాటికి భాజపా అధికారంలో లేదు...ఈడీ ఈ కేసు తీసుకుని ఛార్జిషీటు ఇవాళ వివరంగా వేసిందని పురందేశ్వ రి చెప్పారు. వక్ఫ్ ధార్మిక వ్యవస్థ వక్ఫ్ విషయం లో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని, వక్ఫ్ బోర్డు విషయంలో సవరణలు చేస్తే విపక్షాలు అనవసరంగా రాద్ధాం తం చేస్తున్నాయని విమర్శించారు. దేశ సర్వోన్న త న్యాయస్థానం చెప్పిన విషయాలు, కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదీ ఒక్క టేనని అన్నారు. వక్ఫ్ విషయంలో భాజపా పిపిటిని ఈ సంద ర్భంగా ప్రదర్శించింది.

## మతానికి సంబంధించినది కాదు

ఈ బిల్లు మతానికి సంబంధించినది కాదని, కేవలం ఆస్తుల విషయాలకు సంబంధించినదేనని కేంద్ర మంత్రి శ్రీ శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లులోని అత్యంత క్రూరమైన సెక్షన్ 40 రద్దు కానుందన్నారు. ఈ సెక్షన్ కారణంగా ఏ భూమినైనా తమదేనని ప్రకటించుకునే హక్కు వక్ఫ్ బోర్డు, ట్రైబ్యునల్‌కు ఉందని.. దీన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంతటి దారుణమైన సెక్షన్‌ను భాజపా ప్రభుత్వం తొలగించిందన్నారు. కొందరు ప్రతిపక్ష నేతలు చెబుతున్నట్లుగా ముస్లిం వర్గాలకు చెందిన ఏ భూమినీ తాము లాగేసుకోబోమని స్పష్టం చేశారు.

## పేద ముస్లింకు ఉపయోగించాలి

“పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించిన విషయాన్ని గుర్తుచేశారు. వీలైనంత త్వరగా దీనిని అమలు చేయాలని ముస్లింవర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు హక్కులు దక్కుతాయని చెప్పారు. ఎంతో మంది మౌల్వీలు సైతం వక్ఫ్ బోర్డు పేదలకు కనీస విద్య వైద్య సదుపాయాలను కల్పించడం లేదని, దీని వల్ల పేద ముస్లింలకు నష్టమే జరుగుతుందని, పారదర్శకత, జవాబుదారీతనం లేకపోవడంతో సగానికి పైగా వక్ఫ్ బోర్డు ఆస్తులు కబ్జాకు గురయ్యాయని విమర్శించారు.

సమావేశంలో భాజపా మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, భాజపా రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖుద్దూ బేగ్, షేక్ రఫీ, కొత్త సాంబశివరావు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సిద్ధాంతాలు శిరోధార్యం - పురందేశ్వరి

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందచేసే నిజమైన నివాళిగా భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం జిల్లాలోని భాజపా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో ఆమె పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రతానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, నేడు ప్రజాస్వామ్య వ్యవస్థ.. పటిష్ఠమైన లౌకిక వాదంతో ముందుకెళ్తున్నామంటే అది ఆయన అందించిన స్ఫూర్తేనన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కారణంగానే తాను దేశ ప్రధాని కాగలిగానని నరేంద్రమోడీ గొప్పగా చెప్పడంతో పాటు..రాజ్యాంగాన్ని నుదుట అద్దుకున్నారన్నారు. ప్రపంచంలోకెల్లా భారతదేశ రాజ్యాంగం అత్యుత్తమమైనదని..కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ఆర్థికాంశాలకంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణమని గ్రహించిన అంబేద్కర్.. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. అనంతరం నగరంలోని గోకవరం బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి పురందేశ్వరి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ అంటే ఎనలేని గౌరవం

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అంటే భాజపాకు ఎనలేని గౌరవం ఉందని..ఆయన నూటికి ఆశయాలను నూరుశాతం అమలు చేస్తూ, దేశాభివృద్ధికి కృషి చేస్తున్నామని శ్రీమతి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో ఏర్పాటు చేసిన భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జిల్లా పార్టీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కోనసీమ జిల్లా కు చెందిన మాజీ శాసనసభ్యుడు అయ్యాజి వేమతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. పార్టీ సభ్యుడు పుట్టా హరిప్రసాద్ పురందేశ్వరికి వెండితో చేసిన అంబేద్కర్ ప్రతిమ బహూకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి బీఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రచనలను భవిష్యత్తుతరాలకు ఆదర్శంగా నిలిచేలా వాటిని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్‌కు భాజపా హయాంలోనే గౌరవం వచ్చిందని ఆయన జీవన విధానానికి సంబంధించిన ప్రదేశాలను యాత్రా స్థలాలుగా రూపొందించి ఆయన పట్ల తమ అరాధనా భావాన్ని వ్యక్తం చేసినట్లు చెప్పారు. అంబేద్కర్‌ను తమ నాయకుడని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. చివరకు దారుణంగా అవమానించిందంటూ 1937 బొంబాయి ప్రెసిడెన్సీ ఎన్నికల అంశాన్ని ఆమె ప్రస్తావించారు. అయితే, ఇక్కడ వాస్తవాలను తొక్కిపెట్టి అంబేద్కర్ అంటే భాజపాకు గౌరవం లేదంటూ కాంగ్రెస్ విషప్రచారం చేస్తోందన్నారు. 2019తో పోలిస్తే 2024 ఎన్నికల్లో భాజపా సీట్లు తగ్గడానికి ఆ ప్రచారమూ కారణం కావచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ఇటీవల కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మాట్లాడుతూ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, అవసరమైతే రాజ్యాంగాన్ని మార్చేస్తామని అన్నారని.. భాజపా ఎప్పుడూ రాజ్యాంగాన్ని మారుస్తామని అనలేదని పురందేశ్వరి గుర్తు చేశారు.





# అంబేద్కరే ఆదర్శం : సత్యకుమార్

సామాజిక సంస్కర్త, విద్యావేత్త, న్యాయవేత్తగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ కొనియాడారు. బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ జి.లక్ష్మీశ తో కలిసి తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, జాతి గర్వించదగ్గ మహనీయుడు బీఆర్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న పాలన, పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరచిన విలువలు, సూత్రాలు ముఖ్య కారణమ య్యాయన్నారు. ఇతర దేశాలతో పోల్చుకుంటే మన రాజ్యాంగం భిన్నమైనదన్నారు. సామాజిక, ఆర్థిక వేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి ఆయ న విశిష్ట సేవలు అందించారన్నారు. మహిళల హక్కులు, సాధికారిత, విద్యపై ఆయనకు ఉన్న అవగాహన ఎంతో కీలకమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను భావిత రాలు గుర్తుంచుకునేలా పంచతీర్థాల పేరుతో ఐదు ప్రత్యేక స్మృతి వనాలను ఏర్పాటు చేస్తున్న ట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల జనాభాకు అండగా నిలిచేందుకు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నదన్నారు. కార్యక్ర మంలో బీఆర్ అంబేద్కర్ ఫౌండేషన్ అధ్యక్షుడు జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మ ణ్యం, దళిత నాయకులు జి.కిషోర్ కుమార్, ఎం.క్రాంతికుమార్, ఎన్.బాలాజీ, బి.దేవదాస్, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో భాజపా కార్యాలయం లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుక ల్లో పాల్గొన్న నేతలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడంతో పాటు రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞచేశారు. ఈ సందర్భంగా భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవా నంద్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా భాజపా పండుగ వాతావరణం లో నిర్వహిస్తోందన్నారు. తొలినుంచి కూడా భాజపా ఆయన చూపిన బాటలోనే నడుస్తున్న ట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగ నిర్మాతగా దేశగమనాన్ని మార్చడంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. ఆత్మ విశ్వాసం, పట్టుదల ఉంటే..ఎన్ని అడ్డంకులు ఎదురైనా గమ్యాన్ని చేరుకోగలమనే తాత్వికత కు అంబేద్కర్ జీవితమే నిదర్శనమని చెప్పారు. సమాజంలో నెలకొన్న అజ్ఞానాంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ప్రముఖులు కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద రా జ్యాంగానికి రూపమిచ్చి, అణగారిన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత అంబే ద్కర్ దేనని ఆయన సేవలను మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారధి కన్వీనర్ కిలారు దిలీప్, రాష్ట్ర కార్యదర్శి ఎలి సెల కిషోర్, రవికుమార్, ప్రకాష్, కాళేశ్వ రరావు, వామరాజు సత్యమూర్తి, వెంకటసుబ్బ య్య పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములమవుదాం




డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు. భీమవరం కలెక్టరేట్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంత్యుత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక, రాజకీయ, సామాజికవేత్తగా కోణాల్లో భారతదేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని ఒక మహోన్నత దివ్య శక్తిగా మన మధ్యకు వచ్చారన్నారు. ఇంకా ఆయన ఇలాఅన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ కృషిని, వారసత్వాన్ని గౌరవిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టింది. ఆయన చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించడం, ఆయన బోధనలను ప్రోత్సహించడం, సామాజిక న్యాయం, సమానత్వానికి ఆయన చేసిన కృషిని కొనసాగించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను భాజపా ప్రభుత్వం అమలు చేసింది, చేస్తోంది. అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను భాజపా ప్రభుత్వం 'పంచతీర్థాలు' అని పిలుస్తోంది. వాటిని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా అభివృద్ధి చేసింది.పదేళ్ల క్రితం వరకు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నవంబర్ 26వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అమితంగా ఆరాధించే వ్యక్తులు, సంస్థలు మాత్రమే సంబరాలు జరుపుకునేవి. 2015లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భాజపా ప్రభుత్వం, భారత రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా గుర్తిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు.

# ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు



భాజపా రాష్ట్ర కార్యాలయంలో అల్లూరి సీతా రామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందే శ్వరితో పాటు నేతలు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి భారత్ ధీటైన జవాబు ఇవ్వడం ఖాయమని అన్నారు. భారత రక్షణ దళా లు పాకిస్తాన్‌లో తొమ్మిది ఉగ్రవాద శిక్షణ స్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేశాయని చెప్పారు. కసబ్ కూడా గతంలో ఇక్కడే శిక్షణ పొందారని తెలిపారు. సయ్యద్ హాఫీజ్ మసీద్‌ను నడుపుతూ ముస్లిం యువకులను ఉగ్రవాదులుగా మార్చారని మండిపడ్డారు. అలాంటి వారిని సమూలంగా నిర్మూలిస్తే ఉగ్రవాదుల దాడులు ఉండవని చెప్పారు. మహిళల నుదుట సింధూరం చెరి పేశారు కాబట్టే మిషన్ సిందూర్ అని పేరు పెట్టారని ఉద్ఘాటించారు. ఉగ్రవాదుల చర్యలు ఎదుర్కోనేలా ఇవాళ దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ జరుగుతుందని తెలిపారు. దాడుల సమయం లో ఎలా స్పందించాలి, ఎలా ఎదుర్కో వాలో ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తారని వెల్లడించారు.

# రాజ్యసభ సభ్యులుగా పాకా సత్యనారాయణ

ఎన్డీయే కూటమి తరపున భాజపా రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ (64) రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన సత్యనారాయణ ప్రస్తుతం భాజపా ఆంధ్రప్రదేశ్ క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా ఉన్నారు. బీసీ వర్గానికి చెందిన ఆయన దాదాపు 45 ఏళ్లుగా భాజపాలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. 1961లో సామాన్య రైతు కుటుంబంలో నరసింహమూర్తి, వెంకట నర్సమ్మ దంపతులకు పాకా సత్యనారాయణ జన్మించారు. ఎంఏ, బీఎల్ చదివారు. న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నారు. భార్య గృహిణి. ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. చదువుకునే రోజుల్లో భీమవరంలోని డీఎన్ఆర్ కాలేజీలో ఏబీవీపీలో చురుగ్గా పనిచేశారు. 1976 నుంచి ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఆ తర్వాత 1980 లో భాజపాలో చేరారు. ఆ తర్వాత భీమవరం పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షునిగా, భీమవరం నియోజకవర్గం కన్వీనర్ బాధ్యతలు నిర్వహించారు. 1994లో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, నర్సాపురం భాజపా పార్లమెంటరీ పార్టీ కన్వీనర్‌గా పలు బాధ్యతలు నిర్వహించారు. 2009లో భాజపా ఎన్నికల మేనిఫెస్టో డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన పాకా వెంకట సత్యనారాయణ.. 2009-12 మధ్య కాలంలో ఉమ్మడి ఏపీ ప్రశిక్షణ విభాగం కన్వీనర్‌గా పార్టీ విధులు



నిర్వహించారు. 2012-18 మధ్య కాలంలో ఉమ్మడి ఏపీ అధి కార ప్రతినిధిగా, 2018-21 మధ్య కాలంలో ఏపీ భాజపా ఉపాధ్యక్షునిగా, 2019లో ఎన్నికల మేనిఫెస్టో కమిటీ సభ్యునిగా విధులు నిర్వహించడంతో పాటు 2021 నుంచి ఏపీ భాజపా క్రమ శిక్షణా సంఘం ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మరో వైపు 2022-24 మధ్య ప్రవాస యోజన రాష్ట్ర కన్వీనర్‌గాను, 2024లో భాజపా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. భీమవరం మున్సిపాలిటీలో పలుమార్లు కౌన్సిలర్ ఎన్నికైన పాకా వెంకట సత్యనారాయణ.. 1987లో






భాజపా తరుపున మున్సిపల్ ఛైర్మన్‌గా పోటీ చేశారు. 1996లో నర్సాపురం పార్లమెంటుకు, 2006లో ఎమ్మెల్సీగా భాజపా తరుపున పోటీ చేశారు. 1999-2001 మధ్య టీఏసీ సభ్యునిగా, 2004-2006 మధ్య విశాఖపట్టణం పోర్టు ట్రస్టు సభ్యునిగా నామినేటెడ్ పోస్టులు చేశారు. పార్టీలో వివాదరహితునిగా పేరున్న పాకా వెంకట సత్యనారాయణను అధిష్టానం రాజ్యసభకు ఎంపిక చేయడం పట్ల పలువురు పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# పర్యాటకులపై పాక్ ప్రేరిత ఉగ్రవాదుల దాడి





జమ్మూకశ్మీర్ లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం లోని బైసరన్ లోయలో ప్రకృతి అందాలను చూసి పరవశిస్తోన్న పర్యాటకులపై ఇస్లామిక్ టెర్రరిస్టులు దాడులు చేసి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు. 2025 ఏప్రిల్ 22.. సమయం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సైనిక దుస్తులు ధరించిన ఈ ఇస్లామిక్ టెర్రరిస్టులు రైఫిళ్లతో పర్యాటకులను చుట్టుముట్టారు. అప్పటిదాకా ఆహ్లాదకర వాతావరణంలో సేదతీరిన పర్యాటకుల్లో కలవరం.. ప్రాణాలరచేత పట్టుకొని టెంటుల్లో, దొంకల్లో, చేమల్లోకి పరుగులు పెట్టారు.. పర్యాటకులను చుట్టుముట్టిన ముష్కరులు.. ఒక్కొక్కరి పేర్లను అడిగి తలపైకాల్చి చంపారు... పచ్చని కొండల్లో నెత్తుటేర్లు పారించారు. ముష్కరుల దాడిలో 28 మంది మరణించారు. మరో 20 మందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. మృతుల్లో ఇద్దరు విదేశీయులు (ఇజ్రాయెల్, ఇటలీ దేశస్థులు), ఇద్దరు స్థానికులు, పలు రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులు ఉన్నారు. బైసారన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా స్థలానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ల ద్వారా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండడంతో బాధితులను తరలించడం కష్టమైంది.

హరియాణాకు చెందిన 26 ఏళ్ల లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ రెండేళ్ల క్రితమే నౌకాదళంలో చేరాడు. కేరళలోని కోచిలో విధులు నిర్వహిస్తున్న ఆయన ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఏప్రిల్ 16న వివాహమవగా.. 19న విందు నిర్వహించారు. అనంతరం భార్యను తీసుకొని కశ్మీర్కు హనీమూన్‌కు వెళ్లారు. పహల్గాంలో ఉగ్రదాడిలో కొత్త పెళ్లికొడుకును ఉగ్రవాదాలు పొట్టన బెట్టుకున్నారు. ఆయన మృతదేహం పక్కన భార్య రోదిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

## అమాయకుల ఉసురు తీసిన ఇస్లామిక్ టెర్రరిస్టులు

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరు చెందిన శుభమ్ ద్వివేదికి ఈ ఏడాది ఫిబ్రవరి 12న వివాహమైంది. వృత్తిరీత్యా బిజీగా ఉన్న ఆయన.. ఇటీవలే భార్యను తీసుకొని కశ్మీర్ పర్యటనకు వెళ్లారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ఆయన ప్రాణాలు కోల్పోయారు. నిండునూరేళ్లు కలిసి ఉండాలని వారు చేసుకున్న బాసలు.. కాళ్ల పారాణి ఆరక ముందే చెరిగిపోయాయి.

పశ్చిమ బెంగాలకు చెందిన ఒక వ్యక్తి అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడ్డారు. టీసీఎస్‌లో పనిచేస్తున్న ఆయన ఏప్రిల్ 8న భార్య, మూడేళ్ల కుమారుడితో కలిసి స్వదేశానికి వచ్చారు. వెకేషన్ కోసం కశ్మీర్ వెళ్లగా.. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాకు చెందిన అకౌంట్స్ అధికారి ప్రశాంత్ సత్పతీ, సూరత్ కు చెందిన శైలేష్ కదతియా కూడా ఇదేవిధంగా తమ భార్య, పిల్లలతో కలిసి కశ్మీర్కు వెకేషన్కు వచ్చి ప్రాణాలు కోల్పోయారు.

ఉగ్రవాదుల నుంచి తప్పించుకునేందుకు పూణే నుంచి వచ్చిన ఓ కుటుంబం బిక్కుబిక్కుమంటూనే టెంటులో దాక్కుంది. అయినా అక్కడకు ఉగ్రవాదులు వచ్చి.. ఓ వ్యక్తిని బయటకు పిలిచారు. ఇస్లామిక్ ధర్మోక్తిని చదవమని బెదిరించారు. 54ఏళ్ల ఆ పెద్దమనిషి అందుకు తిరస్కరించారు. కోపం పట్టలేక పచ్చి నెత్తురు తాగే ఆ ఉగ్రవాదులు కట్టుకున్న భార్య, కన్న కూతురు ముందే కాల్పులు జరిపారు. తొలుత తలలో, ఆ తరువాత చెవిలో, అనంతరం వెనుకవైపు.. మొత్తం మూడుసార్లు కాల్చారు. దీంతో ఆ వ్యక్తి అక్కడిక్కడే కుప్పకూలారు. అక్కడ చనిపోయిన వ్యక్తి సంతోష్ జగ్దా. ఆ పక్కనే ఉన్న



మరో వ్యక్తి వైపు తిరిగారు. ఆయనపైనా మూడు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు.

ఉద్యోగరీత్యా హైదరాబాద్లో స్థిరపడిన బీహార్ వాసి మనీష్ రంజన్ కోఠిలోని సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కార్యాలయంలో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. మనీశ్ రంజన్ కుటుంబ సభ్యులతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లారు. భార్య, ఇద్దరు పిల్లల ముందే ఉగ్రవాదులు ఆయన్ని కాల్చి చంపారు. ఇలా ఉగ్రవాదులు 26 మంది అన్నెంపున్నెం ఎరుగని పర్యాటకుల ఉసురు తీశారు.

పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తొయిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కశ్మీర్లో కొంతకాలం నుంచి పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఉగ్రవాదులు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదానికి మతం లేదు అని అంటారు. కానీ ఈ ఉగ్రవాదులు మతాన్ని లక్ష్యంగా చేసుకునే దాడులు జరిపారు. పేరు, మతం అడిగి, రూఢీ చేసుకునేందుకు ప్యాంటు విప్పించి మరీ కాల్పులు జరిపారు.

ఈ ఘటన సమయంలో సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ అర్ధంతరంగా తన పర్యటనను ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘటనా



స్థలాన్ని సందర్శించాలన్న ప్రధాని ఆదేశంతో హోంమంత్రి అమిత్ షా హుటాహుటిన ఏప్రిల్ 22 రాత్రి శ్రీనగరుకు చేరుకున్నారు. భద్రతా సంస్థల ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించారు.

## అభివృద్ధిని అడ్డుకునేందుకే

మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తే జమ్ముకాశ్మీర్ భగ్గుమంటుంది, దేశం అల్లకల్లోలం అవుతుందని, దేశవ్యాప్తంగా మతకల్లోలాలు చెలరేగుతాయని, ముస్లింలు భాజపాకు, మోడీకి వ్యతిరేకంగా తిరగబడుతారని కాంగ్రెస్, కమ్యూనిస్టులు సహా కొందరు అర్బన్ నక్సల్స్ ఆశించారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. యావత్ దేశం ఆర్టికల్ 370 రద్దును స్వాగతించింది. జమ్మూకశ్మీర్ లోనూ చెప్పుకోదగ్గ స్థాయిలో ఆందోళనలేం జరగలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఉగ్రవాద ఘటనలు



గణనీయంగా తగ్గాయి. 2018లో 228 ఉగ్ర ఘటనలు చోటుచేసుకుంటే, 2023కు వచ్చేసరికి అవి 46కు పడిపోయాయి. జమ్ము కశ్మీర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం రూ.58,477 కోట్లు కేటాయించి అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టింది. పారిశ్రామికంగానూ జమ్మూకశ్మీర్ ఎదగాలని కొత్త పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. పర్యాటకానికీ చేయూతనిస్తోంది. వీటి ఫలితంగానే గత ఏడాది 2.3 కోట్ల మంది పర్యాటకులు జమ్ముకశ్మీర్ సందర్శించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ పరిస్థితులు అనూహ్యంగా మారి, వ్యాపారం వృద్ధి చెంది అభివృద్ధి కనిపిస్తోంది. దాంతో ప్రజల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వస్తోంది. అయితే ఉగ్రవాదులకు ప్రశాంతత అంటే గిట్టదు. దీన్ని భగ్నం చేసేందుకే పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్నారు. అలాగే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మనదేశంలో, ప్రధాని మోడీ మిత్ర దేశమైన సౌదీ అరేబియాలో పర్యటిస్తున్నప్పుడే ఈ దాడికి పాల్పడ్డారు. తద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించవచ్చనేది వారి వ్యూహం. అయితే, కశ్మీర్ గతంలో ఇలాంటి గాయాలనెన్నో చూసింది. క్రమంగా కోలుకుంది. ఇప్పుడూ అలానే జరుగుతుంది.

## దాడులపై కశ్మీర్లో నిరసనలు

పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను




ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కశ్మీర్ బంద్ పాటించడం ఇదే తొలిసారి.

## అమాయకులను చంపడం

కశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గం పేరుతో అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానమని కశ్మీరీలు అంటున్నారు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలివేసేలా చర్యలు చేపట్టాలని కోరతున్నారు. కశ్మీరీ ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమంటున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామంటున్నారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా రాంబన్ జిల్లాలోనూ బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. ఈ పట్టణ చరిత్రలో తొలిసారిగా హిందూ, ముస్లిం వర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం గమనార్హం. సాధారణంగా కశ్మీర్లో ఉగ్రవాదులు పిలుపు మేరకో, వారికి అనుకూలంగానో బందులు నిర్వహిస్తారు.. కానీ 35 ఏళ్ల తర్వాత తొలిసారి ఉగ్రదాడులకు వ్యతిరేకంగా జమ్మూకశ్మీర్ బంద్ పాటించింది. దుకాణాలు, విద్యాసంస్థలు, వ్యాపారుల, పెట్రోల్ బంకులు.. అన్నీ స్వచ్ఛందంగా మూసివేసి బంద్ పాటించారు. ఇదీ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పు.

## ప్రతీకార దాడులు తప్పవు

ఇప్పుడు యావత్ దేశం ప్రతీకారంతో రగిలిపోతుంది. పహల్గాం దాడికి పాల్పడిన వారికి, వారి వెనకున్న సూత్రధారులకు గట్టి బుద్ధి చెప్పాలని ప్రతి భారతీయుడు కోరుకుంటున్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ఉగ్రవాదులకు వారి భాషలోనే దీటు బదులివ్వడంతో పహల్గాం దాడికి ప్రతీకారం కూడా తప్పక ఉంటుందని భావిస్తున్నారు. 2016లో జమ్మూ కాశ్మీర్లోని ఉరి పట్టణంలో పాకిస్తాన్కు చెందిన జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన నలుగురు ఉగ్రవాదులు భారత సైనిక శిబిరంపై దాడి చేసి, మొత్తం 19 మంది భారత సైనికులను పొట్టన పెట్టుకున్నారు. దీనికి బదులుగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టి భారత బలగాలు అనేకమంది ఉగ్రవాదులు, పాక్ సైనికులను మట్టుబెట్టారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్లోని పుల్వామా జిల్లాలో జైష్-ఎ-మహమ్మద్కు చెందిన ఉగ్రవాది ఆదిల్ అహ్మద్ దార్ పేలుడు పదార్థాలతో నిండి ఉన్న వాహనాన్ని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కాన్వాయ్ లోని బస్సును ఢీకొట్టాడు. ఈ దాడిలో 40 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు, అలాగే పలువురు గాయపడ్డారు. ఈ దాడికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించడంతో, ఫిబ్రవరి 26న భారత వైమానికదళం పాకిస్తాన్లోని బాలాకోట్లో ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడిలో వందల మంది ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం ఎలా ఉంటుందో అని సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టంచేశారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. వారు భారీమూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. "పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు.

## సింధూనదీ జలాల ఒప్పందం నిలిపివేత

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోడీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) ఏప్రిల్ 23న సాయంత్రం దిల్లీలోని లోక్‌నాయక్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసంలో సమావేశమైంది. రెండున్నర గంటలకు పైగా కొనసాగిన భేటీలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవాల్, సీనియర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీసీఎస్ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఉగ్రదాడి ఘటన తెలిసిన వెంటనే తన అమెరికా పర్యటనను అర్థంతరంగా ముగించుకుని ఆమె దిల్లీకి బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఉండడంతో భేటీకి హాజరుకాలేకపోయారు. హోంమంత్రి అమిత్ షా పహల్గాం

# ఉగ్రవాదుల అంతు తేలుస్తాం

పహల్గాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల అంతు చూస్తామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. ఆ హంతకులు భూమ్మీద ఎక్కడ దాక్కొన్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామన్నారు. ఉగ్రవాదులకు, ఉగ్రమూకలకు మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు తీవ్రమైన హెచ్చరిక చేశారు. వారు భారీమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తన ప్రసంగం ఆరంభంలో 'పహల్గాం ఉగ్రదాడిలో అసువులుబాసిన మన కుటుంబసభ్యుల గౌరవార్థం మనమంతా మౌనం పాటిద్దాం' అని మోడీ సభికులను కోరారు. ప్రధానితో పాటు సభకు హాజరైన వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి, మృతులకు అంజలి ఘటించారు.

అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. "పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, ఈ కుట్రకు సహకరించిన వారిని..వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తాం" అని మోడీ స్పష్టం చేశారు. సాధారణంగా హిందీ, ప్రాంతీయ భాషల్లో ప్రసంగాన్ని ఆరంభించే ప్రధాని.. హఠాత్తుగా కొద్దిసేపు ఆంగ్లంలో మాట్లాడారు. "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి యావత్ ప్రపంచానికి నేను ఒక్కటే చెబుతున్నా. అమాయకుల ప్రాణాలు తీసిన ప్రతి ఉగ్రవాదినీ భారత్ వెతికి పట్టుకుంటుంది. వారి వెనక ఉన్నవారినీ వదిలిపెట్టబోం. అందరినీ కఠినంగా శిక్షిస్తాం. వారి అంతు చూసేందుకు ఎంతవరకైనా వెళ్తాం. భారతదేశ స్ఫూర్తిని ఉగ్రవాదం ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేదు. ఉగ్రవాదాన్ని క్షమించే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై పోరులో భారత్ వెనక్కి తగ్గదన్న సందేశాన్ని, ముష్కరులకు హెచ్చరికనూ మోడీ ప్రపంచానికి తెలియజేసేందుకే ఆంగ్లంలో మాట్లాడారు. అనంతరం ఆయన హిందీలో ప్రసంగించారు. "బాధితులకు



న్యాయం చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తాం. యావత్ దేశం దీనికి కట్టుబడి ఉంటుంది. మానత్వంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ మనతోనే ఉన్నారు. ఈ కష్ట సమయంలో అనేక దేశాల ప్రజలు, నేతలు మనకు మద్దతుగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు" అని ప్రధాని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం ఉగ్రవాదం వెన్ను విరిస్తుందన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న దారుణ ఘటనను దేశమంతా ఖండిస్తోందని, బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తోందని చెప్పారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని, ఓ మహిళ సోదరుడిని, మరో మహిళ జీవిత భాగస్వామిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి కాదు. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన దుస్సాహసం" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైందని మోడీ స్పష్టం చేశారు.

ఘటనను ప్రధాని మోడీకి వివరించారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అంతకుముందు....సౌదీ అరేబియా పర్యటనను కుదించుకొని దిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ విమానాశ్రయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ ఆ భేటీలో పాల్గొన్నారు.

## సీసీఎస్ నిర్ణయాలు

సీమాంతర ఉగ్రవాదానికి ముగింపు పలికే వరకూ పాక్‌తో సింధూనదీ జలాల ఒప్పందం నిలిపివేత.

## ఉగ్రవాదుల దాడి

ఇరుదేశాల మధ్యనున్న అటారీ సరిహద్దు మూసివేత. 'భారత్, పాకిస్థాన్ లోని ఇరుదేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బంది సంఖ్య 55 నుంచి 30కి తగ్గింపు. భారత్‌లోని పాకిస్థాన్ దౌత్య కార్యాలయాల్లో పనిచేస్తోన్న ఆ దేశ సైనిక సిబ్బంది, అధికారులను అవాంఛిత వ్యక్తులుగా ప్రకటిస్తూ నిర్ణయం. దేశం వీడి వెళ్లేందుకు వారం గడువు విధింపు.

– సార్క్ వీసా మినహాయింపు పథకం ద్వారా మన దేశంలో పర్యటిస్తున్న పాకిస్థాన్ జాతీయులకు అనుమతుల రద్దు. మే ఒకటో తేదీలోగా దేశం వీడి వెళ్లిపోవాలని ఆదేశం.

ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులను చట్టం ముందు నిలిపి వారికి అండగా నిలిచిన సూత్రధారులను ఆ నేరానికి బాధ్యత వహించేలా చేయడం.

– పాకిస్థాన్ సరిహద్దుల వెంట అత్యంత అప్రమత్తంగా ఉండాలని భారత సైనిక దళాలకు సూచన.

## మూల్యం తప్పదు



ఉగ్రదాడి సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తోందని ఈ దాడి సిగ్గుమాలిన చర్యగా సమాజం చూస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్టగా పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో పాకిస్థాన్ నిప్పులు పోస్తోందని దుయ్యబట్టారు. భారత్‌ను దెబ్బతీయాలని పాక్ చూస్తే మూల్యం చెల్లించుకు న్నట్లేనని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## పిరికిపంద చర్య

ఉగ్రవాదుల దుశ్చర్యలో పర్యాటకుల మరణం పట్ల కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు పిరికిపంద చర్య అని అభివర్ణించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఉగ్రవాద చర్యలు తమసంకల్పాన్ని సడలించలేవని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో, హోంమంత్రి అమిత్ షా దృఢమైన మార్గదర్శనంలో కేంద్ర ప్రభుత్వం ఈ పరిస్థితిని గమనిస్తూ ఉందన్నారు. ఈ దాడికి పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని పేర్కొన్నారు.





## ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య

కాశ్మీర్ పహల్గాం జిల్లాలో అమాయక ప్రజలపై, భారతీయులపై ఉగ్రవాద మూకలు చేసిన ఘాతకం అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 తీసుకువచ్చిన నేపథ్యంలో కశ్మీర్ ప్రాంతంలో ఆర్థిక ప్రగతిని సాధిస్తూ, ప్రజలు ఉద్దేశాలను మరచి పోయి కలిసి మెలిసి ఉంటున్నామని పేర్కొన్నారు. కశ్మీర్ అభివృద్ధి చెందడాన్ని, శాంతి నెలకొనడాన్ని పాకిస్థాన్ సహించలేక ఇలాంటి దారుణ ఘటనలకు పాల్పడుతుందని ఆరోపించారు. పాకిస్తాన్ చేసే దారుణ చర్యలను చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.



# ఆపరేషన్ సింధూర్‌తో

## పహల్గామ్‌లో దాడి చేసిన ఉగ్రమూకలపై భారత్ ప్రతీకారం



పహల్గామ్ దాడిలో మరణించిన 28 మంది బాధితుల హత్యకు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై మే 7న అర్థరాత్రి తర్వాత భారత సైన్యం మెరుపు దాడులు ప్రారంభించింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం దాడి చేసి పాక్ ఆక్రమిత కశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. మొత్తం 9 ఉగ్ర స్థావరాలను, వారి సదుపాయాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ దాడులల్లో సుమారు 100 మందికిపైగా మరణించినట్లు సమాచారం. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడులు జరపడం విశేషం. ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఆర్మీ మహిళ అధికారి కల్నర్ ఖురేషీ, ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్‌తో కలిసి విదేశాంగ శాఖ సెక్రెటరీ విక్రమ్ మిశ్రీ ప్రత్యేక సమావేశంలో మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో పాక్ నీచత్వాన్ని ఎండగట్టారు. ఉగ్రవాదులకు పాక్ స్వర్గధామంగా మారిందని అన్నారు. బాధ్యతాయుత రీతిలో భారత్ దాడులు చేసిందని అన్నారు. పౌరులకు హాని జరగకుండా పాక్ ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్టు తెలిపారు. స్వీయ రక్షణ తమ హక్కు అని కూడా తెలిపారు. పహల్గాం బాధితులకు న్యాయం చేసేందుకు ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు తెలిపారు. ఉగ్రవాదం వెన్ను విరిచేలా తమ లక్ష్యాలను ఎంచుకున్నట్టు తెలిపారు. మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమైనట్టు చెప్పారు. నిఘా వర్గాల కచ్చితమైన సమాచారంతో తాము పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఎంచుకున్నట్టు కల్నల్ సోఫియా ఖురైషీ పేర్కొన్నారు. లాహోర్‌కు ఉత్తరాన ఉన్న మురిద్కే ఉగ్రకేంద్రంలో 26/11 ముంబై నిందితులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీలకు ట్రెయినింగ్ ఇచ్చారని పేర్కొన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా మౌత మౌఢ్యం బోధించే కేంద్రాలు, గతంలో భారత్‌పై ఉగ్రవాద ప్రణాళికలకు కేంద్రంగా ఉన్న పాక్ ఉగ్రస్థావాలను టార్గెట్ చేసినట్టు తెలిపారు. బాధ్యతాయుతంగా పౌరులకు ఎలాంటి అపాయం జరగకుండా ఈ దాడులు నిర్వహించినట్టు తెలిపారు.

9 ఉగ్రవాద స్థావరాలు ఇవే

మర్కజ్ సుభాన్ అల్లా బహవల్పూర్

మర్కజ్ తైబా, మురిద్కే

సర్జల్/తెహ్రా కలాన్

మహ్మూనా జోయా సెంటర్, సియాల్‌కోట్

మర్కజ్ అహ్లే హదీస్, బర్నాలా

మర్కజ్ అబ్బాస్, కోట్లి

మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి

ముజఫరాబాద్‌లోని షావాయి నల్లా క్యాంపు

మర్కజ్ సయ్యద్నా బిలాల్

## మహిళా సాధికార కమిటీ ఛైర్పర్సన్ పురందేశ్వరి



పార్లమెంటు మహిళా సాధికార కమిటీ ఛైర్పర్సన్ గా రాజమహేంద్రవరం, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. 20 మంది లోక్ సభ, 10 మంది రాజ్యసభ సభ్యులతో ఏర్పాటైన కమిటీలో సభ్యులుగా వివిధ పార్టీలకు చెందిన మహిళా ఎంపీలు నియమితులయ్యారు. ఇందులో మహబూబ్‌నగర్, వరంగల్ ఎంపీలు డీకే అరుణ, కడియం కావ్య, సినీ నటి హేమా మాలిని, సుధామూర్తి, పాత్రికేయురాలు సాగరిక ఘోష్, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ ఛైర్పర్సన్ స్వాతి మలి వాల్, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత వార్ సతీమణి సునేత్ర అజిత్పవార్ తదితరులు ఉన్నారు.

# పేద ముస్లింల అభివృద్ధి కోసమే వక్ఫ్ చట్ట సవరణ







ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి
ఉపాధ్యక్షుడు,
ఏపీ బీజేపీ


"అభివృద్ధి మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కారం. వారసత్వ, కుల, మత రాజకీయాలు ఎలాంటి మంచి చేయవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్ సహా అనేక వేదికలపై నిర్మొహమాటంగా చెబుతూ వస్తున్నారు. ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశమంటే ప్రజలు. ఓవర్గం వెనుకబడిపోయి...ఓ వర్గం ముందుకెళ్తే అసమానతలు పెరుగుతాయి. దీనివల్ల దేశం సమగ్రాభివృద్ధి చెందదు. అందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలో వెనుకబడిన వర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. దేశంలో ముస్లిం వర్గాలు కూడా భాగం. వారు కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఆరు దశాబ్దాల హయాంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారు. కానీ పదేళ్లుగా వారి స్థితిగతులు మారుతున్నాయి. మైనార్టీల కోసం మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ఆయా వర్గాలు అభివృద్ధి చెందాలంటే అందుకు అడ్డంకిగాఉన్న గోడల్ని కూల్చివేయాలి. ఆ ప్రయత్నంలో ముందడుగు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం, ట్రిపుల్ తలాక్ రద్దు నుంచి వక్ఫ్ బోర్డు బిల్లు వరకూ అన్నీ అలాంటివే

కాంగ్రెస్ హయాంలో దేశంలో ముస్లింల ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు దశాబ్దాల తర్వాత వారి జీవన స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదు. 2008 లో రాజిందర్ సచార్ కమిటీ ముస్లిం సమాజంలో పేదరికం దేశ సగటు కంటే ఎక్కువగా ఉందని తేల్చింది. ముస్లింల ఆదాయం, ఖర్చు, మరియు వినియోగ స్థాయిలు చాలా తక్కువగా ఉన్నాయి. ముస్లింలలో విద్యా స్థాయి తక్కువగా ఉంది. పోటీ పరీక్షలలో వారు రాణించలేకపోతున్నారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం, ముస్లింల సామాజిక ఆర్థిక పరిస్థితి. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కంటే కూడా హీనంగా ఉంది. జనాభాలో 14 శాతం ఉన్నప్పటికీ వారిని అభివృద్ధి చెందేలా చేయడానికి ఎలాంటి కార్యక్రమాలూ చేపట్టలేదు. ఇదంతా కాంగ్రెస్ పాపం, కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ముస్లింవర్గాలను ఓటుబ్యాంకుగా ఉంచుకోవడానికి భారతీయ జనతా పార్టీని బూచిగా చూపించడం ప్రారంభించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ. తమకు మద్దతుగా ఉంటున్న ముస్లిం వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు పథకాలు చేపట్టలేదు. వారు ఆలోచించడం ప్రారంభిస్తే తమకు ఓట్లు వేయరని కాంగ్రెస్ భయం. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినతర్వాత మాత్రమే మైనారిటీల్లో పేదల పరిస్థితి మారింది.

ఇతర వర్గాలతో పోలిస్తే ముస్లింలలో మహిళల పట్ల వివక్ష ఎక్కువ. ముస్లిం వర్గాల్లో ఉన్న వివిధ సామాజిక వివక్షను తొలగించి ఆ వర్గాల్లో పేదరికాన్ని తొలగించేందుకు ఎలాంటి ప్రయత్నాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయలేదు. అలా చేస్తే తమ ఆధిపత్యానికి గండి పడుతుందని కాంగ్రెస్ పార్టీతో కలిసి కొన్ని ముస్లిం పెద్దల కుటుంబాలు చిరకాలంగా కుట్రలు చేస్తున్నాయి. తమ సొంత వర్గాన్ని ఎదగకుండా చేస్తున్నాయి. దానికి పాత బస్తీనే సాక్ష్యం, హైదరాబాద్ మొత్తం ఎలా అభివృద్ధి చెందింది? పాతబస్తీ మాత్రమే ఎందుకు అలా ఉందని విశ్లేషణ చేస్తే మజ్లిస్ పార్టీ అది నేతల కుటుంబం ముస్లింలకు ఎంత ద్రోహం చేసిందో కళ్ల ముందు కనిపిస్తుంది. బెంగాల్లోనూ అదే జరిగింది. కమ్యూనిస్టులు ఉన్నంత కాలం అదే చేశారు. ఇప్పుడు మమతా బెనర్జీ అదే చేస్తోంది. వక్ఫ్ బిల్లు చట్టంగా మారిన తర్వాత ఉద్దేశ పూర్వకంగా హింస జరిగేలా చూస్తున్నారని మమతా బెనర్జీపై ఇప్పటికే దేశ వ్యాప్త విమర్శలు వస్తున్నాయి. వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఇప్పుడు అన్ని చోట్లా మతం మంట పెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం వక్ఫ్ బిల్లుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అది వక్ఫ్ బోర్డుల ఆస్తులను లాగేసుకోవడానికేనని రెచ్చగొడుతున్నారు. ఆ బిల్లుపై విస్తృతచర్చ జరిగితే ముస్లింలలో పేద వర్గాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే

అద్భుత అవకాశం అని అందరికీ తెలిసిపోతుంది. కానీ చర్చ జరగకుండా.. బీజేపీ మార్పు చేస్తోంది కాబట్టి అది తనపై చేస్తున్న కుట్రే అన్నట్లుగా ప్రచారం చేసుకుని సొంత వర్గాన్ని పణంగా పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పరుగులు పెడుతున్నారు ముస్లిం నేతలు, కాంగ్రెస్ నాయకులు! వక్ఫ్ చట్టంలో సవరణలు అద్భుతమైన సంస్కరణ. కానీ బీజేపీ చేసిందన్న కారణంగానే రెచ్చగొడుతున్నారు. భారతీయ జనతా పార్టీ ముస్లింలకు వ్యతిరేకం కాదు. ఆ విషయాన్ని ముస్లింలుకూడా క్రమంగా గుర్తిస్తున్నారు. యూపీలో వరుసగా విజయాలు సాధించడానికి, ముస్లింలు మెజారిటీగా ఉన్న నియోజకవర్గాల్లోనూ విజయం సాధించడానికి ఆయావర్గాల్లో వస్తున్న చైతన్యమే కారణం. వక్ఫ్ చట్టంలో మార్పులు సచార్ కమిటీ సూచించిన విధంగానే జరిగాయి. వక్ఫ్ బోర్డుల్లో సంస్కరణలు అవసరమని సచార్ కమిటీ సూచించింది, ఎందుకంటే వక్ఫ్ బోర్డుల ఆధీనంలోని ఆస్తుల నుండి వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంది. మతపరమైన వక్ఫ్ బోర్డు ఆస్తుల్లో అవినీతి, దుర్విని యోగాన్ని అరికట్టడానికి వక్ఫ్ బోర్డు సవరణ చట్టం 2025 తీసుకు వస్తున్నామని కేంద్రం స్పష్టంగా చెప్పింది. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఇప్పటి వరకూ ఎన్నో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి. అలాగే ఏ ఆస్తినైనా వక్ఫ్ ఆస్తిగా ప్రకటించుకునే పరిస్థితి ఉండేది. దీనివల్ల సమస్యలు వచ్చేవి. వక్ఫ్ బోర్డులకు ఏకపక్ష అధికారాలను ఇచ్చే నిబంధన సెక్షన్ 10ని రద్దు చేయడంతో మతపరమైన ఆస్తుల దుర్వినియోగం తగ్గుతుంది. ఈ చట్టం లక్ష్యం వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, పరిరక్షణ. డిజిటలైజేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియల ద్వారా ఆస్తుల దుర్వినియోగాన్ని తగ్గించి, వాటిని మరింత సమర్థవంతంగా మసీదులు, మదర్సాలు, ఆస్పత్రులు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఉపయోగించవచ్చు. దీనివల్ల పేద ముస్లిములకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయి. వక్ఫ్ ఆస్తులపై ఆక్రమణలు దశాబ్దాలుగా ఒక పెద్ద సమస్యగా ఉన్నాయి.




ఈ బిల్లు జిల్లా కలెక్టర్లు లేదా ఇతర అధికారుల ద్వారా సర్వేలను నిర్వహించి, ఆక్రమణలను తొలగించేం దుకు చర్యలు తీసుకోవచ్చు. దీనివల్ల వక్ఫ్ ఆస్తులు తిరిగి సమాజ ప్రయోజనాల కోసం ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ చట్టం ద్వారా వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులను చేర్చడం బోహ్రా, అఘాఖానీ వంటి ఇతర ముస్లిం ఉపవర్గా లకు ప్రాతినిధ్యం ఇవ్వడం వంటి నిబంధ నలు ఉన్నాయి. ఇది వక్ఫ్ నిర్వహణలో సమ్మిళిత విధానాన్ని ప్రోత్సహించి, అందరి ప్రయోజనాలను పరిరక్షించవచ్చు. కానీ ఈ నిబంధనను కాంగ్రెస్ పార్టీ, మజ్లిస్‌కు చెందిన నేతలు ఇతర మతాల వారికి అందులో అవకాశం ఇస్తారన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. వక్ఫ్ ఆస్తులపై వివాదాలు కోర్టు కేసులు గణనీయంగా తగ్గించేందుకు ఈ చట్టాన్ని ఉద్దేశించారు. స్పష్టమైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంటేషన్ ద్వారా, ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధత తొలగి, సమాజానికి మరింత స్థిరత్వం లభిస్తుంది. ఇది ముస్లిం వ్యతిరేక చట్టమని కొంత మంది ప్రచారం చేస్తున్నారు. కానీ న్యాయం కోసం, పారదర్శకత కోసం చేసిన సంస్కరణ. రాజకీయ పార్టీలు ముస్లింలను రెచ్చగొట్టడం వల్లనే ఎక్కువగా సమస్యలు వస్తున్నాయి. వక్ఫ్ చట్టంలో సవరణలు రాజ్యాంగ విరుద్ధమని తెలుగు రాష్ట్రాల నుంచి ఓవైసీ, వైఎస్ఆర్సీపీ కోర్టులకు వెళ్లాయి. కానీ వారు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా వక్ఫ్ఆస్తులను అన్యాక్రాంతం చేశారు. ఈ విషయాన్ని మాత్రం బయటకు రానివ్వడం లేదు. ఒవైసీ ముస్లిం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదు. వైసీపీ కూడా అంతే. దేశ వ్యాప్తంగా ముస్లింల కోసం పోరాడుతున్నామని చెబు తున్న పార్టీలు.. ఆయా వర్గాలను పైకి రాకుండా చేసేందుకు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునేందుకు మాత్రమే రాజకీయం చేస్తున్నాయి.

వక్ఫ్ ఆస్తుల్ని ఇప్పుడు ముస్లిం పెద్దలు కొంత మంది దోపిడీ చేస్తున్నారు. 2013లో కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టంలో తీసుకు వచ్చిన సవరణలు లెక్కలేనన్ని సమస్యలు తెచ్చిపెట్టాయి. ఈ సవరణ ద్వారా వక్ఫ్‌బోర్డులకు ఆస్తులపై నియంత్రణ, యాజమాన్యం, వివాదాస్పద ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకునే అధికారం ఇచ్చారు. ఈ సవరణలు వక్ఫ్ బోర్డులకు ఏ ఆస్తినైనా "వక్ఫ్ ఆస్తి"గా ప్రకటించే హక్కును కల్పించాయి, ఇది చట్టపరమైన వివాదాలకు దారితీసింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాలను పరిష్కరించేందుకు వక్ఫ్ ట్రిబ్యునల్ల అధికారాలు పెంచారు. ఈ ట్రిబ్యునల్ల తీర్పులు సాధారణ కోర్టుల్లో సవాలు చేయడం అసాధ్యంగా మారింది. వక్ఫ్ బోర్డులు తమ అధికారాలను ఉపయోగించి వివాదాస్పద ఆస్తు

# జన్‌ధన్‌తో ఆర్థిక సమ్మిళితత్వం





ఆర్థిక సమ్మిళితత్వాన్ని (ఆర్థిక కార్యకలాపాలలో ప్రజలందరినీ భాగస్వాములను చేయడం) సాధించడానికి గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అది పెద్ద సవాలుగానే మిగిలిపోయింది. అనేక లాంఛనాలు పూర్తిచేయాల్సి రావడం, ప్రజల్లో అవగాహన లేకపోవడం, బ్యాంకు ఖాతాలో కనీస నిల్వ నిబంధనలు కారణంగా, ప్రత్యేకించి గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలలో ఆర్థిక సమ్మిళితత్వం సాధన లక్ష్యం నెరవేరలేదు. ఈ అడ్డంకులను అధిగమించి, సార్వత్రిక ఆర్థిక సమ్మిళితాన్ని సాధించే లక్ష్యంతో నరేంద్రమోడీ ప్రభుత్వం 2014 ఆగస్టు 28న ప్రధాన మంత్రి జన్ధన్ యోజన (పీఎంజేడీవై)ను ప్రారంభించింది.బ్యాంకు ఖాతా లేని వ్యక్తులు కనీసనిల్వ అవసరం లేకుండా ఏ బ్యాంకులోనైనా ప్రాథమిక పొదుపు ఖాతా తెరవడానికి ఈ పథకం అనుమతిస్తుంది. 2015 జనవరి నాటికి 12.5 కోట్ల ఖాతాలు తెరవగా, 2025 జనవరి నాటికి మొత్తం ఖాతాల సంఖ్య 54.5 కోట్లకు చేరుకుంది. ఈ వేగవంతమైన విస్తరణ పొదుపు, నగదు బదిలీ, రుణాలు, పెన్షన్, బీమా సేవలకు లభ్యతను పెంచి అందరికీ బ్యాంకింగ్ సేవలను చౌకగా అందుబాటులోకి తెచ్చింది.

కొంతమంది అనేక ఖాతాలను కలిగి ఉన్నందున, బ్యాంకింగ్ సేవల పురోగతిని అర్థం చేసుకోవడానికి కుటుంబాలు లేదా బ్యాంకుఖాతాలు ఉన్న వ్యక్తుల నిష్పత్తిని పరిశీలించడం అవసరం. ఈ విశ్లేషణ చాలా ముఖ్యమైనది, ఎందుకంటే బ్యాంకింగ్ సేవల లభ్యతలో తీవ్రమైన అంతరాలు ఉండవచ్చు. ఇంటి సభ్యులందరికీ ఖాతాలు ఉండవచ్చు లేదా ఎవరికీ లేకపోనూవచ్చు. జాతీయ నమూనా సర్వే సంస్థ (ఎన్ఎస్ఎస్ఓ) సమాచారం ప్రకారం కనీసం ఒక బ్యాంకు ఖాతా ఉన్న కుటుంబాల నిష్పత్తి 2013లో 68.8 శాతం ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 2019 నాటికి 97.8 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 79.5 శాతం నుంచి 96.9 శాతానికి పెరిగింది. 2019 నాటికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతా సదుపాయం అందరికీ అందుబాటులోకి వచ్చిందని ఇది సూచిస్తుంది. ముఖ్యంగా 2013-2019 మధ్య కాలంలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో అంతర్రాష్ట్ర అసమానతలు కూడా తొలగిపోయాయి. 2019 నాటికి ప్రతి రాష్ట్రంలో 95 శాతానికిపైగా గ్రామీణకుటుంబాలకు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. బ్యాంకింగ్ సేవల్లో గణనీయమైన పెరుగుదలకు ప్రధానమైన పీఎంజేడీవై పథకం కారణమని చెప్పవచ్చు.

## రాష్ట్రాల మధ్య తగ్గిన అసమానతలు

ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, అస్సాం రాష్ట్రాల ప్రజలకు ఈ పథకం ఎంతో మేలుచేసింది. ప్రాథమిక బ్యాంకింగ్ సేవలు పరిమితంగా అందుబాటులో ఉన్న, ప్రధానంగా గ్రామీణ జనాభాను కలిగి ఉన్న ఈ రాష్ట్రాల్లో బ్యాంకు ఖాతాలుఉన్న గ్రామీణ కుటుంబాల శాతం గణనీయంగా పెరిగింది. ఉదాహరణకు 2013 -2019లో బీహార్ 55.1 శాతం పాయింట్లు, జార్ఖండ్ 47.9 శాతం పాయిం ట్లు, పశ్చిమ బెంగాల్ 43.4 శాతం పాయింట్లు, ఒడిశా 38.4 శాతం పాయింట్లు, ఛత్తీస్‌గఢ్, 38.3 శాతం పాయింట్లు, మధ్యప్రదేశ్ 38 శాతం పాయింట్లు, అస్సాం 37.1 శాతం పాయింట్ల వృద్ధిని నమోదు చేశాయి. పీఎంజేడీవై నుంచి పట్టణ రంగం కూడా గణనీయంగా ప్రయోజనం పొందింది. 2019 నాటికి, అన్ని రాష్ట్రాలు పట్టణ కుటుంబాలలో 90 శాతానికి పైగా బ్యాంకింగ్ సదుపాయాలను పొందాయి. ఒక్క కేరళ మాత్రం 2013 నాటికి పూర్తి స్థాయి బ్యాంకింగ్ సదుపాయాలను పొందింది. సంపన్న రాష్ట్రాలు, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాల మధ్య బ్యాంకింగ్ సదుపాయాల లభ్యతలో అంతరాన్ని పూడ్చడంలో పీఎంజేడీవై కీలక పాత్ర పోషించిందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

## ఆర్థిక సమ్మిళితత్వం

వ్యక్తిగత స్థాయిలో బ్యాంకింగ్ సేవల విషయానికి వస్తే, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలు దాదాపు సమానంగా అందుబాటులో ఉ




న్నాయని ఎన్ఎస్ఎస్ సర్వే వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాలలో 84.4 శాతం మంది, పట్టణ ప్రాంతాల్లో 85.2 శాతం మంది కనీసం ఒక బ్యాంకు ఖాతాను కలిగి ఉన్నారు. 2021 నాటికి బ్యాంకు ఖాతాలు కలిగిన వ్యక్తుల నిష్పత్తి 89.4 శాతానికి పెరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో 89.3 శాతం, పట్టణ ప్రాంతాల్లో 89.6 శాతం ఉందని ఎన్ఎస్ఎస్ సర్వే వెల్లడించింది. 2023 నాటికి ఈ సంఖ్య 94.6 శాతానికి పెరిగింది. ఈ పెరుగుదల గ్రామీణ ప్రాంతాల్లో 94.6 శాతం కాగా, పట్టణ ప్రాంతాలలో 94.4 శాతంగా ఉంది. ఈ నిష్పత్తి పురుషులకు 96.2 శాతం, మహిళలకు 92.8 శాతంగా ఉంది. అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో చండీగఢ్ 100 శాతం బ్యాంకు ఖాతా కవరేజీని సాధించింది. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 21 రాష్ట్రాల్లో 95 శాతానికి పైగా బ్యాంకు ఖాతాలు ఉండగా, కేవలం ఆరు రాష్ట్రాల్లోనే 90 శాతం కంటే తక్కువ కవరేజీ ఉంది. ఈ గణాంకాలు వ్యక్తిగత స్థాయిలో భారతదేశంలో సాధించిన సార్వత్రిక ఆర్థిక సమ్మిళితాన్ని నొక్కిచెబుతున్నాయి.

## గణనీయమైన విజయాలు

పీఎంజేడీవై కింద డిపాజిట్లు 2015 మార్చిలో రూ. 15,670 కోట్ల నుంచి 2024 మార్చి నాటికి రూ.2,32,502 కోట్లకు పెరిగాయి. ప్రతి ఖాతా సగటు డిపాజిట్ రూ.1,065 నుండి రూ.4,467 కు పెరిగింది. వీసా, మాస్టర్ కార్డ్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలకు ప్రత్యామ్నాయంగా దేశీయ పేమెంట్ నెట్వర్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా 2024 డిసెంబర్ నాటికి పీఎంజేడీవై పథకం కింద 37 కోట్లకు పైగా రూపే డెబిట్ కార్డులను జారీ చేసింది. రూపే పీఎంజేడీవై డెబిట్ కార్డుదారులకు ప్రమాదవశాత్తు మరణం లేదా అంగవైకల్యానికి రూ.2 లక్షల వరకు బీమా సదుపాయం లభిస్తుంది.

జన్ ధన్ పథకం కేవలం పొదుపు లేదా డిపాజిట్లకు మాత్రమే పరిమితం కాదు. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు సామాన్యుడికి ఇది సాధికారత కల్పించింది. 2018-19లో 2,338 కోట్లుగా ఉన్న డిజిటల్ లావాదేవీల సంఖ్య 2023-24 నాటికి 16,443 కోట్లకు పెరిగింది. పీఎంజేడీవై ఖాతాల ద్వారా రూ.34 లక్షల కోట్ల ప్రత్యక్ష ప్రయోజన (నగదు) బదిలీలు జరిగాయి. ఇది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా నిధులను బదిలీ చేయడం ద్వారా దేశంలో ప్రభుత్వ పథకాల అమలులో లీకేజీలను నివారిస్తుంది. పొదుపును సులభతరం చేయడంతో పాటు, పీఎంజేడీవై అధికారిక ఆర్థిక చరిత్రలేని వ్యక్తులకు రుణ లభ్యతను అందించింది. తమ పొదుపు విధానాలను, పద్ధతులను చూపించి ఖాతాదారులు ఇప్పుడు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందవచ్చు. ఉదాహరణకు, ముద్రా రుణాల మంజూరు 2018-19 నుంచి 2023-24 వరకు 9.8 శాతం సంచిత వార్షిక రేటులో పెరిగాయి. ఇలా రుణ సదుపాయాలు పెరగడం పెనుమార్పులకు దారితీస్తుంది. ఎందుకంటే ఇది వ్యక్తులు తమ ఆదాయాలను పెంచుకునే శక్తిని ఇస్తుంది.

## డిజిటల్ అంతరం

నగదు రహిత ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి, నల్లధనం, అవినీతిని తగ్గించడానికి అవసరమైన ఆన్లైన్ బ్యాంకింగ్ లావాదేవీలను సాంకేతిక పరిజ్ఞాన విస్తృత వినియోగం గణనీయంగా ప్రోత్సహించింది. ఎన్ఎస్ఎస్ సర్వే ప్రకారం 15ఏళ్లు పైబడిన వారిలో 37.8 శాతం మంది ఆన్లైన్ బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించగలుగుతున్నారు. అయితే ఈ విషయంలో స్త్రీలు, పురుషుల మధ్య అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 25.2 శాతం మంది మహిళలు, 47.1 శాతం మంది పురుషులు ఆన్లైన్ బ్యాంకింగ్ చేయగలరు. గ్రామీణ ప్రాంతాలతో (30 శాతం) పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ ప్రావీణ్యం (50.6 శాతం) కనిపించింది. ఎన్ఎస్ఎస్ సర్వే ఆన్లైన్ బ్యాంకింగ్ సామర్థ్యాలలో రాష్ట్రాల మధ్య కూడా గణనీయమైన అసమానతలను వెల్లడించింది. చండీగఢ్, తెలంగాణ రాష్ట్రాల్లో 60 శాతానికి పైగా ఆన్లైన్ బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించగల సామర్థ్యం ఉండగా, పలు రాష్ట్రాలు 30 శాతం కంటే తక్కువ శాతంతో గణనీయంగా వెనుకబడి ఉన్నాయి. ఉదాహరణకు త్రిపురలో 12.8 శాతం, మేఘాలయలో 17.9 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 19.1 శాతం, పశ్చిమ బెంగాల్లో 21.5 శాతం, ఉత్తరప్రదేశ్లో 24.4 శాతం, అస్సాంలో 27 శాతం, జార్ఖండ్‌లో 27.4 శాతం, ఒడిశాలో 29.2 శాతం, గుజరాత్లో 29.7 శాతం, మధ్యప్రదేశ్లో 29.8 శాతం మంది మాత్రమే ఆన్లైన్ బ్యాంకింగ్ సామర్థ్యం కలిగి ఉన్నారు. ఇది డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతలో అసమానతలను తెలియజేస్తుంది.

# వక్ఫ్ ఆస్తుల భద్రతకే చట్ట సవరణ బిల్లు



వక్ఫ్ (సవరణ) బిల్లుకు మద్దతుగా ఈ వ్యాసాన్ని బిజెపి 'అధికార ప్రతినిధిగానే కాకుండా షియా ఆగాఖని వర్గానికి చెందిన వాడిగా కూడా రాస్తున్నాను. 1995, 2013లలో వక్ఫ్ చట్టాల ద్వారా ప్రభుత్వాలు సృష్టించిన వక్ఫ్ సంస్థ భూకబ్జా ధోరణులకు తీవ్రంగా బలైపోయిన వారిలో ఈ వర్గం కూడా ఉంది. తాజ్ మహల్, ఒక రైతు భూమి, సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం, 1,500 సంవత్సరాల పురాతన హిందూ ఆలయం వంటి వివిధ రకాల ఆస్తులపై హక్కులు క్లెయిమ్ చేయడానికి గతంలో చట్టాల సవరణ ద్వారా వక్ఫ్ బోర్డులకు అసాధారణ అధికారాలను ఇచ్చారు. పలు ప్రముఖ దర్గాలు కూడా వక్ఫ్ బోర్డుల కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో అజ్మీర్ దర్గా షరీఫ్ ప్రముఖులు వక్ఫ్ సంస్కరణలకు మద్దతుగా నిలిచారు. అందువల్ల వక్ఫ్ బోర్డులను పారదర్శకమైన, బాధ్యతాయుతమైన, సహేతుకమైన రాజ్యాంగ చట్రంలోకి తీసుకురావడం హిందూ వర్సెస్ ముస్లిం సమస్య కానే కాదు. అది బిజెపి ప్రత్యర్థులు చిత్రీకరిస్తున్నట్టు 'హిందుత్వ ప్రాజెక్టు' అంతకంటే కాదు. ఇది గతంలో జరిగిన ఉల్లంఘనలను సరిదిద్దే ప్రయత్నం మాత్రమే. వాస్తవానికి 2006 సచార్ కమిటీ నివేదిక, 2008లో వక్ఫ్ పై జేపీసీ నివేదిక (రెండూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో జరిగినవే) వక్ఫ్ రికార్డుల నిర్వహణ, డిజిటలైజేషన్‌ను సిఫార్సు చేశాయి. వక్ఫ్ బోర్డులలో మరిన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా (సమ్మిళితత్వం) సభ్యుల నియామకాలు ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. వజల నిర్వహణలో ముస్లిమేతర సాంకేతిక నిపుణులను భాగస్వాములను చేయాలని, ముతావలిల (వక్ఫ్ సంరక్షకులు) జవాబుదారీతనం ఏ మేరకో నిర్ణయించాలని, వక్ఫ్‌ను ఆర్థిక ఆడిట్ పరిధిలోకి తీసుకురావాలని, వక్ఫ్ ఆస్తుల అనధికారిక వినియోగానికి, అన్యాక్రాంతానికి పాల్పడే వారికి శిక్షలు విధించాలని ఈ నివేదికలు సిఫార్సు చేశాయి.

దేశంలో మూడో అతిపెద్ద భూయజమానులుగా ఉన్నప్పటికీ వక్ఫ్ ఆస్తుల ద్వారా ఏటా రూ.200 కోట్ల లోపు మాత్రమే ఆదాయం లభించడం పట్ల సచార్ కమిటీ ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఏడాదికి కనీసం రూ.12,000 కోట్ల వరకు ఆదాయం రావాలని నివేదిక పేర్కొంది. కాబట్టి ముస్లిం సమాజంలోని అత్యంత నిరుపేదవర్గాలకు,ముఖ్యంగా పస్మాండాలకు (ముస్లింలలో నిమ్న వర్గాలు) న్యాయం చేయడం, వక్ఫ్ ఆస్తుల ప్రయోజనాలను వారికి అందించడంపై చర్చ జరగాలి. దురదృష్టవశాత్తు కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, ఆర్జేడీ, ఎంఐఎం, తృణమూల్ కాంగ్రెస్ సహా చాలా ప్రతిపక్ష పార్టీలు సంస్కరణలను వ్యతిరేకించాయి. వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ఇది ముస్లింల మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని, ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకునే అధికారం పార్లమెంటుకు లేదని వారి మొదటి వాదన. అలాంటప్పుడు 1954, 1995 వక్ఫ్‌చట్టాలు, 2013 వక్ఫ్ సవరణ చట్టం నిబంధనలు రాజ్యాంగబద్ధం ఎలా అవుతాయి? సయ్యద్ ఫజల్ పూకోయా తంగల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ ఓఆర్ఎస్, హఫీజ్ మహ్మద్ జాఫర్ అహ్మద్ వర్సెస్ యూపీ సెంట్రల్ సున్నీ బోర్డ్


**షెహజాద్ పూనావాలా,**
**భాజపా జాతీయ**
**అధికార ప్రతినిధి**




ఆఫ్ వక్ఫ్, లక్నోతో సహా పలు కేసుల్లో న్యాయస్థానాలు వక్ఫ్ బోర్డులు చట్టబద్ధ మైన సంస్థలు అని తేల్చాయి.

ఉమ్మడి జాబితా (జాబితా 3 ) అంశం 28 "ధార్మిక సంస్థలు, దాతృత్వ సంస్థలు, ధర్మాదాయ సంస్థలు, మతపరమైన సంస్థలు" గురించి వివరిస్తుంది. వక్ఫ్ వంటి అంశాలపై చట్టాలు చేసే అధికారం కేంద్రానికి, రాష్ట్రాలకు ఉంటుంది. మసీదులు, శ్మశానాలు లాక్కుని వాటిపై పాలనా నియంత్రణను ఏర్పాటు చేయడానికి వక్ఫ్ సవరణలు రూపొందించారనేది మరో వాదన. ఇది పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) పై జరుగుతున్న ప్రచారాన్ని పోలి ఉంది. సీఏఏను నోటిఫై చేసి ఏడాది దాటింది. దీనివల్ల ఇప్పటివరకు ఏ ఒక్క భారతీయ ముస్లిం కూడా తన పౌరసత్వాన్ని కోల్పోలేదు. ఈ బిల్లు గడచిన కాలానికి వర్తించదు. బిల్లులోని నిబంధనలకు ప్రతిపక్షాల తప్పుడు భాష్యాలు ఇస్తున్నాయి. బిల్లుపై మరో విమర్శ ముస్లిమేతరులను చేర్చడం వక్ఫ్ వ్యవహారాల్లో ఒక తీవ్రమైన జోక్యం అని. అయితే

వక్ఫ్ ఒక చట్టబద్ధమైన సంస్థ, మతపరమైన సంస్థ కాదు, అనేక దేవాలయ బోర్డుల్లో కూడా హిందూయేతరులు ఉంటారు. ముస్లిమేతరులు ఒక నిర్దిష్ట మసీదు నిర్వహణ కమిటీలో భాగం కావాలని ఈ బిల్లు చెప్పడం లేదు, అందుకు బదులుగా, వక్ఫ్ బోర్డుల నిర్వహణలో ఎంపీల వంటి ఎన్నికైన అధికారుల పాత్రను ఇది ప్రతిపాదిస్తుంది.

వక్ఫ్ సంస్కరణను ఇష్టంలేని ముస్లిం సమాజం నెత్తి పై బలవంతంగా రుద్దుతున్నారని సందేహవాదులు ఆరోపి స్తున్నారు. అయితే సంస్కరణల





పై 1976 నుంచే చర్చ నడుస్తోంది. 36 సమావేశాలు, 111 గంటల చర్చల అనంతరం జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీ పలు ముస్లిం సంఘాల అభిప్రాయాలను విని రూపొందించింది. ఈ బిల్లును కేవలం 'బహుమత్' (మెజారిటీ) ద్వారా ఆమోదించడం ప్రభుత్వ ఉద్దేశం కాదు, విస్తృతమైన 'సర్వినత్' లేదా ఏకాభి ప్రాయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రతిపాదిత చట్టం ప్రకారం ఆస్తుల రిజిస్ట్రేషన్, ఆడిట్లు, వివాదాలు, కేసులతో సహా వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించి ఒక పోర్టల్ ఉంటుంది. కనీసం ఐదేళ్లు ముస్లిం మతవిశ్వాసాలను పాటించిన ముస్లింలు మాత్రమే తమ ఆస్తులను వకకు ధారాదత్తం చేయవచ్చు. 2013కు ముందు ఉన్న ఈ నిబంధనను కొత్త బిల్లులో పునరుద్ధరించారు. వివాదాస్పద లేదా ప్రభుత్వ భూమిగా గుర్తిస్తే తప్ప ఇప్పటికే రిజిస్టర్ అయిన భూములు వక్ఫ్ వద్దే ఉంటాయి. మహిళలకు సరైన, న్యాయమైన వారసత్వం లభిస్తుంది.

వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథల కోసం ప్రత్యేక నిబంధనలు ఉంటాయి. ముతావలీలు 6 నెలల్లోగా ఆస్తి వివరాలను పోర్టల్లో నమోదు చేయాలి. వివాదాలు తలెత్తితే కలెక్టర్ కంటే ఎక్కువ హోదా కలిగిన వారు వక్ఫ్ ఆస్తులుగా పేర్కొంటున్న ప్రభుత్వ ఆస్తులపై దర్యాప్తు చేస్తారు. ఈ బిల్లు వివాదాస్పద సెక్షన్ 40ని తొలగించి ఏకపక్షంగా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకుండా నిరోధిస్తుంది. ఈ సంస్కరణ వాస్తవానికి రెండు 'ఎస్'లు– 'సంవిధానిక్ ప్రక్రియ', 'సామాజిక న్యాయం'కు సంబంధించింది. విచిత్రమే మిటంటే ఈ విలువలకు కట్టుబడి ఉన్నామని చెప్పుకునే వారు ఇప్పుడు ఈ సంస్కరణను వ్యతిరేకిస్తున్నారు..

## జన్‌ధన్ యోజన

అసమానతలను తెలియజేస్తుంది. డిజిటల్ అంతరాన్ని తొలగించేందుకు నిర్దిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా నొక్కి చెబుతుంది.

### భవిష్యత్ ప్రణాళిక

పీఎంజేడీవై బ్యాంకింగ్ సదుపాయాల లభ్యతను గణనీయంగా విస్తరించింది. దాదాపు ప్రతి కుటుంబానికి కనీసం ఒక బ్యాంకు ఖాతా ఉంది. అయితే, గ్లోబల్ ఫైండెక్స్ డేటాబేస్ 2021 ప్రకారం భారతదేశంలో 35 శాతం ఖాతాలు క్రియారహితంగా (ఎటువంటి లావాదేవీలు లేకుండా) ఉన్నాయి. 2023లో ప్రచురించిన ఒక అధ్యయన పత్రంలో అఖండ జె తివారీ, గ్రాహం ఎ ఎట్ అనేవారు ఒకటికి మించి పీఎంజేడీవై ఖాతాలను తెరవడం ఇందుకు ఒక ప్రధాన కారణంగా గుర్తించారు. అయితే మాన్యులా గుంథర్ 2017 అధ్యయనం పీఎంజేడీవై ఖాతాదారులలో 51 శాతం మందికి సాధారణ ఖాతాలు కూడా ఉన్నాయని పేర్కొంది.

ఖాతాల సంఖ్య పెరిగినప్పటికీ, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీల కోసం ఖాతాలను ఉపయోగించడంలో సవాళ్లు ఉన్నాయి. రాష్ట్రాల మధ్య అసమానతలు డిజిటల్ లావా దేవీల సామర్థ్యాలను ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాల్లో మెరుగుపరచాల్సిన అవసరాన్ని చూపుతున్నాయి. ప్రజల్లో అవగాహన కల్పించడం, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక సాంకేతిక సంస్థలతో భాగస్వామ్యాలు, ప్రోత్సాహకాలు వంటివి ఇందుకు సహాయపడతాయి. భారత్లో ఆర్థిక సమ్మిళితత్వం ఆర్థిక వృద్ధిని నడిపించడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించనుంది. నిష్క్రియాత్మకత మూల కారణాలను పరిష్కరించడం ద్వారా, డిజిటల్ లావాదేవీలలో పాల్గొనే నైపుణ్యాలతో వ్యక్తులకు సాధికారత కల్పించడం ద్వారా, దేశం దాని సమ్మిళిత బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీయవచ్చు. తద్వారా మరింత ఎక్కువ ఆర్థిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి, ఆర్థిక అభివృద్ధి అనే విస్తృత లక్ష్యాన్ని సాధించగలుగుతుంది.

# బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ సదస్సు




బంగాళాఖాత ప్రాంత దేశాలమధ్య వివిధ రంగాల్లో ఆర్థిక, సాంకేతిక సహకార సాధనా సంస్థను 'బిమ్ స్టెక్ ' గా వ్యవహరిస్తున్నారు. 1997లో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్‌లతో ఇది ఏర్పడింది. ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లో పెను భూకంపం సంభవించిన కొద్దిరోజులకే థాయి ప్రభుత్వం ఆరో 'బిమ్‌స్టెక్' శిఖరాగ్ర సభను నిర్వహించి, సానుకూల ఫలితాలు సాధించింది. ప్రాంతీయ సహకార సాధనకు ప్రపంచంలో ఇతర కూటముల మాదిరిగా దక్షిణాసియాలోనూ 'సార్క్' ఉంది. అయితే, భారత్–పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతల వల్ల అది సజావుగా నడవడం లేదు. పాక్‌తో ఉన్న వైరం వంటిది భారత్‌కు తూర్పు దేశాలతో లేదు. 'బిమ్‌స్టెక్' ఈ దేశాల మధ్య సహకార వృద్ధికి వేదిక అవుతోంది.

### వాణిజ్య భద్రతకు...

బంగాళాఖాతం వెంబడి భారత్‌కు 6,500 కిలోమీటర్ల తీరం ఉంది. ఈ సముద్రతీర దేశాలతో పాటు ఆగ్నేయాసియా ప్రాంతాలతో ఆర్థిక, వ్యాపార, సహకార సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. ఆగ్నేయాసియా దేశాల సంఘం(ఆసియాన్) సమావేశాల్లో భారత్ వ్యూహాత్మక భాగస్వామి హోదాలో పాల్గొంటోంది. ప్రపంచ వాణిజ్యంలో 33శాతం బంగాళాఖా




తం గుండానే జరుగుతోంది. నౌకల్లో కంటైనర్ల ద్వారా జరిగే వాణిజ్యంలో 50 శాతం ఈ సముద్రం గుండానే నడుస్తోంది. కాబట్టి ఈ వాణిజ్యానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవడం, సముద్ర దొంగల ఆటకట్టించడం చాలా ముఖ్యం. కొన్ని సైబర్ నేర ముఠాలు భారతీయ సాఫ్ట్వేర్ నిపుణులను ప్రలోభపెట్టి మయన్మార్ – థాయి సరిహద్దులకు రప్పించి అక్కడి అక్రమ క్యాసినోలు, సైబర్ నేరాల కేంద్రాల్లో బంధించి పనిచేయిస్తున్నాయి. ఇటీవల థాయ్‌లాండ్ ప్రభుత్వ సహకారంతో 283 మంది భారతీయ సాఫ్ట్వేర్ సిబ్బందిని విడిపించి స్వదేశానికి తిరిగి రప్పించగలిగారు. ఇలాంటి నేరాలతో పాటు సముద్ర బందిపోట్ల ఆగడాలను అరికట్టి బంగాళాఖాత తీరంలోని దేశాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం గురించి 'బిమ్ క్' జాతీయ భద్రతా సంస్థల అధిపతులు చర్చలు జరిపారు.

### బ్యాంకాక్ విజన్-2030

ఇండియా పొరుగు రాజ్యాలైన మయన్మార్, బంగ్లాదేశ్లలో చైనా ఆర్థికంగా పట్టు పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో 'బిమ్‌స్టెక్ దేశాలతో భారత్ ఆర్థికంగానే కాకుండా అన్ని రంగాల్లో సహకార భాగస్వామ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి కేంద్రీకరించింది. పైగా 'బిమ్ స్టెక్ దేశాలతో భారత్‌కు సాంస్కృతికంగా సన్నిహిత బంధం ఉంది. మయన్మార్, థాయ్‌లాండ్‌లో నుంచి బౌద్ధ పర్యాటకులు మన దేశంలోని బోధ్ గయ తదితర క్షేత్రాల సందర్శనకు వస్తుంటారు. కొవిడ్ వ్యాపించినప్పుడు 'బిమ్‌స్టెక్ దేశాలకు భారత్ భారీగా టీకాలు సరఫరా చేసింది. ఈ దేశాల మధ్య విద్యార్థుల మార్పిడి ఎక్కువే. 'బిమ్ స్టెక్' దేశాలకు ఇండియా ప్రధాన వాణిజ్య భాగస్వామి కూడా. సభ్యదేశాల నడుమ ఆర్థిక, వ్యాపార సంబంధాల పెంపునకు 'బిమ్‌స్టెక్ ' ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేసి శిఖరాగ్ర సభలను నిర్వహించాలని భారత్ ప్రతిపాదించింది. 'బిమ్ స్టెక్ దేశాలకు యూపీఐ అనుసంధానతను ఏర్పరచడానికి, డిజిటల్ ఆర్థిక మౌలిక వసతులను అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. 'బిమ్‌స్టెక్' దేశాలు డాలర్లలో కాకుండా సొంత కరెన్సీలలోనే వ్యాపారం జరపడం ప్రయోజనకరమని ఆయన వ్యాఖ్యానించారు.

### ఈశాన్య భారత రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి

'బిమ్‌స్టెక్' సహకారం ఎంతో కీలకమవుతుంది. ఈశాన్య భారతాన్ని మయన్మార్, థాయ్లాండ్, నేపాల్ తదితర దేశాలతో రోడ్డు, రైలు, జలమార్గాలు, పైపులైన్లతో అనుసంధానించవచ్చు. ఇదే విషయాన్ని మన విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ 20వ 'బిమ్‌స్టెక్ మంత్రిత్వ స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. కానీ, ఈశాన్యంలో నెలకొన్న హింసాత్మక వాతావరణం ఈ లక్ష్య సాధనకు అడ్డంకిగా మారింది. ఈ పరిస్థితుల్లోనే 'బిమ్

# 21 సూత్రాల కార్యాచరణ ప్రణాళిక - ప్రధాని మోడీ




థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్లో జరిగిన 'బిమ్ స్టెక్' శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని శ్రీ నరేంద్రమోడీ పాల్గొన్నారు. బిమ్‌స్టెక్ దేశాల చెల్లింపు వ్యవస్థలతో భారత యూపీఐని అనుసంధానించాలని ఆయన ప్రతిపాదించారు. దీనిద్వారా సభ్య దేశాల మధ్య పర్యాటకాభివృద్ధితో పాటు వాణిజ్యం, పరిశ్రామిక రంగాలకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బ్యాంకాక్‌లో ఏప్రిల్ 4న నిర్వహించిన 6వ బిమ్‌స్టెక్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేయస్సును మరింత మెరుగుపరచడానికి ఈ ఫోరం ఒక ముఖ్యమైన వేదికగా మోడీ అభివర్ణించారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం అత్యవసరమని, దీనికోసం 21 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదిస్తున్నానని అన్నారు. దీనిలో భాగంగా బిమ్‌స్టెక్ దేశాలకు చెందిన 300మంది యువతకు భారత్‌లో ఏటా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఐటీరంగ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకొని ఈ వేదికను సాంకేతికంగా బలోపేతం చేద్దామని మోదీ పిలుపునిచ్చారు. సభ్య దేశాల మధ్య వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి బిమ్‌స్టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేయాలని, వార్షిక వ్యాపార సదస్సులు నిర్వహించడంతో పాటు స్థానిక కరెన్సీలో వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. విపత్తు నిర్వహణ, సహాయ, పునరావాసంలో సహకారం దిశగా బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజార్టర్ మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బిమ్‌స్టెక్ పరిధిని, సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. సభ్య దేశాలకు మానవ వనరుల శిక్షణ, నానో ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు, రిమోట్ సెన్సింగ్ డేటా వినియోగం కోసం గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, నలంద యూనివర్సిటీల్లో బిమ్‌స్టెక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని, సభ్యదేశాలకు చెందిన దౌత్యవేత్తలకు ఏటా శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. యువత భాగస్వామ్యం కోసం ఈ ఏడాది బిమ్‌స్టెక్ యంగ్ లీడర్స్ సమ్మిట్ నిర్వహిస్తామని, బిమ్‌స్టెక్ హ్యాకథాన్, యంగ్ ప్రొఫెషనల్ విజిటర్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. కాగా, బంగాళాఖాతం ప్రాంతంలో భద్రత, సమ్మిళితత్వం పట్ల భాగస్వామ్య నిబద్ధతను సాకారం చేయడానికి బిమ్‌స్టెక్ సమావేశం బ్యాంకాక్ విజన్-2030ను ఆమోదించింది. థాయ్‌లాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఈ సదస్సుకు భారత్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంక, భూటాన్ దేశాధినేతలు హాజరయ్యారు.

స్టెక్ ' శిఖరాగ్ర సదస్సు మొదటిసారిగా బ్యాంకాక్ విజన్-2030 పత్రాన్ని ఆమోదించింది. థాయ్‌లాండ్ సింధుశాఖకు, బంగాళాఖాతానికి మధ్య, థాయి, మయన్మార్, భారత్‌ల మధ్య అనుసంధానాన్ని మరింత విస్తరించాలని ఈ పత్రం పేర్కొంటోంది.

### బంగ్లాదేశ్ కు హెచ్చరిక

షేక్ హసీనా పదవి కోల్పోయిన తరవాత భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు సజావుగా లేవు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ విధానాలు, ప్రకటనలు రెండు దేశాల మధ్య దూరం పెంచుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకాక్లో బంగ్లా ప్రతినిధుల విజ్ఞప్తిపై భారత ప్రతినిధి వర్గం విడిగా సమావేశమైంది. బంగ్లాదేశ్‌లో ఎవరు అధికారంలో ఉన్నా వారితో లాంఛనంగా దౌత్య సంబంధాలు కొనసాగిస్తామని భారత్ తెలిపింది. తన ఆర్థిక, వ్యూహపరమైన ప్రయోజనాలకు, బంగ్లాలోని మైనారిటీ వర్గాలను కాపాడుకోవడానికి అవసరమైతే కఠిన విధానాలను అనుసరించడానికీ వెనకాడబోమని భారత్ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్టే భారతీయ రేవుల నుంచి ఇతర దేశాలకు బంగ్లా సరకుల రవాణా హక్కును రద్దుచేసింది. మయన్మార్ సైనిక పాలకుడు మిన్ ఔంగ్ లైంగ్తోనూ మోడీ మాట్లాడారు. చర్చల ద్వారా ఆ దేశంలో త్వరగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలని సూచించారు. మయన్మార్‌లో శాంతి సుస్థిరతలు నెలకొంటే ఆ దేశం గుండా ఇతర ఆసియా రాజ్యాలతో భారత్‌కు శీఘ్ర అనుసంధానత ఏర్పడుతుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా సంక్షుభిత వాతావరణం నెలకొన్న దృష్ట్యా 'బిమ్‌స్టెక్ వంటి ప్రాంతీయ సహకార వేదికలకు ప్రాధాన్యం పెరిగింది. అవి శాంతి, అభివృద్ధి సాధనలో కీలక పాత్ర పోషించగలుగుతాయి. భారత్ తదితర దేశాలు ఈ వేదికల ద్వారా ప్రపంచ గతిని ప్రభావితం చేయగలుగుతాయి.

# మోడీ థాయ్‌లాండ్ పర్యటన



బిమ్‌స్టెక్ సమావేశంలో పాల్గొనేందుకు థాయ్ లాండ్ వెళ్లిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆదేశంలో రెండురోజులు పర్యటించారు. థాయ్ లాండ్ ప్రధాని పేటోంగ్‌జార్న్ షినవత్ర ఆహ్వానం మేరకు మోడీ థాయ్ పర్యటకు వెళ్లారు. పర్యట నలో భాగంగా తొలుత థాయ్ రాజధాని బ్యాంకాక్ లో అడుగుపెట్టారు. ప్రధానికి అక్కడి ఎయిర్పోర్ట్ ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా షినవ్రతతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ, భారత దేశం విస్తరణవాదం కాకుండా అభివృద్ధి వాదాన్ని విశ్వసిస్తుందని మోడీ అన్నారు. శతాబ్దాల నాటి ఇరుదేశాల సంబంధాలు మా లోతైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాల ద్వారా అనుసంధానించబడి ఉన్నాయి. బౌద్ధమత వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. ఆయుత య నుండి నలంద వరకు మేధావుల మార్పిడి జరిగింది. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగం అని మోడీ చెప్పారు.

## స్మారక స్టాంపు విడుదల

అలాగే 18వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా రూపొందించిన ఒకస్మారక స్టాంపును విడుదల చేసినందుకు థాయిలాండ్ ప్రభుత్వానికి మోడీ కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశ 'యాక్ట్ ఈస్ట్' విధానం, ఇండో–పసిఫిక్ దృక్పథం



లో థాయిలాండ్ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని. నొక్కి చెప్పారు. ఇరుదేశాలు స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత, నియమాల ఆధారిత క్రమాన్ని సమర్థిస్తాయన్నారు.. మేము విస్తరణవాదాన్ని కాదు, అభివృద్ధివాద విధానాన్ని నమ్ముతావమని మోడీ చెప్పారు. భారత్ – థాయ్‌లాండ్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. మార్చి 28న సంభవించిన భూకంపంలో మృతుల కుటుంబాలకు భారతీయుల తరఫున సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. అలాగే సైబర్ నేరాలకు గురైన భారతీయులకు మద్దతు ఇచ్చినందుకు థాయిలాండ్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మోడీకి ది వరల్డ్ టిపిటక ప్రదానం

సాంస్కృతిక, ఆధ్యాత్మిక దౌత్యం నేపథ్యానికి గుర్తుగా మోడీకి థాయ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ షినవత్ర "ది వరల్డ్ టిపిటక: సజాయ ఫొనెటిక్ ఎడిషన్"ను ప్రదానం చేశారు. టిపిటక (పాలీలో) లేదా త్రిపిటక (సంస్కృతంలో) అనేది 108 సంపుటాలతో కూడిన బుద్ధుని బోధనల గౌరవనీయమైన సంకలనం, ఇది ప్రధాన బౌద్ధ గ్రంథంగా పరిగణించ బడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్‌ను 2016లో రాజు భూమి బోల్ అదుల్యదేజ్, రాణి సిరికిట్ 70 సంవత్సరాల పాలనను స్మరించుకునేందుకు థాయ్ ప్రభుత్వం వరల్డ్ టిపిటక ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రచురించింది.



# ప్రధాని మోడీ శ్రీలంక పర్యటన - రక్షణ ఒప్పందం



ప్రధాని శ్రీ నరేంద్రమోడీ ఏప్రిల్ 5న శ్రీలంకలో పర్యటించారు. శ్రీలంక అధ్యక్షుడు శ్రీ అసుర కుమార దిసనాయకేతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్, శ్రీలంక తొలిసారి చరిత్రాత్మక రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. విద్యుత్, ఇంధనం, డిజిటల్ సహా ఏడు ప్రధాన అంశాలపైనా ఇరుదేశాల అధినేతల సమక్షంలో ఎంవోయూలు ఖరారయ్యాయి. అరబ్ ఎమిరెట్స్‌ను కూడా కలుపుకొని ట్రింకోమలీలో ఎనర్జీ హబ్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. భారత ప్రయోజనాలకు భిన్నంగా తమ భూభాగాన్ని వాడుకోనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు అసుర కుమార దిసనాయకే పునరుద్ఘాటించగా, శ్రీలంకకు ఢిల్లీ సాయం ఇకముందు కూడా కొనసాగుతుందని భారత్ ప్రధాని నరేంద్రమోడీ హామీ ఇచ్చారు. శ్రీలంకలోని తమిళ జాతీయులకు న్యాయం, గౌరవం దక్కాలని భారత్ బలంగా కోరుకుంటోందని లంక పాలకుల దృష్టికి ఆయన తెచ్చారు. రాజకీయ ప్రక్రియలో లంక తమిళులను భాగం చేస్తూ ప్రొవెన్షియల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించే అంశాన్ని ప్రస్తావించారు. లంక తూర్పు ప్రాంతాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం 2.4 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించారు. ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడటానికి గతంలో శ్రీలంకకు ఇచ్చిన రుణాలపై వడ్డీరేటును తగ్గిస్తున్నట్టు చెప్పారు. చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఇరువురు నేతలు మాట్లాడారు.

## పరస్పర ప్రయోజనాలు

ఇరుదేశాల రక్షణ ప్రయోజనాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని మోడీ స్పష్టం చేశారు. 2019లో ఉగ్రవాదదాడి, కొవిడ్ కాలం, ఇటీవలి ఆర్థిక సంక్షోభం.. ఇలా ప్రతి కష్టంలోనూ శ్రీలంకకు అండగా నిలిచామన్నారు. రక్షణ ఒప్పందంలో భాగంగా.. పరస్పర సహకారంతో కొలంబో రక్షణ సదస్సు నిర్వహించాలని, హిందూ మహాసముద్ర జలాల్లో రక్షణపరంగా కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ ఒప్పందంలో ఇదే కీలకమని చెప్పారు. భారత ప్రయోజనాలకు దిసనాయకే పెద్ద పీట వేయడం సంతృప్తి కలిగిస్తోందని మోడీ అన్నారు. కాగా, గ్రిడ్‌ల అనుసంధానంతో పవర్ ట్రేడ్‌కు ఊపు తీసుకువచ్చే ఎంవోయూపై నేతలు సంతకం చేశారు. శ్రీలంకతో డిజిటల్ సొల్యూషన్స్‌ను పంచుకోవాలని భారత్ నిర్ణయించింది. శ్రీలంక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ, 'పొరుగుదేశమే ఫస్ట్' పాలసీని, మహాసాగర్ విజన్‌ను మోడీ ప్రకటించారు. లంక రాజధానిలోని ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద శ్రీలంక ప్రభుత్వం ఆయనకు ఘనస్వాగతం పలికింది.



## మిత్ర విభూషణ' అవార్డు ప్రదానం

శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అక్కడి ప్రభుత్వం 'మిత్ర విభూషణ' అవార్డును ప్రదానం చేసింది. విదేశీ అధినేతలకు శ్రీలంక ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారం ఇది. ఈ పురస్కారానికి మోడీ పూర్తిగా తగినవారని అధ్యక్షుడు దిసనాయకే కొనియాడారు. దీనిని తాను వ్యక్తిగతంగా కాకుండా, 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తానని మోడీ తెలిపారు. బౌద్ధ వారసత్వాన్ని కలిసి పంచుకోవడం, సౌభాగ్యం, విలువ కట్టలేని స్నేహం, కాలాతీత మిత్రత్వాలకు గుర్తుగా..పురస్కార చిహ్నంలో ధర్మచక్రం, పూర్ణ కలశం, నవరత్నాలు, సూర్యచంద్రులను పొందుపరిచారు.

# అంబేద్కర్ ఆశయాలకు ప్రాధాన్యమిస్తున్న బిజెపి





గుడిసే దేవానంద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు

**ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజె పి ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ కృషిని, వార సత్వాన్ని గౌరవిస్తూ పలు కార్యక్రమా లను చేప ట్టింది. ఆయన చారిత్రక వారస త్వాన్ని పరిర క్షించడం, ఆయన బోధనలను ప్రోత్సహించడం, సామాజిక న్యాయం, సమానత్వానికి ఆయన చేసిన కృషిని కొన సాగించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను బిజెపి ప్రభుత్వం అమలు చేసింది, చేస్తోంది.**

### పంచతీర్థం అభివృద్ధి

అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్య మైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం 'పంచతీర్థా లు' అని పిలుస్తోంది. వాటిని చారిత్రక, సాంస్కృ తిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా అభివృద్ధి చేసింది. అవి:

- జన్మభూమి (మవు, మధ్యప్రదేశ్): అంబేద్కర్ జన్మస్థలం, స్మారక చిహ్నంగా అభివృద్ధి చేశారు.
- శిక్షా భూమి (లండన్): ఆయన ఉన్నత విద్య ను అభ్యసించిన ప్రదేశం.
- దీక్షా భూమి (నాగపూర్): ఆయన బౌద్ధమతా న్ని స్వీకరించిన ప్రదేశం.
- మహాపరినిర్వాణ భూమి (ఢిల్లీ): ఆయన దహన సంస్కారాలు జరిగిన ప్రదేశం.
- చైతన్య భూమి (ముంబై): ఆయన అంతిమ సమాధి. పవిత్ర స్మారక చిహ్నంగా తీర్చిదిద్దారు.

### అంబేద్కర్ పేరిట భీమ్ యాప్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ భీమ్ యాప్‌ను అంబేద్కర్ పేరుతో ప్రారంభించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ఆధారంగా బ్యాంకుల ద్వారా నేరుగా ఈ-చెల్లింపులను సులభతరం చేయడానికి, చిన్న, మధ్య తరహా వ్యాపారులు, రైతులు, సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలకు సాధికారత కల్పించడానికి నగదు రహిత లావాదేవీలను ఈ యాప్ ప్రోత్సహిస్తుంది.

### పోస్టల్ స్టాంప్

సెప్టెంబర్ 30, 2015న టెలికమ్యూనికేషన్లు, ఐటీ మంత్రి సామాజిక న్యాయం, సాధికారత మంత్రి సమక్షంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేశారు.

### గణతంత్ర దినోత్సవ శకటం

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2016 జనవరి 26న రాజ్‌పథ్‌లో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై ఒక శకటాన్ని ప్రదర్శించింది.

### అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

భారత న్యాయ వ్యవస్థను రూపొందించడంలో ఆయన పాత్రను ప్రజలకు గుర్తు చేయడానికి, ఆయన సేవలను గౌరవించడానికి మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు, న్యాయ మంత్రిత్వ శాఖలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది.

- 1990 ఏప్రిల్ 12న దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కృషితో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జెబా అమ్రోహావి వేసిన చిత్రాన్ని అప్పటి ప్రధాన మంత్రి వీపీ సింగ్ ఆవి ష్కరించారు. అప్పుడు వీపీ సింగ్ ప్రభు త్వం బిజెపి మద్దతుతో అధికారంలో ఉంది.

### రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పదేళ్ల క్రితం వరకు రాజ్యాంగం అమల్లో కి వచ్చి న నవంబర్ 26వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అమితంగా ఆరాధిం చే వ్యక్తులు, సంస్థలు మాత్రమే సంబరాలు జరు పుకునేవి. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం, భారత రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సం దర్భంగా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా గుర్తిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అంతకుముందు 2010 లో, భారత రాజ్యాంగం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, అప్పట్లో గుజరాత్ ముఖ్యమం త్రిగా ఉన్న నరేంద్ర మోడీ ఒకప్రత్యేకమైన, ప్రతీ కాత్మకమైన 'రాజ్యాంగ ఆత్మగౌరవ యాత్ర' నిర్వ హించారు. ఈవేడుకలో భాగంగా భారత రాజ్యాం గ ప్రతిని ఒక ఏనుగుతలపైఉంచి నగరం అంత టా ఊరేగుతూ భారత రాజ్యానికి పునాది అయి నా పత్రంపట్ల గౌరవాన్ని ప్రదర్శించారు. 2015 కు ముందు నవంబర్ 26ను న్యాయ, విద్యారం గాల్లో న్యాయ దినోత్సవంగా జరుపుకునే వారు. ఈ చారిత్రాత్మకపత్రం రూపశిల్పిగా డాక్టర్ అంబే ద్కర్ శాశ్వత వారసత్వాన్ని గౌరవిస్తూ, ఈ రోజు న ఇప్పుడు యావత్ దేశం సగర్వంగా రాజ్యాంగ సంబరాలు జరుపుకుంటోంది.

### రాజ్యాంగ ఆమోద వార్షికోత్సవాలు

25వ వార్షికోత్సవం: ఎమర్జెన్సీ రాజ్యాంగ హక్కు

లను రద్దు చేసి, పత్రికా స్వేచ్ఛను హరించి, ప్రజాస్వామ్యం గొంతు నులిమిన చీకటి కాలం–కాంగ్రెస్ చరిత్రలో ఇది చెరిగిపోని మచ్చ.

**50వ వార్షికోత్సవం:**

2000 నవంబర్ 26న ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వ ర్యంలో ఐక్యత, ప్రజల భాగస్వామ్యం సందేశం తో రాజ్యాంగం నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఈ ఉత్సవాన్ని జరుపుకొన్నారు.

**60వ వార్షికోత్సవం:** గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అపూర్వమైన ఉత్సాహంతో జరుపుకొన్నారు. 'సంవిధాన్ గౌరవ్ యాత్ర' అనే ఊరేగింపు ద్వారా రాజ్యాంగాన్ని గౌరవించారు. ఇది రాజ్యాంగంపట్ల భక్తి, రాజ్యాంగం ప్రాముఖ్యత గురించి ప్రజల అవగాహనను సూచిస్తుంది.

**75వ వార్షికోత్సవం:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోడీ నేతృత్వంలో ఏడాది పొడవునా చారిత్రాత్మక వేడుకలు జరుగుతున్నాయి. 'హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్' అనే ఉద్యమ నినాదంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, రాజ్యాంగ నిర్మాతల సేవలను గౌరవించడమే లక్ష్యంగా, అందులో పొందుపరిచిన ప్రధాన విలువలను పునరుద్ఘాటిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది.

**ముంబైలో 'సమానత్వ విగ్రహం'**

అంబేద్కర్ వారసత్వాన్ని, బోధనలను గౌరవిస్తూ ముంబైలో 'సమానత్వ విగ్రహం' ('స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ') పేరుతో ఆయన భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. 2024 డిసెంబర్ నాటికి 47 శాతం ఈ విగ్రహ నిర్మాణం పూర్తయింది.

**డాక్టర్ అంబేద్కర్ లండన్ ఇంటి పరిరక్షణ**

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో డాక్టర్ అంబేద్కర్ ఉన్న సమయంలో నివసించిన ఇంటిని బిజెపి ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు స్ఫూర్తినిచ్చేందుకు స్మారక, సాంస్కృతిక కేంద్రంగా ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేశారు.

**డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, ఢిల్లీ**



చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని మొదట ప్రతిపాదించారు. కానీ ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఎలాంటి పురోగతి లేదు. 40 ఏళ్ల పాటు ఈ ఆలోచన కాగితాలకే పరిమితమై పురోగతి కనిపించలేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హయాంలో దీనిని పునరుద్ధరించారు. ఏప్రిల్ 20, 2015న డాక్టర్ అంబేద్కర్ 125వ జయంతి వేడుకల సందర్భంగా ప్రధాని మోడీ ఢిల్లీలోని జన్‌పథ్ 15 వద్ద డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌ను 2017 డిసెంబర్ 7న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు, ఈ కేంద్రాన్ని సామాజిక–ఆర్థిక పరివర్తన రంగంలో అధ్యయనం, పరిశోధన, విశ్లేషణ, విధాన రూపకల్పనకోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ప్రకటించారు. ముమ్మరమైన, సాధికారికమైన పరిశోధనలు నిర్వహించడం ద్వారా సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను తగ్గించడంపై ఈ కేంద్రం దృష్టి కేంద్రీకరిస్తుంది.

**అంబేద్కర్ రచనల డిజిటలైజేషన్, ప్రచురణ**

అంబేద్కర్ రచనలు, ప్రసంగాలు మరింతమంది పాఠకులకు అందుబాటులోకి వచ్చేందుకు వీలుగా ప్రభుత్వం వాటిని డిజిటలైజ్ చేసి ప్రచురించడం ప్రారంభించింది.

**రాజ్యాంగం పట్ల గౌరవం:**

1947 నుంచి 1952 వరకు ఎలాంటి ఎన్నికల్లోనూ విజయం సాధించని, ప్రజలు ఎన్నుకోని కాంగ్రెస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించి భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి చేసింది. ఈ కాలంతో సహా కాంగ్రెస్ తాను అధికారంలో ఉన్న సమయంలో 75 సార్లు రాజ్యాంగాన్ని సవరించింది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం ఇరవై రెండుసార్లు మాత్రమే రాజ్యాంగాన్ని సవరించారు. ఈ సవరణలన్నీ ప్రతిపక్షాల మద్దతుతో ఆమోదం పొందడం గమనార్హం. పాలనలో బిజెపి ప్రభుత్వం ఏకాభిప్రాయంతో కూడిన విధానాన్ని అనుసరించడాన్ని ఇది సూచిస్తుంది. ప్రతి సవరణను సామాజికంగా బలహీనమైన వర్గాల సాధికారత, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, న్యాయ వితరణను మెరుగుపరిచే లక్ష్యంతో జాగ్రత్తగా రూపొందించారు.

**జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్సీబీసీ)కి రాజ్యాంగ హోదా:**

ఎన్సీబీసీకి రాజ్యాంగ సంస్థ హోదా కల్పించడం వల్ల వెనుకబడిన తరగతుల సమస్యలను మరింత సమర్థంగా పరిష్కరించే అధికారం దానికి లభించింది.

- నవోదయ విద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లు: నవోదయ విద్యాలయాల్లో ఓబీసీ విద్యార్థులకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టడంవల్ల వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చింది.




● కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీ మంత్రులకు చోటు: విభిన్నవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం, వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చే విషయంలో ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

**ఈడబ్ల్యూఎస్) కోటా అమలు:**

విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంవల్ల ఆర్థిక ఇబ్బందులు విద్యా ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలిగించవు. ఇది సమానత్వం, సామాజిక న్యాయమనే భారతదేశ రాజ్యాంగ మౌలిక సూత్రాల స్ఫూర్తితో సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

● తొలిసారిగా సుప్రీంకోర్టులో ముగ్గురు దళిత న్యాయమూర్తుల నియామకం: ఈ చారిత్రాత్మక నియామకం అత్యున్నత న్యాయవ్యవస్థలో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యానికి, సమ్మిళితత్వానికి దోహదం చేస్తుంది.

● ఓబీసీలకు సెంట్రల్ రీసెర్చ్ ఫెలోషిప్ (ఆర్జీఎన్ ఎఫ్): ఓబీసీ అభ్యర్థులకు రీసెర్చ్ ఫెలోషిప్‌లు ఇవ్వడం వల్ల వెనుకబడిన తరగతుల్లో ఉన్నత విద్య, పరిశోధనలను ప్రోత్సాహం లభిస్తుంది.

● రాజ్యసభకు దళిత సభ్యుడు: సంగీతానికి చేసిన అపారమైన కృషిని గుర్తించి, కళారంగంలో అణగారిన వర్గాల విజయాలకు ప్రతినిధిగా తొలిసారిగా దళిత కళాకారుడు ఇళయరాజాను రాజ్యసభకు నామినేట్ చేశారు.

## రాజ్యాంగ అధికరణం 370 రద్దు

2019లో అధికరణం 370 రద్దు జమ్మూ కాశ్మీర్‌ను భారత రిపబ్లిక్‌లో పూర్తిగా రాజ్యాంగపరమైన విలీనం చేసే దిశలో ఒక మైలురాయి. ఈ చారిత్రాత్మక నిర్ణయానికిముందు, భారత రాజ్యాంగంలోని అనేక నిబంధనలు జమ్మూ కాశ్మీర్‌కు వర్తించలేదు. ఫలితంగా గణనీయమైన అసమానతలు, అన్యాయాలు చోటుచేసుకున్నాయి. అధికరణం 370 ప్రకారం దేశ విభజన కాలం నుంచి వేల మంది హిందూ, సిక్కు శరణార్థులకు జమ్మూ కాశ్మీర్‌లో ఓటు హక్కు, నివాస హోదాను నిరాకరించారు. రాష్ట్రంలో మైనారిటీ హక్కులు, రిజర్వేషన్లు వంటి సామాజిక న్యాయ విధానాలు అమలు చేయలేదు. అర్హతలతో సంబంధం లేకుండా శాశ్వత నివాస ధృవీకరణ పత్రాలను నిరాకరించి స్వీపర్లు వంటి ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం చేయడంతో దళితులు వెనుకబాటుకు గురయ్యారు. 2019 నుంచి రాష్ట్రంలో చోటు చేసుకున్న పరివర్తనాత్మక మార్పులు జమ్మూ కాశ్మీర్లో మహిళలకు సమాన ఆస్తి హక్కులను, గిరిజన వర్గాలకు రిజర్వేషన్, సామాజిక సంక్షేమ నిబంధనల ప్రయోజనాలను కల్పించాయి. ఈ విలీనం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా ఈ ప్రాంత ప్రజలకు దీర్ఘకాలంగా నిరాకరించబడిన సమానత్వాన్ని, న్యాయాన్ని తీసుకువచ్చింది.

## కేంద్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్‌లో రిజర్వేషన్) బిల్లు 2019

యూనివర్సిటీలు, కాలేజీల నియామక ప్రక్రియలో రిజర్వేషన్లు నిష్పక్షపాతంగా అమలయ్యేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని ఆర్డినెన్స్ పునరుద్ధరించింది. ఈ బిల్లు ఆమోదం ఒక చారిత్రాత్మక ముందడుగు. విశ్వవిద్యాలయ వ్యవస్థలో దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యవస్థాగత నిర్లక్ష్యానికి, వక్రీకరణలకు ఇది ముగింపు పలికింది. ఏళ్ల తరబడి కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో వామపక్ష ప్రాబల్యం ఉన్న విద్యాసంస్థల్లో సాంకేతికమైన అంశాలను సాకుగా చేసుకుని రిజర్వేషన్లను నిర్వీర్యం చేశారు. 1995 సబర్వాల్ తీర్పు స్ఫూర్తిని ఉల్లంఘించి, ఖాళీగాఉన్న వేల రిజర్వుడ్ సీట్లను రాత్రికి రాత్రే అన్‌రిజర్వుడ్ సీట్లుగా మార్చిన ఒక కీలకమైన సంఘటన 1997లో జరిగింది. ఖాళీల ఆధారిత రిజర్వేషన్ల నుంచి పోస్ట్ ఆధారిత రిజర్వేషన్లకు మారాలని తీర్పులో పేర్కొన్నప్పటికీ, అన్ని రిజర్వుడ్ సీట్లు భర్తీ అయ్యే వరకు మునుపటి ప్రక్రియను కొనసాగించాలని షరతు విధించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించడంతో అణగారిన వర్గాల అభ్యర్థులు పెద్దసంఖ్యలో అవకాశాలు కోల్పోయారు. 2019లో మోదీ ప్రభుత్వం దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ మోసకారి పద్ధతికి తెరదించింది. 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను పునరుద్ధరించేలా చేసింది. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీ), ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) నుంచి వేలమంది అధ్యాపకులను నియమించారు.

## పౌరసత్వ (సవరణ) చట్టం 2019

పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్లలో మతపరమైన హింస నుంచి పారిపోయిన ముస్లిమేతర వ్యక్తులు హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులకు ు భారత పౌరసత్వం ఇవ్వడానికి 2019 పౌరసత్వ (సవరణ) చట్టం (సీఏఏ)ను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ చట్టంకింద పౌరసత్వం పొందిన వారిలో అత్యధికులు దళితులు, గిరిజన వర్గాలే కావడం గమ

నార్థం. గతంలో బెంగాల్‌కు చెందిన ప్రసిద్ధ దళిత నాయకుడు జోగేంద్రనాథ్ మండల్ 'భీమ్-మిమ్' రాజకీయ సమీకరణ కింద పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చాడు, ఇందుకు దళిత-ముస్లిం ఐక్యతను కారణంగా చూపాడు. తత్ఫలితంగా పెద్ద సంఖ్యలో దళితులు, ముఖ్యంగా నమోశూద్రులు, మతువా దళితులు తూర్పు పాకిస్తాన్ (ఇప్పుడు బంగ్లాదేశ్)లో ఉండిపోయారు.

మండల్ పాకిస్తాన్ మొదటి న్యాయ, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశాడు. అయినప్పటికీ, పాకిస్తాన్‌లో హిందువులు, సిక్కులపై అఘాయిత్యాలు పెరిగాయి. తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన దళితులు తీవ్రమైన హింసను ఎదుర్కొన్నారు. చివరికి మండల్ భారతదేశానికి పారిపోయి వచ్చాడు, ఇది తూర్పు పాకిస్తాన్ నుంచి హిందువులు, ముఖ్యంగా నమోశూద్ర, మతువా దళితుల సామూహిక వలసలకు నాంది పలికింది. దాదాపు 70 ఏళ్లు దేశాన్ని పాలించినప్పటికీ, ఈ అణచివేతకు గురైన వలసదారులకు పౌరసత్వం ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు చెప్పుకోదగిన చర్యలు తీసుకోలేదు.

## ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989 (2016లో సవరణ)

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989ను మొదట కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది. అయితే దళితులు, గిరిజనులపై జరిగే అనేక తీవ్రమైన నేరాలకు శిక్షలు విధించే నిబంధనలు అందులో లేవు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత దళితుల అభ్యున్నతికి, దౌర్జన్యాల నుంచి వారికి విముక్తి కల్పించేందుకు గణనీయమైన చర్యలు తీసుకున్నారు. 2015లో ప్రభుత్వం ఈ చట్టానికి గణనీయమైన సవరణలు చేసింది. మునుపటి చట్టం విస్మరించిన అనేక నిబంధనలను చేరుస్తూ చేసిన ఈ సవరణ జనవరి 1, 2016 నుంచి అమల్లోకి వచ్చింది.

## ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) నిబంధనలు 1995 (సవరణ 2016)

దళితులను, గిరిజనులను అత్యాచారాల నుంచి



కాపాడేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలు తీసుకురావడంతో పాటు బాధితులకు ఆర్థిక సాయం అందించే నిబంధనలు కూడా చేర్చింది. జూన్ 14, 2016 నుంచి అమల్లోకి వచ్చిన ఈ సవరణలు బాధితులకు మద్దతు ఇచ్చే యంత్రాంగాలను గణనీయంగా పెంచాయి. చట్టపరమైన నిబంధనలను బలోపేతం చేశాయి. ఎస్సీ, ఎస్టీ బాధితులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన సాయంతో పోలిస్తే 4-5 రెట్లు పెంచారు. హత్య, మూకుమ్మడి హత్యలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం, శాశ్వత అంగవైకల్యంకేసుల్లో బాధిత కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయం అందించేందుకు పింఛను ప్రయోజనాలు కల్పించారు.

## భారతీయ న్యాయ సంహిత

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం వలస కాలం నాటి భారత శిక్షా స్మృతి స్థానంలో భారత న్యాయ స్మృతిని తీసుకురావడం ద్వారా భారతదేశ న్యాయ శాసనాల్లో ఒక చరిత్రాత్మక సంస్కరణను చేపట్టింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్ఏ)లతో కలిసి భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)ను గత ఏడాది చట్టాలుగా తెచ్చారు. 160 సంవత్సరాల నాటి వలసవాద చట్టాలను రద్దు చేయడం ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థను వలసవాద బంధనాల నుంచి విముక్తిచేసే దిశగా ఒక ముఖ్య మైన అడుగు పడింది. వలస న్యాయ వ్యవస్థ వ్యవస్థాగతమైన అణచివేతను కొనసాగించింది. ముఖ్యంగా దళిత, గిరిజన, ఓబీసీ వర్గాలను లక్ష్యంగా చేసుకున్న నేరస్థ గిరిజన తెగల చట్టం, 1871 (క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్) వంటి క్రూరమైన చట్టాలద్వారా ఈ అణచివేత సంస్థాగతమైంది. స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ వర్గాలు వివక్షను, దోపిడీని ఎదుర్కొంటూనే ఉన్నాయి. కొత్త చట్టాలు భారతదేశ శాసన చట్రంలో నిష్పాక్షికత, సమానత్వం, సమ్మిళితత్వాన్ని పొందుపరచడం ద్వారా ఈ చారిత్రక అన్యాయాలకు ముగింపు పలుకుతాయి.

భారతీయ న్యాయ సంహిత అత్యంత ప్రశంసనీయమైన లక్షణాలలో ఒకటి కేవలం శిక్ష వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడానికి ప్రాధాన్యం ఇవ్వడం. మహిళలు, పిల్లల రక్షణ కోసం బీఎన్ఎస్ కీలక సంస్కరణలను పెట్టడం ద్వారా ఈ ఈ బలహీన వర్గాల రక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది. భారతీయ న్యాయ సంహిత, దాని అనుబంధ చట్టాలు భారతదేశ క్రిమినల్ న్యాయ వ్యవస్థను ఆధునీకీకరించడానికి అనుసరించిన సాహసోపేతమైన, దూరదృష్టితో కూడిన విధానాన్ని సూచిస్తాయి. రాజ్యాంగ విలువలను నిలబెట్టడం ద్వారా ఈ సంస్కరణలు నవ భారత ఆకాంక్షలను నెరవేర్చే న్యాయమైన, సమ్మిళితమైన, ముందుచూపుతో కూడిన శాసన చట్రానికి మార్గం సుగమం చేస్తాయి.

# సమైక్య భావనలకు మూలం



ఆనాడు బ్రిటన్‌లో ఆ దేశ ప్రజల్లో ఉన్న వైఖరి తమ స్వంత విషయాలకు ప్రాముఖ్యమివ్వకుండా జాతీయ ప్రయోజనాలకు, దేశప్రయోజనాలకు పెద్దపీట వేయటం వంటివి ప్రస్తావించబడినవి. ఆ సందర్భంలో 'చితి', 'విరాట్' వంటి పదాలను ఉపయోగించటం జరిగింది. ఇదంతా ఎందుకంటే– సమకాలీనమైన చర్చాంశములను సనాతనమైన భావాల వెలుగులో, భారతీయమైన పదజాలంతో చర్చించుకోవటం కోసం. వ్యక్తిగతమైన, సాముదాయకమైన, సామాజికమైన భావనలను వివరించే ఒకానొక ప్రత్యేకమైన భావనను వ్యక్తీకరించడానికి ఉపయోగించే పదాలు – కొత్తవే అయినా, అప్పటి వరకూ వాడుకలో లేకపోయినా క్రమంగా వాడుకలోకి వస్తాయి. ఈ దృష్టితోనే దీనదయాళు ఉపాధ్యాయ 'చితి', 'విరాట్' వంటి పదాలను మళ్ళీ ప్రవేశపెట్టి వాడుకలోకి తీసుకురాదలిచారు. అంతేకాదు, ప్రాచీనమైన కొన్ని భావాలను, సిద్ధాంతాలను స్వీకరించే సమయంలో, కొన్ని కొన్ని ప్రాచీన భావాలకు కొత్త అర్థాలను, కొత్త నిర్వచనాలను ఇచ్చారాయన. దీనదయాళు ఉపాధ్యాయ సాధించిన మరో ఘనవిజయమిది.

దీనివల్ల ఆయన ఇచ్చే వివరణలలో మనం ప్రాచీనమైన శబ్దావళిని మళ్ళీ మళ్ళీ వింటూ ఉంటాం. దేశంలోని పరిస్థితిని వివరిస్తూ ఉండినా, పాశ్చాత్యదేశాల్లో జరుగుతున్న వినూత్న ప్రయోగాలను వివరిస్తూ ఉండినా, పాశ్చాత్యులు ప్రచారంచేయజూస్తున్న విచిత్ర భావజాలం గురించి మనకు విప్పిచెప్పుతున్నా, దీనదయాళు ఉపాధ్యాయగారి వ్యక్తీకరణలో ఈ అంశం స్పష్టంగా దర్శనమిస్తుండేది.

## 'చితి' అంటే

ఉదాహరణకు 1950 నవంబరు – డిసెంబరు (సంవత్ 2007–కార్తీక పూర్ణిమ) నాటి రాష్ట్రధర్మ సంచికలో ఆయన 'చితి' అన్నశీర్షికతో ఒక వ్యాసం వ్రాశారు. జాతియొక్క ఆత్మ ఎక్కడ ఉంటుంది. జాతీయ పునర్నిర్మాణంలో అది వహించే కీలకపాత్ర ఏమిటి? అన్న అంశాలు అందులో ప్రస్తావనకు వచ్చాయి. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత వ్రాసిన వ్యాసమిది. ఆయన ఆలోచనలు ఏదిశలో సాగుతున్నాయో, ఈ వ్యాసాన్నిబట్టి మనకు అర్థమవుతుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించటం నవయుగానికి నాంది. అయితే స్వాతంత్ర్యం సిద్ధించేవరకు దేశభక్తి అంటే ప్రజల్లో ఉన్న కల్పన బ్రిటీషువారిపట్ల వ్యతిరేకత మాత్రమే. ఆర్థికంగాను, ఇతర రంగాలలోను మనం వెనుకబడి ఉండడానికి, ఇబ్బందులు పడుతూ ఉండడానికి బ్రిటీష్వాలనయే కారణమని అనుకొంటూ ఉండేవాళ్ళం. అంతేగాని 'దేశభక్తి'కి నిర్మాణాత్మకమైన, భావావేశమైన రూపం ఇవ్వాలని ఎవరూ పెద్దగా ఆలోచించలేదు. "మనమంతా ఒక జాతి అనుకోవటంలో దేశభక్తిభావన ఇమిడి ఉంది. మనమంతా జాతిగురించి ఎందుకు ఆలోచించాలి? ఎందుకంటే జాతివైభవంలోనే మన వైభవం ఇమిడిఉందనే భావన మనలోఉంది కాబట్టి, అయితే, కేవలం అటువంటి స్వార్థమయమైన భావనయే మనలను దేశభక్తి గలవారిగా చేస్తున్నదా? ఇదే నిజమైనట్లయితే, బందిపోటు దొంగల మధ్య ఉండే ఐకమత్యానికి, స్వార్థప్రయోజనాలు ఆధారంగా రూపుదాల్చిన మన ఐకమత్యానికి మధ్య తేడా ఏమీ లేనట్లే గదా!

## నిజానికి దేశభక్తి అంటే

జాతీయ సాంఘిక వ్యక్తిత్వంలో మనం తాదాత్మ్యం చెందటమే. జాతీయ సాంఘిక వ్యక్తిత్వం పట్ల అవినాభావబంధమే దేశభక్తి, వ్యక్తికి, సమాజానికి ఒకే ఆత్మ ఉన్నది అనే భావం నుండి అటువంటి ఆత్మీయభావన రూపుదిద్దుకొంటుంది..."

ఒకవ్యక్తికి ఉన్నట్లుగానే, రాష్ట్రానికి (జాతికి) కూడా ఒక ఆత్మ ఉంటుంది. అటువంటి ఒక ఆత్మఉన్న కారణంగానే మనది ఒకే రాష్ట్రమవుతున్నది. రాష్ట్రానికి ఉన్న ఈ ఆత్మనే 'చితి' అని విశ్లేషకులు వ్యవహరించారు. ప్రతిరాష్ట్రానికి తనదైన 'చితి' ఉంటుంది. ఆ 'చితిని బట్టే ప్రతి రాష్ట్రానికి తనదైన గుర్తింపు, తామంతా ఒకే రాష్ట్రానికి చెందిన వారమనే భావన్న తమ సంస్కృతిపట్ల ప్రగాఢమైన అభిమానమూ ఏర్పడుతుంది. ఆ రాష్ట్రంలోని ప్రజల సాహిత్యమూ, కళలు, మత సంప్రదాయములు, భాషలు అన్నీ ఈ 'చితి'తో అను బంధింపబడి ఉంటాయి. వీటన్నింటికీ అవసరమయ్యే పోషణ 'చితినుండే లభిస్తుంది. ఒకానొక సమాజంలో ఏర్పడే సాంఘికమైన ఐకమత్యము, ఆ సమాజంలో వర్ధిల్లే సమైక్య భావనలకు మూలం ఈ 'చితి'యే. ఈ 'చితి'కి వ్యాఘాతం సంభవించినట్లయితే, 'చితి' విధ్వంసమై నట్లయితే, ఆ రాష్ట్రం పతనమైపోతుంది. మనం భారతదేశం పునరుత్థానం పొందాలని కోరుతున్నట్లయితే, మనం భారతదేశంలోని ప్రజలందరికీ భారతదేశపు నిజమైన ఆత్మ గురించి, చితిగురించి ఎరుకపరచాలి. ఆ స్పృహ గలిగి వ్యవహరించేటట్లుగా చేయాలి. దేశం యొక్క భౌతికరూపాన్ని భజించటంద్వారా మనదేశ వైభవాన్ని పునరుద్ధరించలేము. నిర్మాణాత్మకమైన దేశభక్తి అనే లక్ష్యంతో ఇప్పటి ఈ కాలానికి అనుగుణంగా మలచబడిన రాష్ట్రభక్తి భావనను ప్రతి ఒక్కరిలో మేల్కొల్పే ప్రయత్నం నిరంతరం జరుగుతూ ఉండాలి.

(రాష్ట్రధర్మ, కార్తీక పూర్ణిమ, సంపత్ 2007 – 3,4 సంచికలు)

## విరాట్ - రాష్ట్రం యొక్క చైతన్యశక్తి

ఒక రాష్ట్రానికి ఉన్న 'చితి' ఆ రాష్ట్రానికి అవసరమయ్యే జీవన చైతన్యశక్తిని నిర్మించు కొంటుంది. జాతీయ చైతన్యశక్తిని పండిత దీనదయాళు ఉపాధ్యాయ 'విరాట్' అని అని వ్యవహరించారు. అది రాష్ట్రంయొక్క ప్రతిఒక్క అంగంలోనూ, కణకణంలోనూ కదను త్రొక్కుతూ తొణికిసలాడుతూ ఉంది. ప్రజాస్వామ్యం విజయవంతం కావటమనేది దీనిపై ఆధారపడి ఉంటుంది.

## ప్రకృతి - ధర్మం - సంస్కృతి

దీనదయాళు ఉపాధ్యాయ సైద్ధాంతిక భూమిక 'చితి', విరాట్ మీదనేగాక ధర్మం, ప్రకృతి, సంస్కృతి, 'నేను మనం' అని భావాలమీద కూడా ఆధారపడినది. దీనదయాళ్ ప్రవచించిన సిద్ధాంతం ప్రధానంగా సామాజికమైనది. అయితే అది పాశ్చాత్త్యుల సామాజిక సిద్ధాంతాల వంటిది కాదు, అయినా సామాజికమైన సమస్యలను చర్చించకుండా వదలలేదు. జాతీయవాదం కూడా ఆయనకు సంస్కృతి, ధర్మాలకు సంబంధించినదిగానే కనిపించింది. దీనికి ఉదాహరణగా 1959 జులై 13 నాటి పాంచజన్య (హిందీ సాప్తాహిక)లో ఆయన రచించిన ప్రకృతి ధర్మ ''సంస్కృతి' అన్న వ్యాసాన్ని పేర్కొనవచ్చు. అందులో 'సంస్కృతి'ని ఆయన ఎలా విశ్లేషించారో చూడండి.

"వ్యక్తి, సమాజమూ సంస్కృతితో ముడివడినవారే, సంస్కృతి అనేది ప్రధానంగా సామాజికమైనది. సంస్కృతిద్వారానే, ఒక సమాజం యొక్క ఆత్మవ్యక్తమౌతూ ఉంటుంది. బ్రహ్మం అంతటా వ్యాపించి ఉన్నా, వ్యక్తులద్వారా వ్యక్తమయ్యే తీరునే, సమాజంకూడా తన వ్యక్తిత్వాన్ని వ్యక్తులద్వారానే వ్యక్తపరుస్తుంది. ఆ విధంగానే సంస్కృతిఅనే సమూహ లక్షణం కూడా ఆ సమాజంలోని ప్రతివ్యక్తిలోనూ దర్శనమిస్తుంది. హిందూ ఆలోచనావిధానం ప్రకారం వ్యక్తి వేరుగా, సమాజం వేరుగా లేరు. వారిది అవినాభావ బంధం. సమాజానికి దూరంగా వ్యక్తిని ఆలోచించటం అన్న ప్రసక్తి రానేరాదు.

సమాజప్రయోజనాలకు, వ్యక్తి ప్రయోజనాలకుమధ్య సమన్వయం సాధించేపని సంస్కృతిది. సంస్కృతి గురించిన స్పృహ ఉన్నచోట సమాజ ప్రయోజనాలకు, వ్యక్తి ప్రయోజనాలకు



మధ్య ఘర్షణ ఏర్పడనే ఏర్పడదు. ఒకవ్యక్తి యొక్క శరీరము, మనస్సు, జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు అతని ప్రకృతిని (స్వభావాన్ని) బట్టి పని చేస్తూ ఉంటాయి. అవన్నీకూడా కొన్ని నియమ నిబంధనలకు ఒదిగి ఉంటాయి. దానినే ధర్మం అంటాం. ఎప్పుడైనా గాని, ఒక వ్యక్తి ఈ నియమనిబంధనలను ఉల్లంఘించి వ్యవహరిస్తే, అతిగా ప్రవర్తిస్తే, వానిని దారితప్పిన వానిగా, నీతి తప్పినవానిగా భావిస్తాం. వ్యక్తులు అలా వక్రమార్గం పట్టకుండా చూసుకొంటూ ఉండటం అవసరం. ధర్మం ఆపనిని చేస్తుంది. 'ధర్మం' అనే భావనద్వారా సంస్కృతి ఆ పనినిర్వహిస్తుంది. ధర్మం సమాజాన్ని కలిపి చెప్పాలంటే – ధర్మం ఉన్నప్పుడే సువ్యవస్థిత సమాజం మనగల్గుతుంది. ఆహార విహారాలకు సంబంధించిన నియమ నిబంధనలను పాటించినంత కాలం మానవశరీరం రోగాలను దూరంగా ఉన్నట్లుగానే, ధర్మాన్ని పాటించినంతకాలం సమాజం సువ్యవస్థితంగా ముందుకు సాగిపోతూఉంది. సమాజంలోని వ్యక్తుల పరస్పర సంబంధాలు ఘర్షణకు దారితీయకుండా సజావుగా, సౌహార్దంగా నడవడానికి ధర్మం దోహద పడుతుంది.

ఆ విధంగా ధర్మం ఒక సాంఘిక భావన. ఏ వ్యక్తికూడా తనకు కావలసినవన్నీ తానే స్వయంగా సమకూర్చుకోలేదు. ఈ పనిలో తాను అనేకమంది నుంచి సహకారం స్వీకరించవలసి ఉంటుంది. ఇచ్చి పుచ్చుకోవటం అవసరమవుతుంది. పరస్పర సంబంధాలలో ఘర్షణ ఏర్పడకుండా చూసుకోవలసి ఉంటుంది. ఇందుకోసమే, వ్యక్తి యొక్క ప్రవర్తనను, సమాజం యొక్క ప్రవర్తననూ ధర్మం నియంత్రిస్తూ ఉండాలి. అప్పుడు సమాజం చక్కగా పోషింపబడుతూ బలంపుంజుకొంటుంది.

సంస్కృతి ఒక వాతావరణాన్ని ఏర్పస్తుంది. ఆ వాతావరణంలో వ్యక్తి స్వార్థబుద్ధిగాని, సమాజ వ్యతిరేకదృక్పథంగాని లేకుండా వ్యవహరిస్తుంటాడు. ఇదిధర్మం నిర్వహించే మరో మెట్టులో ఉన్న పాత్ర. మనిషి తన ప్రయోజనాలను గుర్తించి వ్యవహరిస్తుంటాడు. అయినా, మనిషి చేసే పనులన్నీ తన స్వప్రయోజనాలను సాధించుకొనే దృష్టితోనే ఉండవు. మనిషి తనప్రయోజనాలను గుర్తించిన తీరులోనే, తన చుట్టూ ఉన్న ఇతరుల ప్రయోజనాలనూ గుర్తించి, తదనుగుణంగా వ్యవహరిస్తాడు. ఆ విధంగా ఇతరుల ప్రయోజనాలకనుగుణంగా వ్యవహరించాలనే ప్రేరణ మనిషికి సంస్కృతినుండి లభిస్తుంది."

సారాంశంగా చెప్పాలంటే, వ్యక్తిగతమైన, సాముదాయకమైన ప్రవర్తనను నియంత్రించే ఆచారసంహితగా దీనదయాళు ఉపాధ్యాయ సంస్కృతిని గుర్తించారు. ఈవిధంగా విస్తృతమూ, గహనమూ అయినా సందర్భంలోనే భారతదేశంలో ధర్మరాజ్యం నెలకొల్ప బడాలని ఆయన అన్నారు. వీటినిబట్టి దీనదయాళు ఉపాధ్యాయ చింతన మౌలికమైనదని మనకు అర్థమౌతుంది.

♣♣♣

# ఉగ్రవాదంపై పోరుకు ప్రజల నుంచి సంఘీభావం



**27 ఏప్రిల్ 2025 న జరిగిన 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమం యొక్క 121 వ భాగంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రసంగం**

ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి దేశంలోని ప్రతి పౌరుడిని కలచివేసింది. బాధిత కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడికి ప్రగాఢ సానుభూతి ఉంది. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడినా..ఈ దాడిలో ఆత్మీయులను కోల్పోయినవారి బాధను అనుభవిస్తున్నారు. ఉగ్రవాదులదాడి చిత్రాలను చూసి ప్రతి భారతీయుడి రక్తం మరుగుతున్నట్లు అనిపిస్తుంది. పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి తీవ్రవాదాన్ని పోషించే వారి నిస్పృహను, వారి పిరికితనాన్ని తెలియజేస్తోంది. కాశ్మీర్‌లో శాంతి నెలకొని ఉన్న తరుణంలో పాఠశాలలు, కళాశాలల్లో చైతన్యం వచ్చింది. నిర్మాణ పనులు అపూర్వమైన వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి. దేశ శత్రువులు, జమ్మూ కాశ్మీర్ శత్రువులకు ఇది నచ్చలేదు. కాశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలని ఉగ్రవాదులు, వారి యజమానులు కోరుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్ర జరిగింది. దేశ ఐక్యత, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే ఈ యుద్ధంలో మనకున్న అతిపెద్ద బలాలు. ఈ ఐక్యత ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఆధారం. దేశం ఎదుర్కొంటున్న ఈ సవాలును ఎదుర్కొనేందుకు మనం మన సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మనం దృఢ సంకల్పాన్ని ప్రదర్శించాలి. ఉగ్రవాద దాడి తర్వాత యావద్దేశం ఒక్క గొంతుతో మాట్లాడుతోంది.

భారతదేశంలో మనకున్న ఆక్రోశం ప్రపంచమంతటా ఉంది. ఈ ఉగ్రవాద దాడి తర్వాత ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకులు కూడా నాకు ఫోన్ చేశారు. లేఖలు రాశారు. సందేశాలు పంపారు. ఈ దారుణమైన ఉగ్రవాద దాడిని అందరూ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రపంచం మొత్తం 140 కోట్ల మంది భారతీయులకు అండగా నిలుస్తోంది. న్యాయం చేస్తామని, తప్పకుండా న్యాయం కొనసాగేలా చేస్తామని బాధిత కుటుంబాలకు మరోసారి హామీ ఇస్తున్నాను. ఈ దాడికి కారకులైన వారికి, కుట్రదారులకు కఠినంగా సమాధానం చెప్తాం.

రెండు రోజుల క్రితం మనం దేశంలోని గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ కె. కస్తూరిరంగన్ గారిని కోల్పోయాం. సైన్స్, విద్యారంగం, భారతదేశ అంతరిక్ష కార్యక్రమాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. దేశ నూతన జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడంలో డాక్టర్ కె. కస్తూరిరంగన్ గారు కూడా పెద్ద పాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన నిస్వార్థ సేవ, దేశ నిర్మాణానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నేను డాక్టర్ కె. కస్తూరిరంగన్ గారికి నా వినయపూర్వకమైన నివాళులర్పిస్తున్నాను.

నా ప్రియమైన దేశప్రజలారా! ఈ ఏప్రిల్ నెలతో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించి 50 ఏళ్లు పూర్తయింది. అంతరిక్ష రంగంలో భారతదేశం కలలు కంటున్న ఈ ప్రయాణం ఒకప్పుడు కేవలం ధైర్యంతో మొదలైంది. దేశం కోసం ఏదైనా చేయాలనే తపన ఉన్న కొంత మంది యువ శాస్త్రవేత్తల కృషి వల్ల సాధ్యమైంది. నేడు భారతదేశం గ్లోబల్ స్పేస్ పవర్‌గా మారింది. ఏకకాలంలో 104 ఉపగ్రహాలను ప్రయోగించి రికార్డు సృష్టించాం. చంద్రుని దక్షిణ ధృవాన్ని చేరుకున్న మొదటి దేశంగా ఘనత సాధించాం. భారతదేశం మార్స్ ఆర్బిటర్ మిషన్‌ను ప్రారంభించింది , ఆదిత్య-ఎల్1 మిషన్ ద్వారా మనం సూర్యుడికి చాలా దగ్గరికి చేరుకున్నాం. నేడు భారతదేశం మొత్తం ప్రపంచంలో



అత్యంత తక్కువ ఖర్చుతో విజయవంతమైన అంతరిక్ష కార్యక్రమంలో ముందుంది. ప్రపంచం లోని చాలా దేశాలు తమ ఉపగ్రహాలు, అంతరిక్ష యాత్రల కోసం ఇస్రో నుండి సహాయం తీసుకుంటాయి.

ఇప్పుడు భారతదేశం అంతరిక్ష విభాగంలో ప్రైవేటు రంగానికి కూడా అవకాశాలు కల్పిస్తోంది. నేడు చాలా మంది యువకులు స్పేస్ స్టార్టప్‌లో కొత్త జెండాలను రెపరెపలాడిస్తున్నారు. 10 సంవత్సరాల కిందట ఈ రంగంలో ఒకే ఒక కంపెనీ ఉండేది. కానీ నేడు దేశంలో 375 కంటే ఎక్కువ స్పేస్ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయి. రాబోయే కాలం అంతరిక్ష రంగం అనేక కొత్త అవకాశాలను తెస్తోంది.

ఆఫ్రికాలోని పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలను చికిత్స కోసం భారతదేశానికి పంపడానికి ఇథియోపియాలో నివసిస్తున్న భారతీయులు చొరవ ప్రశంసనీయం. ఆఫ్ఘనిస్తాన్ ప్రజల కోసం భారతదేశం పెద్ద మొత్తంలో వ్యాక్సిన్‌ను పంపింది. రేబిస్, టెటనస్, హెపటైటిస్ బి, ఇన్‌ఫ్లుయెంజా వంటి ప్రమాదకరమైన వ్యాధులను నివారించడానికి ఈ టీకా ఉపయోగపడుతుంది. ఈ వారం నేపాల్ అభ్యర్థన మేరకు భారతదేశం నేపాల్‌కు పెద్ద మొత్తంలో మందులు, వ్యాక్సిన్‌లను పంపింది. ఇది తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన చికిత్సను అందిస్తుంది. మానవాళికి సేవ చేయడం విషయానికి వస్తే భారతదేశం ఎల్లప్పుడూ ముందుంటుంది. భవిష్యత్తులో కూడా అలాంటి ప్రతి అవసరంలో ముందుంటుంది.

సచేత్. 'సచేత్ యాప్'ని జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ- నేషనల్ డైజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా తయారు చేసింది. వరదలు, తుఫానులు, కొండచరియలు విరిగిపడటం, సునామీ, అడవి మంటలు, హిమపాతం, తుఫాను లేదా మెరుపు వంటి విపత్తు ఏదైనా కావచ్చు. సచేత్ యాప్ మీకు సమాచారం అందించడానికి, అన్ని విధాలుగా రక్షించడానికి ప్రయత్నిస్తుంది. ఈ యాప్ ద్వారా మీరు వాతావరణ శాఖకు సంబంధించిన అప్‌డేట్‌లను



పొందవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ సైన్స్ సెంటర్ ఈ రోజుల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అక్కడ ఉన్న సైన్స్ కేంద్రం పిల్లలకు, వారి

## మన్ కీ బాత్'

తల్లిదండ్రులకు కొత్త ఆశాకిరణంగా మారింది. జూన్ 5వ తేదీన 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' నాటికి ఈ ప్రచారానికి ఒక సంవత్సరం పూర్తవుతోంది. ఈ ఒక్క ఏడాదిలో ఈ ప్రచారం కింద దేశవ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను అమ్మ పేరిట నాటారు. భారతదేశం ప్రారంభించిన ఈ చొరవను చూసి, దేశం వెలుపల ఉన్న ప్రజలు కూడా తమ తల్లుల పేరు మీద మొక్కలు నాటారు. మీరు కూడా ఈ ప్రచారంలో భాగం అవ్వండి. తద్వారా ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత మీ భాగస్వామ్యం విషయంలో మీరు గర్వపడవచ్చు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో గత కొన్నేళ్లుగా 70 లక్షలకు పైగా చెట్లను నాటారు. ఈ చెట్లు అహ్మదాబాద్‌లో పచ్చదనాన్ని బాగా పెంచాయి. దీనితో పాటు సబర్మతి నదిపై రివర్ ఫ్రంట్ నిర్మాణం, కాంకరియా వంటి కొన్ని సరస్సుల పునర్నిర్మాణం కారణంగా ఇక్కడ నీటి వనరుల సంఖ్య కూడా పెరిగింది. కర్నాటకలోని బాగల్‌కోట్‌లో నివసించే శ్రీశైల తెలీ గారు మైదాన ప్రాంతంలో యాపిల్లను పండించారు. వారు నివసించే కులాలి గ్రామంలో యాపిల్ చెట్లు 35 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతల వద్దకూడా ఫలాలను ఇవ్వడం ప్రారంభించాయి. శ్రీశైల తెలీ గారికి వ్యవసాయం అంటేఇష్టం. అందుకే యాపిల్ సాగులో కూడా ప్రయత్నించి విజయం సాధించారు. వారు నాటిన యాపిల్ చెట్లకు నేడు పెద్ద సంఖ్యలో యాపిల్స్ పండడంతో పాటు వాటిని విక్రయిస్తూ మంచి ఆదాయాన్ని పొందుతున్నారు.

## భోగవల్లి శ్రీధర్‌కు నివాళి



భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అకాలమరణం చెందిన పార్టీ విజయవాడ అర్బన్ ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. శ్రీధర్ పార్టీ కోసం చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. శ్రీధర్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ, పూర్వ జనసంఘ్ నేతలు శ్యామాప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ.. పార్టీ కోసం తమ జీవితాలను సైతం లెక్కచేయలేదన్నారు. ఇప్పుడు ప్రధాని మోడీ నేతృత్వంలో వరుసగా మూడు సార్లు అధికారంలోకి రావడమే కాకుండా.. 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామన్నారు. భారతీయ జనతా పార్టీ వాజ్ పాయ్, అద్వానీ లాంటి నేతల నుంచి నేడు నరేంద్ర మోడీ, అమిత్ షా లాంటి సమర్థవంతమైన నాయకులను కలిగి ఉందన్నారు. భాజపా కార్యకర్తలు లాభాపేక్ష లేకుండా పార్టీకి సేవలందిస్తారని, ఈ విషయాన్ని ఒక సందర్భంలో చంద్రబాబు సైతం అన్నారని పేర్కొన్నారు. క్రమశిక్షణతో పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతికార్యకర్తకు భాజపాలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు.సర్జికల్ స్ట్రైక్, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు.. ఇలా ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు మోడీ, అమిత్ షా నాయకత్వంలో తీసుకున్నారన్నారు. దేశాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ఉద్ఘాటించారు.

## విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో

దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతగానో కృషి చేస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన నేతలు, కార్యకర్తలు కాషాయ టోపీలు ధరించి జెండాలు పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుజనా చౌదరి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980లో ఆవిర్భవించిన భాజపా అనేక ఒడిదుడుకులు, సవాళ్లను ఎదుర్కొందని చెప్పారు. రెండు పార్లమెంటు సీట్లతో ప్రస్తానం ప్రారంభించి నేడు మూడొందలకు పైగా సీట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేళ్లలో ప్రధాని మోడీ తన పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చే అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆయన పాలన వల్ల నేడు భారత దేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. రానున్న రోజుల్లో దేశ జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, ఇరవై సూత్రాల అమలు కమిటీ రాష్ట్ర ఛైర్మన్ లంకా దినకర్, భాజపా మీడియా కోఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రాజు, ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం, నరసాపురంలలో

దేశ రక్షణ కోసం పాటుపడే పార్టీ భాజపా అని ఒక చాయ్ వాలాను ప్రధాన మంత్రిగా, ఒక సామాన్య కార్యకర్తను కేంద్ర మంత్రిని చేసినా అది భాజపాలోనే సాధ్యమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. భాజపా ఆవిర్భావ దినోత్సవం సంద





ర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను అవిష్కరించి మాట్లాడారు. అధికార వ్యామోహం లేకుండా దేశంకోసం, ధర్మం కోసం భారతదేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం పని చేసే నాయకత్వం భాజపా ఆస్తి అని పేర్కొన్నారు. తర్వాత నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కమలం గుర్తుకు మంత్రి పాలాభిషేకం చేశారు. తర్వాత ప్రకాశం చౌక్ వద్ద, ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లో, రాయలం, చినఅమిరంలలో ఏర్పాటు చేసిన భాజపా జెండా స్తూప ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాకా వెంకట సత్య నారాయణ, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, భీమ వరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కలిదిండి వినోద్ వర్మ, జిల్లా మాజీ అధ్యక్షుడు నార్ని తాతాజీ, భీమవరం తూర్పు అధ్యక్షుడు అడబాల శివ, పడమర అధ్యక్షుడు వబ్బిలిశెట్టి ప్రసాద్, పెద్ద సంఖ్యలో భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురము జిల్లాలో

అనంతపురం, ధర్మవరంలలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. అనంతపురంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రావి చైతన్య కిషోర్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ బైక్ ర్యాలీకి వేలాదిమంది కార్యకర్తలు తరలి వచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్, తెలంగాణ మెదక్ ఎంపి రఘునందన్‌రావు హాజరై మాట్లాడారు. కుటుంబ వారసత్వంగా కాకుండా, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పదవులు అందించే ఏకైక పార్టీ భాజపా అన్నారు. ఆర్థికంగా ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నాలుగో స్థానానికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కార్యకర్తలు, నాయకులు సమ న్వయంతో పనిచేస్తుండటంతో బీజేపీ ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిద్దాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులతోపాటు అశోక్ రెడ్డి, విశ్వనాథ్, అజేష్ యాదవ్, పెద్దయ్య, రాము, రమేష్, వెంకటస్వామి, చెన్నకేశవ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖలో

భాజపా విశాఖ జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామ రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పార్టీ 45వ అవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యుడు పి.విష్ణుకుమార్ రాజు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సాగి కాశీ విశ్వనాథ రాజు, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో అవినీతిని తొలగించడానికి భాజపా అవిర్భవించిందన్నారు. పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 6 నుంచి 14వ తేదీ వరకూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంత్యోదయ స్ఫూర్తితో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేదశగా భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, దేశంలో అన్ని





కుని ఎమ్మెల్సీ సోము వీర్రాజు భక్తులకు పానకం, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధి కోసం, ప్రజాసంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు, పార్టీ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, కంద్రిగ ఉమ, శైలజ, ఉమాసింగ్, గోపాల్, ఎస్వీరమణ, శ్రీ అమర్నాథ్, డిలీకుమార్, సుకుమార్ పాల్గొన్నారు.

వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, పార్వతీపురం జిల్లా ఇన్చార్జి ఎస్వీఎస్ ప్రకాశ్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జి ఎన్. విజయానంద రెడ్డి, భాజపా ఏలూరు జిల్లా ఇన్చార్జి బొండాడ నరేంద్ర, పార్టీ నేతలు ప్రకాష్, కె.సుహాసిని ఆనంద్, బుద్ధ లక్ష్మి నారాయణ, వెంగమాంబ శ్రీనివాసబాబు, జె.దామోదర్ యాధవ్, పోలిమేర శ్రీనివాసరావు, ఎన్ఎఎస్ దిలీప్ వర్మ, శ్రీ రంగం దనేశ్వరరావు, జిల్లా పదారికారులు, మోర్చా అధ్యక్షులు, అసెంబ్లీ కన్వె నర్లు, మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి రూరల్‌లో

అనపర్తి మండలం రామవరంలో భాజపా అనపర్తి మండల అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి ఆధ్వర్యంలో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తొలుత భాజపా జెండాను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఉత్తర భారతదేశంతోపాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల్లోనూ భాజపాకి పట్టంగట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచి ప్రపంచంలోనే భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర యువ మోర్చ ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణంరాజు, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, మల్లిడి సురేంద్రరెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, కోనాల మణికృష్ణారెడ్డి, సర్పంచ్ గంగాభవానీ, హేమతులసి, గోపాలకృష్ణారెడ్డి, దాట్ల సుబ్బరాజు, కర్రి చెన్నారెడ్డి, గెరడా రాజు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో

శ్రీకాళహస్తి పట్టణంలో భాజపా ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భేరివారి మండపం కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాలుగు మాడ వీధుల మీదుగా రామసేతు వంతెన, పంచాయతీరాజ్ అతిథిగృహం వరకు ర్యాలీ జరిగింది. రామ నవమిని పురస్కరించు

## ఆదోనిలో

భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదోని పట్టణంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతం మంగళాంజనేయ స్వామి ఆలయం నుంచి ఏరియా ఆసుపత్రి వరకు శోభాయాత్ర నిర్వహించారు. భీమాస్ సర్కిల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్‌పేయి నేతృత్వంలో 1980 ఏప్రిల్ 6న పార్టీని స్థాపించారన్నారు. ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో ప్రజల వాణి వినిపించానన్నారు. నాయకులు కనిగిరి నీలకంఠ, ఉపేంద్ర, నాగరాజు గౌడ్, సాయి, మల్లిక అవ్వ, పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జమ్మల మడుగులో

జమ్మల మడుగులో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో నేతల చిత్ర పటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉచిత బియ్యం ఇచ్చేది ప్రధాన మంత్రి మోడీనే అన్నారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు వద్దన్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, భాజపా కూటమి ఏర్పడిన తర్వాత వైసీపీకి దిక్కుతోచడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి వాస్తవరూపం ఇప్పుడు ప్రజలకు తెలిసిందన్నారు. 32 కేసులూ విచారణ ప్రారంభం అయ్యాయన్నా రు. పోలవరం పూర్తయితే జమ్మలమడుగు ప్రాంత ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలో బైపాస్ రోడ్లతోపాటు అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు గత ప్రభుత్వంలో పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం కూటమిలో ఉన్న నాయకులు కమిటీగా ఏర్పడి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కొండయ్య, గురుశేఖర్రెడ్డి, రాజారెడ్డి, వంగల నాగేంద్ర యాదవ్, మూలింటి గురప్ప పాల్గొన్నారు.

## కాకినాడలో

కాకినాడ నగరంలో జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రైతు బజార్ వద్ద



బిజెపి నాయకులు కవికొండల భీమశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు. వేటూరి సూర్యనారాయణ కార్యకర్తలు పార్టీజెండాను ఆవిష్కరించారు.

## గన్నవరంలో

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో గన్నవరంలోని పార్టీ కార్యాలయం వద్ద భాజపా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిచంఆరు. బీజేపీ జెండా ఎగురవేసి దీన్ దయాళ్ ఉపాధ్యాయ, భారతమాత, శా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. .

## గుంటూరులో

భాజపా గుంటూరుజిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు జూపూడి రంగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి



వల్లూరు జయప్రకాష్ నారాయణ, మకుటం శివ, కొత్తూరు వెంకట సుబ్బారావు, పాలపాటి రవికుమార్, చరకా కుమార్ గౌడ్, తోట రామకృష్ణ, వైవీ సుబ్బారావు, పాండురంగ విఠల్, అవుల నాగేంద్ర యాదవ్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, కృష్ణ చైతన్య. వెలగలేటి గంగాధర్, దారా అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో

ఏలూరు నగరం, జిల్లాలో జరిగిన భాజపా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతా రామాంజనేయచౌదరి(తపనా చౌదరి) పాల్గొని పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. విక్రమ్ కిశోర్. కట్నేని కృష్ణప్రసాద్, గాది రాంబాబు, జి.చైతన్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లాశాఖ కార్యాలయం వద్ద కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా ముఖ్య అతిథిగాహాజరై బీజేపీ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యిళ్ల సత్యనారాయణ, నాయకులు గోకరకొండ గంగన్నస్వామినాయుడు, గనిశెట్టి అరవింద్, అయ్యల బాషా, బొంత శివాజీ, సాధ్విక్ పాల్గొన్నారు.

# కులగణనతో ఆర్థిక సాధికారత



47 వ పేజీ తరువాయి....



వామరాజు
సత్యమూర్తి , భాజపా
సీనియర్ నాయకులు

మొత్తం దేశంలో జనగణనతో కలిపి కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమైనది..కులగణన లక్ష్యం సమాజంలోని బలహీన వర్గాలలో ఆర్థిక సాధికారత అయి ఉండాలి. కానీ దీనికి విరుద్ధంగా, కుల గణన దేశంలో ఉన్న సామరస్యాన్ని దెబ్బతీస్తుంది, కొత్త సమస్యలను సృష్టిస్తుంది, సామాజిక విభజన రాజకీయ సాధనంగా మారుతుంది, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు ఇచ్చే సప్లిమెంట్లపై ఆధారపడేలా చేస్తుంది అని కొందరు సామాజిక నిపుణుల అభిప్రాయం. గతంలో దేశంలో చెలరేగిన గుజ్జర్, జాట్, పటేల్, కాపు, మరాఠా రిజర్వేషన్ ఉద్యమాల తరహాలో కొందరు సమాజంలో అస్థిరతను, అలజడులను సృష్టించడానికి దీనిని వాడుకోవచ్చనే అభిప్రాయం బలంగా ఉంది. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, కాంగ్రెస్, ఇండి కూటమి నాయకుల అత్యుత్సాహం, వారు చేసే అనవసర మైన హడావుడి చూస్తే మనకు అనుమానం కలుగకమానదు. అయితే శ్రామిక శక్తి యొక్క సామర్థ్యాలను అర్థం చేసుకోడానికి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యతలను గుర్తించడానికి 'నైపుణ్య గణన' బాగా ఉపయోగపడుతుంది. శ్రామిక శక్తి యొక్క నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రణాళిక వేయడానికి వారికి తగిన మంచి జీతం ఉన్న ఉద్యోగాన్ని కనుగొనడంలో సహాయపడుతుంది, ఫలితంగా సమాజంలోని బలహీన వర్గాలలో ఆర్థిక సాధికారత ఏర్పడుతుంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు అధికారిక వృత్తి లేదా సాంకేతిక డిగ్రీలతో కళాశాల నుండి బయటకు వస్తున్నారు, కానీ వారికి మార్కెట్లో అందుబాటులోఉన్న ఉద్యోగాలకు అవసరమైన సంబంధిత నైపుణ్యాలు లేవు. అందువల్ల కులగణన తో నైపుణ్య గణన చేయడం అవసరం.

ఈ దిశలో ఒక ముఖ్యమైన అడుగు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైంది.ఎన్‌డిఏ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మంగళగిరి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. దీనిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నైపుణ్య గణన అనేది ప్రజలలో ఉన్న నైపుణ్యాలను అంచనా వేయడం, వివిధ పరిశ్రమలలో నిర్దిష్ట నైపుణ్య అవసరాలను నిర్ణయించడం, నైపుణ్య అసమానతలను అంచనా వేయడం, సమర్థవంతమైన ఉపాధి – నైపుణ్య శిక్షణ విధానాలను రూపొందించడానికి సిఫార్సులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

నైపుణ్య జనాభా గణన 2024 రెండు భాగాలుగా ఉంటుంది, అవి గృహ జనాభా గణన, పరిశ్రమ జనాభా గణన. గృహ జనాభా గణనలో భాగంగా, 1.8 కోట్ల గృహాలలో 15 నుండి 59 సంవత్సరాల వయస్సు గల 3.5 కోట్లకు పైగా శ్రామిక జనాభానుసర్వే చేయాలని యోచిస్తోంది. వయస్సు, విద్య, పని అనుభవం, నైపుణ్యాల సమితి, ఇష్టపడే ఉద్యోగ స్థానం, ప్రస్తుత ఉపాధి స్థితి వంటి డేటా పాయింట్లను సంగ్రహిస్తారు. మరో వైపు, యజమానుల అవసరాలను అంచనా వేయడానికి ఎంఎస్ఎంఈలు, ప్రధాన పరిశ్రమలను సర్వే చేస్తారు. వారి మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయబడిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగించి డేటాను సేకరించడానికి గణనదారులకు శిక్షణ ఇస్తారు. గణన తర్వాత, పాల్గొనే వారు ఒక ప్రత్యేకమైన నైపుణ్య ఐడీని అందుకుంటారు. పోర్టల్‌కు ప్రాప్యత కలిగి ఉంటారు, అక్కడ వారు నైపుణ్య ప్రొఫైల్, శిక్షణ అవకాశాలు మరియు ఉద్యోగ మార్కెట్ పోర్టల్‌ను తనిఖీ చేయవచ్చు. ఈ చొరవ ప్రభుత్వానికి, యజమానులకు ఒక నిర్దిష్ట ప్రాంతంలో అందుబాటులో ఉన్న నైపుణ్యాల అధిక సాంద్రత ఆధారంగా లక్ష్య పరిశ్రమలను స్థాపించడానికి అంతర్దృష్టితో కూడిన డేటాను అందిస్తుంది, ఇది స్థానిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పెంచుతుంది.

సింగపూర్, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా మరియు జర్మనీ వంటి అనేక దేశాలలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు విజయవంతమయ్యాయని నిరూపించబడింది. సింగపూర్‌లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, అంచనా మరియు సంబంధిత శిక్షణా కార్యక్రమాలకు గురైన వ్యక్తులు మెరుగైన ఉపాధి అవకాశాలను, పదోన్నతులను, వేతనాలలో పెరుగుదలను అనుభవించారు. దీనితోపాటు యజమానులు కూడా ఇటువంటి చర్యలు తమ ఉద్యోగుల ఉత్పాదకతకు సహాయపడతాయని, చివరికి మెరుగైన లాభాలు లభిస్తాయని భావించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు 2014 లోనే చొరవ తీసుకుని, అధికారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో కలిసి సింగపూర్‌లోని నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను దర్శించడం జరిగింది.

నిరుద్యోగాన్ని తగ్గించడానికి, శ్రామిక శక్తి పంపిణీని పెంచడానికి, కేంద్ర ప్రభుత్వం వివిధ

# పల్లెకు పోదాం కార్యక్రమం

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి వచ్చాక దేశం ఎంతో అభివృద్ధి చెందింద ని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మేడికొండూ రు మండలం పాలడుగులో 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పురందేశ్వరి రచ్చబండ కార్యక్రమం లో మాట్లాడుతూ నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరిగా యన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్రంలో జరుగు తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి భాజపా పెద్దల సహకారంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. తొలుత



పేరేచర్ల, పాలడుగు అడ్డరోడ్డు వద్ద పురందే శ్వరికి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పురందేశ్వరి పూలమాల వేసి నివాళులర్పిం చారు. గ్రామంలోని రెండు రామాలయాల్లో స్వామిని దర్శించుకున్నారు. తర్వాత వెల్నెస్ సెంటర్, గ్రామ సచివాలయం సందర్శిం చారు. మధ్యాహ్నం భాజపా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. సాయంత్రం గ్రామ కూడలిలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు బిట్రా శివన్నారాయణ, చెరుకూరి తిరుపతిరావు, షేర్బాషా, తమనంపూడి రామకృష్ణారెడ్డి, స్వరూపారాణి పాల్గొన్నారు.

## కేదార్‌నాథ్ యాత్ర ప్రారంభం




ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ దేవాలయం ద్వారాలు మే 2వ తేదీన తెరుచుకున్నాయి. వేద మంత్రోచ్చారణల మధ్య ఈ ఆలయం ద్వారాలను తెరిచారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామీ హాజరయ్యారు. ఇక ఆలయాన్ని రకరకాల పువ్వులతో అందంగా అలంకరించారు. స్వామి వారిని దర్శించుకోనేందుకు భారీగా భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ ద్వారా భక్తులపై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, కేదార్‌నాథ్ దేవాలయాల అధికారులు, కమిటీ సభ్యులు, పూజారులతోపాటు వేద పండితులు పాల్గొన్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రిలను ఏప్రిల్ 30వ తేదీన తెరిచిన సంగతి తెలిసిందే. బద్రీనాథ్ దేవాలయం మాత్రం మే 4వ తేదీన తెరవ నున్నారు. కేదార్‌నాథ్ యాత్ర కోసం సోన్ ప్రయాగ్ నుంచి హెలికాప్టర్ సేవలు ఇప్పటికే ప్రారంభమైనాయి. కేదార్‌నాథ్‌కు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. దేవాలయ అధికారులతోపాటు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ఇక జమ్మూ కశ్మీర్‌లో ఉ గ్రదాడి నేపథ్యంలో దేవాలయ పరిసర ప్రాంతాలలోనే కాకుండా.. పలు చోట్ల భద్రతను పెంచారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకొకుండా భారీగా భద్రతా బలగాలను మోహరించారు. కేదార్‌నాథ్ దేవాలయం తలుపులు తెరుచుకోవడంతో.. చార్‌దామ్ యాత్ర దాదాపుగా ప్రారంభమైనట్లు అయింది. బద్రీనాథ్ దేవాలయం తలుపులు మరికొద్ది రోజుల్లో తెరుచుకోనుంది. దీంతో మరి కొద్ది రోజుల్లో ఈ యా-త్రకు లక్షలాది మంది భక్తులు పోటెత్తనున్నారు.

## కులగణనతో

ప్రయత్నాలు చేసింది. బడ్జెట్ ప్రసంగంలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని 4.1 కోట్ల మంది యువతకు ఉద్యోగాలు సృష్టించడం, నైపుణ్యాన్ని అందించడం లక్ష్యం గా రూ. 2 లక్షల కోట్ల ప్రధానమంత్రి ప్యాకేజీ ని ప్రకటించారు. ఉపాధి-సంబంధిత ప్రోత్సా హకాలు మొదట ఉద్యోగార్థులకు స్టైఫండ్‌లను అందిస్తాయి. యజమానులకు మద్దతును పెంచుతాయి. అలాగే, ప్రభుత్వ అధికారుల నైపుణ్యాలను పెంపొందించడానికి, మొత్తం ప్రజా సేవా పంపిణీని మెరుగుపర చడానికి ఉద్దేశించిన 'కర్మయోగి' అనే చొరవను మోడీ ప్రభుత్వం ప్రారంభించింది. ఏది ఏమైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కనుక మనం వేచి చూడవలసిందే. సర్వేజనా సుఖి నోభవంతు.

# రాష్ట్రాభివృద్ధిపై మరింత భరోసా



అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభ సభలో ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని ప్రధాని మోడీ భరోసా ఇచ్చారని భాజపా  శాసనసభా పక్ష నాయకుడు విష్ణు కుమారరాజు తెలిపారు. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత రష్యా పర్యటన రద్దు చేసుకున్న పీఎం మోడీ.. సీఎం చంద్రబాబుకు ఇచ్చిన హామీ మేరకు అమరావతికి వచ్చారని వెల్లడించారు. విజయవాడలో భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల తరపున మోడీ గారికి ధన్యవాదాలు తెలిపారు. అమరావతి విషయంలో జగన్  ప్రజలను భయపెట్టాడు. నిన్న కూడా అమరావతే కదా మన రాజధాని అని అందరూ అడిగారు. ఇక సందేహం లేదు ... ఎపి రాజధాని అమరావతి మాత్రమే. తప్పకుండా భవిష్యత్తు లో అమరావతి, ఎపి అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. జగన్ కు ఆహ్వానం పంపినా రాలేదంటే ఏమనాలి. ముఖం చాటేసుకుని.. బయటకు రాకుండా విమర్శలు మాత్రమే చేస్తారా.. అసెంబ్లీ సమావేశాలుకు రారు, ప్రజల సమస్యలు పై చర్చ చేయరు. అందుకే జగన్, షర్మిల క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి, ఆ తరువాత మాట్లాడాలని అన్నారు.

# ఏపీకి మోడీ హామీ



ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా గట్టెక్కించే బాధ్యత తనదిగా హామీ ఇచ్చినందుకు ప్రధాని నరేంద్రమోడీకి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఆయన ఇలా మాట్లాడారు. మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలయికలో ఏపి ఆదర్శ రాష్ట్రంగా మారుతుంది. కూటమి పై నమ్మకంతో ప్రజలు నిన్న సభకు తరలి వచ్చారు. సభ సూపర్ సక్సెస్, మోడీ ప్రసంగం సూపర్ సక్సెస్. అమరావతికి, ఏపికి కేంద్రం ఇచ్చిన నిధులు, చేసిన సాయం గురించి తెలుసుకుని మాట్లాడండి. టిడ్కో ఇళ్లను కడితే ...జగన్ అనే ముష్కరుడు వాటిని నాశనం చేశారు. ఇప్పుడు యన్టీఆర్ పేరుతో ఆ ఇళ్లను పేదలకు అందిస్తున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తూనే.. అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారు. హౌసింగ్, కరెంట్, తాగునీరు, గ్యాస్, రేషన్ బియ్యం ఇలా అన్ని అంశాల్లో కేంద్రం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది. రైల్వే, జాతీయ రహదారులు, వాయు మార్గాలను నిర్మాణం చేస్తామని మోడీ చెప్పారు. అమరావతి, పోలవరం బాధ్యత మాది అని మోడి హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి నల్లేరుపై నడకే

అమరావతిలో మోడీ పర్యటనతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇక తిరుగులేదని తేటతెల్లం అయిందని భాజపా రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం పేర్కొన్నారు. మీడియాతో ఆయన ఇలా మాట్లాడారు..అమరావతి సభను చూసి వైకాపా, కాంగ్రెస్ నాయకుల్లో భయం పట్టుకుంది. అమరావతిని నాశనంచేసింది వైకాపానే. దివిసీమలో మిసైల్ టెస్ట్  లాంచ్ ఏర్పాటుకు వైకాపా సహకరించలేదు. ఇలా చాలా ప్రాజెక్టుల్లో రాష్ట్ర వాటా చెల్లించక పోవడంతో వేల



కోట్లు నిధులు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ నిధులు తెచ్చేందుకు శ్రమించాల్సి వచ్చింది. అవుటర్ రింగ్ రోడ్ 150 కిలోమీటర్ల నిర్మాణానికి కేంద్రం సహకారం అందిస్తుంది. అది పూర్తి అయితే అమరావతి రూపురేఖలు మారిపోయాయి. జగన్ ను చూసి ఒక్క ఎకరం కూడా ఎవ్వరూ ఇవ్వరు... చంద్ర బాబు పై నమ్మకంతో వేల ఎకరాలు ఇచ్చారు, ఇస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలో కట్టేందుకు శ్రీకారం చుట్టను న్నారు. అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి కేంద్రం ఎప్పుడు అండగా ఉంటుంది. రాష్ట్రానికి మూడు కొత్త పోర్టులు, ఎనిమిది ఫిషింగ్ హార్బర్లు అందుబాటులో కి రానున్నాయి. డబుల్ ఇంజన్ సర్కారు ద్వారా అభివృద్ధి పరుగులు పెడుతుంది. వైసిపి వాళ్లు కుళ్లు తో నిద్ర పోవడం లేదేమో... రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న సంతృప్తి తో అయినా నిద్ర పోండి.

# పూలే ఆలోచనలకు ప్రధాని నరేంద్ర మోడీ కార్యరూపం



మహిళలు, అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే మహాత్మా జ్యోతీరావు పూలే ఆశయమని శ్రీమతి పురందేశ్వరి పేర్కొన్నారు. పూలే ఆలోచనలకు ప్రధాని నరేంద్ర మోడీ కార్యరూపం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని భాజపా కార్యాలయంలో నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. వీరిని ఉద్దేశించి పురందేశ్వరి మాట్లాడుతూ సమాజంలో అన్యాయం పెరిగినప్పుడు మహనుభావులు పుడతారనడానికి జ్యోతిరావు పూలే నిదర్శనమన్నారు. ఆ రోజుల్లో కులాలు, మహిళల పట్ల అనేక రుగ్మతలు ఉండేవన్నారు. ఆయన కూడా అనేక అవమానాలు భరించినప్పటికీ సామాజిక స్పృహతో ముందు కెళ్లారని చెప్పారు. మహిళలకు విద్యను అందించమే నిజమైన సాధికారత అని భావించిన పూలే చిన్నతనంలోనే వివాహమైనప్పటికీ తన సతీమణి సావిత్రి పూలేకి విద్యను అందించారన్నారు. ఆ తర్వాత మహిళల విద్య కోసం పూలే దంపతులు పాఠశాలను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. పూలే నిజమైన ఆశయాలను భాజపా నెరవేర్చుతోందని చెప్పారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కలిపించలేక పోయిందని చెపుతూ భాజపా ఆ పనిచేసి చూపించిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రాంతాల అభివృద్ధి, ఎస్సీలకు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు, మహిళల అభివృద్ధికి అనేక పథకాలను భాజపా నేతృత్వంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తోందని పురందేశ్వరి చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రప్రధానకార్యదర్శి బిట్రా శివన్నారాయణ, భాజపా రాష్ట్ర మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగజ్జీవన్ రాం ఆశయాల అమలు




బాబూ జగజ్జీవన్ రాం ఆశయాలను భాజపా నెరవేరుస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా భాజపా నేతలతో కలిసి పురందేశ్వరి, బాబూ జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె ఇలా మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ కేవలం స్వతంత్ర సమరయోధులే కాకుండా గొప్ప రాజ నీతిజ్ఞులు. అట్టడుగు ఉన్న వారి అభ్యున్నత అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహానుభావుడు. విప్లవాత్మకమైన ఆలోచనలతో మార్పులు తీసుకొస్తూ దేశానికి సేవ చేశారు. ఎన్‌డియే కూటమి ప్రభుత్వం ఎస్సీ కులస్థుల అభ్యున్నత ఆకాంక్షిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మహిళలకు ఇళ్ళు కేటాయించటమే కాకుండా ఉపకార వేతనాల పథకాలు అమలుచేస్తున్నారు. స్టార్ట్ అప్ ఇండియా స్టాండ్ అప్ ఇండియా రెండు ప్రతిష్టత్మక కార్యక్రమాలు ప్రధాని మోడీ తీసుకువచ్చారు. ఇందులో భాగంగా వెనుకబడిన కులస్థులకి చేయూత లభిస్తుంది. డీఐసీసీఐ అనేది ఇదొక పారిశ్రామిక వేత్తలకి సంబంధించిన సంస్థ. ఇది దళితుల కోసం ప్రారంభించిన సంస్థ. రుణాలు ఇవ్వడం నైపుణ్యభివృద్ధి అందించటం ఈ పథకం ముఖ్యఉద్దేశం. జగజ్జీవన్ రామ్ ఏవిధంగా అట్టడుగు ఉన్న కులాలు అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేశారో అదే విధంగా భాజపా సేవామార్గంలో ఉంటుంది. భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీమధుకర్ జీ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసే దేవానంద్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం,మాదల రమేష్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 సారాంశం వివరణ


## వక్ఫ్ అంటే ఏమిటి?

- **వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్టం ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి.** ఇది భారత్ లో వక్ఫ్ చట్టం 1996 క్రింద గుర్తింపబడి అమలు చేయబడుతుంది. ఇస్లాం చట్టం ఇవ్వబడిన పవిత్రమైన, మతపరమైన మరియు దాతృత్వ కారణాల కొరకు ఇవ్వబడే అన్ని దానాలు మరియు విరాళాలు వక్ఫ్ క్రింద పరిగణించబడతాయి.
- వక్ఫ్ బోర్డ్ మరియు దాని ద్వారా నియంత్రించబడే ఆస్తులు భారత్ లో ఇస్లాం జీవన విధానంలో ఒక గొప్ప భాగం, ఎందుకంటే అది లెక్కలేనన్ని మసీదులు, మతపరమైన మరియు సేవాసంస్థలకు సంరక్షకులుగా పనిచేస్తాయి. అయితే, వక్ఫ్ యొక్క పాలనావ్యవస్థ చాలా బలహీనంగా ఉండి, ఇందులో ఎవరూ ఎవరికీ జవాబుదారీగా ఉండటంలేదు. ఈ కారణంగానే వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీక రించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం, 2025 ప్రవేశపెట్టబడింది.

## వక్ఫ్ (సవరణ) చట్టం 2025 ఎందుకు అవసరమైంది?

- 2013 చట్టం ప్రకారం, వక్ఫ్ బోర్డ్ ఏరకమైన పరిశీలన, సమతుల్యత లేకుండా ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించవచ్చు. ప్రత్యేకించి, వివాదాస్పదమైన "వినియోగ దారుల ద్వారా వక్ఫ్" నిబంధన ద్వారా ఏదైనా ఆస్తి మతపరమైన ఉపయోగానికి వచ్చినదని పేర్కొంటూ దానిపై వక్ఫ్ హక్కును ప్రామాణికత లేకుండానే ప్రకటించవచ్చు. దీనివలన ఇష్టం వచ్చినట్టు ఆస్తులను క్లెయిమ్ చేయడం, అక్రమ కబ్జాలు మరియు ప్రభుత్వ ఆస్తులను కూడా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించడంతో పాటు మరెన్నో సమస్యలు తలెత్తాయి.
- వక్ఫ్ నిబంధనలలో పారదర్శకత మరియు జవాబుదారీ తనాన్ని మెరుగు పరచడానికి, ఇష్టం వచ్చినట్టు ఆస్తులను సొంతం చేసుకోవడాన్ని నిరోధించడానికి మరియు మతపరమైన స్వేచ్ఛ, సమానత్వానికి సంబంధించి రాజ్యాంగపరమైన ఆందోళనలను పారద్రోలడానికి ప్రస్తుత చట్టం చేయబడింది .

**2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం, భారత్ లో రూ. 10లక్షల కోట్లకు పైగా** అంచనా విలువ కలిగిన 8 లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి.



## కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డ్రెకోనియన్ 2013 సవరణ

UPA ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్, 2013 వక్ఫ్ బోర్డ్ అధికారాలను విస్తరించి, ఇష్టం వచ్చిన రీతిలో భూమి సంపాదించడాన్ని సమర్ధించి ఆస్తుల అధికారాన్ని బలహీనపరిచింది. ఇందులో పారదర్శకత లోపించడం , భాగస్వాముల ఆందోళనను విస్మరించడంతో పాటు, న్యాయస్థానాల పరిధిలో లేకుండా చేయబడింది. ఏ నియమాలు లేకుండా చట్టపరమైన తీర్పులు చేయబడ్డాయి. ప్రధాన సవరణలో క్రింది అంశాలు ఉన్నాయి.

### రాష్ట్ర నిధుల సర్వేలు మరియు వక్ఫ్ ఆస్తిపై పరిమితులు:

2013 సవరణ వక్ఫ్ ఆస్తులపై రాష్ట్ర నిధులతో సర్వేని తప్పనిసరి చేసింది. వక్ఫ్ ఆస్తులను అతిక్రమించినవారికి కారాగార శిక్ష అనే నిబంధన విధించింది. ఈ సవరణలో ముస్లిమేతరులు కూడా వక్ఫ్ కు ఆస్తులు లేదా ధనం దానం చేసే అధికారాన్ని కల్పించింది.

### రాష్ట్ర ప్రభుత్వ అధికారాలుమరియు ముస్లిమేతరుల విరాళాలపై పరిమితులు:

2013 సవరణ వక్ఫ్ బోర్డ్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను పరిమితం చేసింది. అంతేకాకుండా, రాష్ట్ర వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల విరాళాలకు కూడా అనుమతి ఇచ్చింది. కానీ దీనివలన నిఘా తగ్గిపోయింది.

### వక్ఫ్ పరిషత్ కు పెంచబడిన అధికారాలను మరియు వక్ఫ్ ఆస్తుల లావాదేవీలపై పరిమితులు:

2013 సవరణ వక్ఫ్ పరిషత్ కు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ లను నిర్దేశించే అధికారాన్ని ఇచ్చింది. దీని ప్రకారం వక్ఫ్ ఆస్తుల విక్రయం, బహుమతి లేదా బదిలీ చెల్లకుండా చేసి, లీజు/తనఖా వ్యవధిని పొడిగించింది. అటువంటి లావాదేవీల కొరకు మరింత నిబంధనలతో కూడిన ఆమోద ప్రక్రియను ప్రవేశపెట్టింది.

### రాష్ట్రాలపై భారం మరియు ఏకపక్ష భూమి వాదనలు

వక్ఫ్ చట్టం, 1995 (కాంగెస్ నేతృత్వంలోని యూపియే) రాష్ట్ర ప్రభుత్వాలపై ఆస్తి సర్వేల ఆర్థిక భారాన్ని మోపింది. వక్ఫ్ బోర్డులకు ఆస్తుల వర్గీకరణకు అపరిమిత అధికారాన్ని కట్టబెట్టింది. దీని వలన నిరంతరం వివాదాలు మరియు ఆక్రమణలు చోటుచేసుకున్నాయి.

UPA ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2014 వక్ఫ్ ఆస్తి (తొలగింపు) బిల్లు ఆక్రమణదారులని పేర్కొంటూ వ్యతిరేకించినవారిపై ఏ విచారణ లేకుండానే వక్ఫ్ బోర్డులకు అపరిమిత అధికారాలను కట్టబెట్టింది. ఇది UPA యొక్క బుజ్జగింపు రాజకీయాలు మరియు ఏకపక్ష విధానాల రూపకల్పనకు ప్రబలమైన ఉదాహరణ. ఇందులో చట్టపరమైన న్యాయం కన్నా వక్ఫ్ అధికారులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్టైంది. ఈ బిల్లును రాజ్యసభలో ఎన్నడూ ప్రవేశ పెట్టలేదు. ఆ తర్వాత మోదీ ప్రభుత్వం దానిని ఉపసంహరించింది.

## వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 – కొన్ని ప్రత్యేకతలు

### వక్ఫ్ బోర్డ్ యొక్క ఏ ఆస్తిపైనైనా సరే, వక్ఫ్ ప్రశ్నించే అధికారం తొలగించబడుతుంది

కొత్త చట్టం ఆర్టికల్ 40 ని తొలగించడం ద్వారా ఏ ఆస్తినైనా గానీ, ఏకపక్ష విధానాలతొ వక్ఫ్ ఆస్తిగా ప్రకటించే వక్ఫ్ బోర్డుల అధికారాన్ని తొలగిస్తుంది. వక్ఫ్ నమోదు కొరకు భూమి రికార్డులలో మార్పు చేసే ముందరే వార్తాపత్రికలలో 90 రోజుల బహిరంగ ప్రకటన ఇవ్వడం తప్పనిసరి

### ప్రభుత్వ ఆస్తులను వక్ఫ్ ఆస్తిగా ఆక్రమించదాన్ని సంబంధిత అధికారులు నిషేధిస్తారు

ప్రస్తుత నిబంధన వక్ఫ్ బోర్డ్ ద్వారా మూల చట్టం కన్న ముందుకానీ వెనుక కానీ ఆక్రమించబడిన ప్రభుత్వ ఆస్తులను వెనక్కి తీసుకునే అధికారాన్ని ప్రభుత్వానికి ఇస్తుంది. ఈ చట్టం ఈ ఆస్తులను సర్వే చేసి అది ప్రభుత్వ ఆస్తి అవునా, కాదా అని నిర్ధారించేందుకు, రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ కన్నా ఎక్కువ స్థాయిలో ఉన్న ఒక అధికారి ( వారినే సంబంధిత అధికారి అని అంటారు) ని నియమించే అధికారం ఇస్తుంది, ఈ ఆస్తులను సర్వే చేయడానికి అధికారాన్నిస్తుంది. సర్వే సమయంలో ఈ ఆస్తి ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది.

### చట్టం ద్వారా మహిళల హక్కుల పెరుగుదల

ఈ చట్టం సంక్షేమం యొక్క నిర్వచనాన్ని విస్తృతం చేసి, వక్ఫ్ ఆదాయాన్ని ఉపయోగించి మహిళల స్థితిగతులను శక్తివంతంగా చేస్తుంది. ఇందులో భర్త లేనివారు, విడాకులు తీసుకున్న మహిళలు మరియు అనాథల పోషణకు సంబంధించిన అంశాలను స్పష్టీకరించారు. అంతే కాకుండా, కుటుంబ వారసత్వ వక్ఫ్ ( వక్ఫ్-అల్- అల్- ఔలాద్) యొక్క అమలు ద్వారా మహిళలు వారసత్వ హక్కును కోల్పోయే ప్రమాదాన్ని నివారించారు.

### వక్ఫ్ నిర్మాణంలో పారదర్శకత మరియు ప్రామాణికతలో పెరుగుదల

ఈ చట్టం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వక్ఫ్ ఆస్తుల వివరాలను ఒకే చోట ఏకత్రితం చేయడానికి వీలుగా ఒక కేంద్రీకృత పోర్టల్ మరియు డేటాబేస్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించింది. దీనివలన పారదర్శకత మరియు నిఘా మెరుగు పడుతుంది. ఇది కొత్త వక్ఫ్ లన్నింటినీ ప్రామాణిక వక్ఫ్ డాక్యుమెంట్ రూపంలో ఉంచాలనే నిబంధనను తీసుకువచ్చింది. దీని ద్వారా నమోదు ప్రక్రియ స్పష్టంగా మరియు ఏకరీతిగా ఉండదానికి అవకాశం ఉంటుంది. ఒక సమగ్రమైన జాతీయ రికార్డు నిర్వహించడం ద్వారా వక్ఫ్ పరిపాలన లో మెరుగైన జవాబుదారీతనం ఉండేలా నిర్ధారిస్తుంది

### వక్ఫ్ సంస్థల్లో మెరుగైన ప్రాతినిధ్యం మరియు సుపరిపాలన

ఈ చట్టం బోహ్రా, ఆగాఖానీ ముస్లింల హక్కులను గుర్తించి, వారి యొక్క ప్రాతినిధ్యాన్ని, పాలనాధికారాన్ని పెంచుతుంది. వారికి ప్రత్యేక వక్ఫ్ బోర్ మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ప్రాతినిధ్యాన్ని కల్పిస్తుంది. పార్లమెంట్, న్యాయమూర్తులు, నిపుణులు మరియు ముస్లిమేతరులు వంటి వివిధ వర్గాల సభ్యులకు స్థానం కల్పించి, కేంద్ర వక్ఫ్ పరిషత్ మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డులను పునర్వ్యవస్థీకరిస్తుంది.

### వక్ఫ్ ప్రకటనలకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల రక్షణ

భారత రాజ్యాంగ 5వ, 6వ షెడ్యూల్ క్రింద గుర్తించబడిన ప్రాంతాలలో గిరిజనుల ఆధీనం క్రింద ఉన్న భూమిపై చట్టం అమలు నిషేధింపబడింది. దీని ప్రకారం, అలాంటి భూమిపై వక్ఫ్ అమలు కుదరదు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సముదాయాల ఆస్తులు మరియు మతపరమైన హక్కులకు భద్రత కల్పిస్తుంది.

### రక్షిత స్మారక స్థలాలు వక్ఫ్ పరిధిలోకి రావు.

వక్ఫ్ తమవిగా ప్రకటించుకున్న జాతీయ స్మారక స్థలాలను ఈ సవరణ ప్రకారం, ప్రభుత్వం తిరిగి తీసుకోవచ్చు. దీని అర్థం – భవిష్యత్తులో ఏ జాతీయ స్మారకాన్ని వక్ఫ్ తమదిగా ప్రకటించుకునే హక్కు కోల్పోవడంతో పాటు, ఇప్పటికే ప్రకటించిన వాటిని కూడా రద్దు చేసే వీలు ఉంది.

# వక్ఫ్ ద్వారా ముస్లిం సమాజాన్ని ఎలా దోచుకున్నారు?

- ప్రజాసంక్షేమం కొరకు ఏర్పాటు చేసిన వక్ఫ్, భారత్ లో అన్నిటికన్నా పెద్ద స్కామ్ గా తయారైంది.

- వక్ఫ్ భూమిలో మాల్స్, హోటళ్ళు మరియు వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి. కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదు

- ధార్మిక నాయకులు మరియు రాజకీయ నాయకులు కలిసికట్టుగా వక్ఫ్ ఆస్తులను దోపిడీ చేసి, సామాన్య ముస్లింలకు మౌలిక సౌకర్యాలు కూడా అందకుండా చేసారు.

**31% ముస్లిములు** ఈరోజుకీ **దారిద్ర్య రేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారు.** లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తుల ద్వారా వారి సంక్షేమానికి ఏవిధమైన చర్యలు తీసుకోబడలేదు.

- **2006 సచార్ కమిటీ** నివేదిక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడి చేసింది.

**80%** వక్ఫ్ ఆస్తులు అవినీతి మరియు అక్రమ కబ్జాలకు గురి అయినాయి

- **కర్ణాటకలో 22,000 ఎకరాల వక్ఫ్ భూమి రూ. 2 లక్షల** కోట్లకు విక్రయించబడింది.

- వక్ఫ్ బోర్డ్ స్వయంగా ముస్లిం స్కూళ్ళపై దాడి చేస్తున్నది. మైసూర్ లో పాఠశాల నడుపుతున్న ముస్లిం ట్రస్ట్ పిల్లలకు చదువు చెప్పడానికి బదులుగా కోర్టులో న్యాయం కోసం పోరాడుతోంది.

- **ముస్లిం కుటుంబాలు వారి పూర్వీకుల భూమిని కోల్పోతున్నారు:**
చెన్నై లో 100 సంవత్సరాల పురాతన కుటుంబ ఆస్తిని ఉన్నఫలంగా వక్ఫ్ భూమిగా ప్రకటించారు. పూనాలో ఒక ముస్లిం రైతు కుటుంబానికి చెందిన భూమిని ఏ విధమైన ముందస్తు సమాచారం లేకుండా వక్ఫ్ ఆస్తిగా ప్రకటించారు. దానివలన ఆ రైతు చట్టపరమైన వ్యాజ్యాలలో చిక్కుకున్నాడు.

- **ముస్లిం దుకాణదారులను రాత్రికి రాత్రే తొలగించారు:**
లక్నో లో వక్ఫ్ బోర్డ్ " పునరావాసం " పేరిట ముందస్తు నోటీసు లేకుండా, ఏ విధమైన అధికారం లేకుండా వందలాది ముస్లిం దుకాణదారులకు చెందిన దుకాణాలు స్వాధీనం చేసుకుంది.

- **ముస్లిం వ్యాపారుల అణచివేత:**
అహ్మదాబాద్ లో ఒక వ్యాపారి చట్టపరంగా కొనుగోలు చేసిన దుకాణాన్ని రహస్యంగా వక్ఫ్ గా ప్రకటించారు. దీనితో అతను బ్యాంక్ రుణాన్ని కూడా తీసుకోలేకపోయాడు, తద్వారా అతని వ్యాపారం అడుగంటిపోయింది.

- **కమ్యూనిటీ కేంద్రాల ఆక్రమణ:**
మీరట్ లో వక్ఫ్ బోర్డ్ ముస్లిం వర్గానికి చెందిన కమ్యూనిటీ కేంద్రాలను బలవంతంగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంది, దీని ద్వారా, పేదలకు ఉచిత క్లినిక్ లు మరియు ఇతర అత్యవసర సేవలు రద్దయినాయి.

- **పేద ముస్లిం విద్యార్థుల స్కాలర్షిప్ ల దోపిడీ:**
వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురి అయినాయి. దీనివలన అసలైన విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారు.

- **ధనవంతులైన వక్ఫ్ అధికారులు, దుస్థితిలో మసీదులు:**
కోల్కత్తాలోని ఒక మసీదు ద్వారా వచ్చే అద్దెను అవినీతి అధికారులు హస్తగతం చేసుకుంటున్నారు, శిథిలావస్థకు చేరుకున్న మసీదులో భక్తులు నమాజు చేయవలసి వస్తోంది.

- **ముస్లిం సంక్షేమ నిధులలో కోట్లాది రూపాయల దోపిడీ:**
ఢిల్లీలో ఒక ఆడిట్ నివేదిక వెల్లడించిన అంశాల ప్రకారం, ముస్లిం విద్య మరియు ఆరోగ్య సేవల కొరకు కేటాయించిన వక్ఫ్ నిధులు దుర్వినియోగం అయ్యాయి. దీని కారణంగా మసీదులు, మదరసాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

సుమారు **70%** వక్ఫ్ ఆస్తులు అక్రమ ఆక్రమణలకు **గురైనాయి.** మిగిలిన ఆస్తులు మాల్స్, హోటళ్ళు మరియు పరిశ్రమలకు నామమాత్రపు అద్దెకు లీజుకు కట్టబెట్టారు.

- ముస్లిం వర్గాల సేవ కొరకు ఉద్దేశించిన వక్ఫ్ భూమి, కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారింది.

- 2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డుల్లో ఎలాంటి ఆర్థిక పారదర్శకత లేదని, అవినీతి పతాకస్థాయిలో ఉందని పేర్కొన్నారు.

- వక్ఫ్ (సవరణ) చట్టం, 2013లో అప్పటి మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి --2008లో ఈ సవరణలను ప్రతిపాదించిన పార్లమెంటరీ జాయింట్ కమిటీ కి అధ్యక్షత వహించిన కె. రహమాన్ ఖాన్ ప్రవేశపెట్టారు. 2013 సవరణలు వక్ఫ్ బోర్డ్ అధికారాలను పెంచి, ఆస్తి హక్కులను బలహీనపరిచాయి. దానివలన ఇష్టం వచ్చిన రీతిలో భూ ఆక్రమణలకు ఊతమిచ్చినట్లైంది. ఈ సవరణ పారదర్శక రహితంగా ఉంది, వాటాదారుల ఆందోళనలను విస్మరించింది మరియు చట్టబద్ధమైన సహాయం తీసుకునే అవకాశాన్ని పరిమితం చేసింది.

- 2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం మరియు ప్రభుత్వ సేవల పరంగా ముసిముల పరిసితి దళితుల కన్నా అధ్వాన్నంగా ఉందని , ఈ దిశలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపింది.

- ఈ పరిస్థితులను మెరుగుపరచని యెడల, దోపిడీ కొనసాగుతూనే ఉండేది,ఎవరి సంక్షేమం కొరకు ఈ చట్టం తయారుచేయబడిందో, ఈ చట్టం ద్వారానే వారు దోపిడీకి గురి అయ్యారు.

# వక్ఫ్, హిందూ, సిక్కు, క్రిస్టియన్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపింది?





### తమిళనాడులో దేవాలయాలు మరియు గ్రామాలు:

వక్ఫ్ బోర్డ్, తిరుచెందూర్ గ్రామంలో 1,500 సంవత్సరాల నాటి చంద్రశేఖర స్వామి దేవాలయం మరియు దాని పక్కనే ఉన్న కడియాకురిచీ గ్రామాలపై యాజమాన్య హక్కుల కొరకు దావా వేసింది. హిందూ ధార్మిక భూమిని ఆక్రమించింది.



### గుజరాత్: బేట్ ద్వారక లో ద్వీపం వివాదం:

2013 సవరణ వక్ఫ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వాలు సూచనలు ఇచ్చే అధికారాన్ని పరిమితం చేసింది.

### సూరత్ లోని శివశక్తి సొసైటీ వివాదం

సూరత్ లోని శివశక్తి సొసైటీలోని ఒక స్థలం యజమాని, తన భూమిని గుజరాత్ వక్ఫ్ బోర్డ్ లో నమోదు చేయించి మసీదుగా మార్చాడు. ఎవరి అనుమతి లేకుండా సొసైటీ భూమిని వక్ఫ్ కు దానం చేసి, మసీదు నిర్మించవచ్చని దీని ద్వారా అర్థం అవుతుంది.



### మునంబమ్, కేరళ:

వక్ఫ్ బోర్డ్ ఏకపక్షంగా 400 ఎకరాల భూమిని తమదంటూ ప్రకటించింది, దీనివలన 1,000 మంది భూమి యజమానులు మరియు 600 కు పైగా క్రిస్టియన్ మత్స్యకార కుటుంబాలవారు తీవ్రంగా నష్టపోయారు




### కర్ణాటక వక్ఫ్ భూమి స్కామ్ :

2 కోట్ల రూపాయల దోపిడీ! 2012 లో వెలువడిన ఒక నివేదిక ప్రకారం, కర్ణాటకలో 22,000 ఎకరాల వక్ఫ్ భూమి అక్రమంగా విక్రయించబడింది లేదా నామమాత్రపు ధరకు లీజుకు ఇవ్వబడింది. ఈ స్కామ్ వలన హిందూ రాజకీయ నాయకులు, భూ-మాఫియా మరియు వక్ఫ్ అధికారులకు ప్రయోజనం కలిగింది కానీ, పేద ముస్లిమ్లకు ఏవిధమైన లాభం కలగలేదు.


కర్ణాటకలో వక్ఫ్ బోర్డ్ స్కామ్లో ఎంతోమంది కాంగ్రెస్ నేతలు మరియు అధికారుల పేర్లు బయటపడ్డాయి. ఇందులో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ ఎంపీలు ధరమ్ సింగ్, నరసింహ రావు సూర్యవంశీ, ఎమ్మెల్యేలు ఆర్. రోషన్ బేగ్ మరియు ఎన్.ఎ.హారిస్ ఉన్నారు.



### జజ్జానా, హర్యానా:

1947 నుంచి గురుద్వారా ఉన్న 14 మర్ల భూమిని వక్ఫ్ బోర్డ్ క్లెయిమ్ చేసింది. అక్కడ ఎప్పుడూ ఏవిధమైన మసీదు లేనప్పటికీ కోర్టు ఆ భూమిని వక్ఫ్ కు అప్పగించింది. ఈ విధంగా సిక్కులు తమ మతపరమైన హక్కులకు దూరం అయ్యారు.

> “ పార్లమెంట్ భవనం కూడా వక్ఫ్ ఆస్తిలో భాగం. విమానాశ్రయ నిర్మాణం కూడా వక్ఫ్ భూమిలోనే చేపట్టారు. అనుమతి లేకుండా వక్ఫ్ భూమిని ఉపయోగించడం నేరం.
>
> – బదరుద్దీన్ అజ్మల్,
> ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్



**వక్ఫ్ ప్రకటనల వలన ప్రతి ఆస్తికీ ప్రమాదం:**

**దేవాలయం కానీ, చర్చి కానీ, గురుద్వారా లేదా ప్రైవేట్ ఆస్తి – దేనికైనా సరే, వక్ఫ్ వివాదాల నుండి రక్షణ లేదు. ఒకసారి వక్ఫ్ ఆస్తి అంటూ ప్రకటన వెలువడిన అనంతరం, దానిపై శాశ్వత యాజమాన్య హక్కు లభించేది. దీనివలన ముస్లిమేతరులకు ఆ ఆస్తులను తిరిగి పొందడం దాదాపు అసాధ్యం అయ్యింది. ఈ పాత విధానం పూర్తిగా న్యాయరహితమైనది. ఎందుకంటే నిరూపించవలసిన బాధ్యత హక్కుదారుడిపై ఉండేది, వారు దానిని సాధారణ న్యాయస్థానంలో కాకుండా ప్రత్యేక ట్రిబ్యునల్లో సవాలు చేయాల్సి వచ్చేది. వక్ఫ్ సంస్కరణ అనేది న్యాయం కోసం పోరాటం – అందరు భారతీయుల కొరకు.**








ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసినందుకు కార్యకర్తల జయజయ ధ్వానాలు






విజయవాడ భాజపా కార్యాలయం సందర్శించిన ఇంధనశాఖ సహాయమంత్రి శ్రీపాద యశోనాయక్, మహారాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీమతి మేఘన


గో గ్రీన్ భారత్
మోదీ గారి విధానాలతో తగ్గిన కర్బన
ఉద్గారాల వినియోగం
తలసరి ఉద్గారాలు (tCo2) (2024)
భారత్ 1
ప్రపంచం 1.8
జర్మనీ 1.9
కెనడా 2.8
రష్యా 3.8
చైనా 4
జపాన్ 4
అమెరికా 4.9
దక్షిణ కొరియా 5
CO2
apbjp.org
BJP4Andhra

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com